శ్రీ వైఖానస పత్రిక

ఆగమోక్త, ఆధ్యాత్మిక, వైజ్ఞానిక, సాంఘిక మాసపత్రిక

సంపుటి : 1 1996 మార్చి సంచిక : 1

వైయాకరణ పంచానన, ఆగమ చక్రవర్తి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత
శ్రీమాన్ రొంపిచర్ల పార్థసారథి భట్టాచార్యులు వారి శతజయంతి

ప్రత్యేక సంచిక

శ్రీ వైఖానస పత్రిక చందా వివరము

మహారాజ పోషకులు	: రు. 5000/-
రాజ పోషకులు	: రు. 2,500/-
పోషకులు	: రు. 1116/-
జీవిత చందా	: రు. 500/-
సంవత్సర చందా	: రు. 60/-
విడిపత్రిక	: రు. 5/-

ప్రకటన రేట్లు

పత్రిక సైజు - 1/8 డెమ్మి సైజు

టైటిల్ 2,3 పేజీలు

పేజీ 1B - రు. 750/-

టైటిల్ 4వ పేజీ రు. 1000/-

లోపలి పేజీలు

పూర్తి పేజీ రు. 400/-

అరపేజీ రు. 250/-

రాజపోషకులు

1. శ్రీమాన్ వింజరపు శ్రీనివాస్, ఏలూరు
2. శ్రీమాన్ డా॥ పెద్దింటి శీతారామ భార్గవ, తల్లీ పిల్లల వైద్యశాల, కోరుకొండ
3. శ్రీమాన్ అగ్నిహోత్రం రంగాచార్యులు, వాణీప్రెస్, విజయవాడ - 2
4. శ్రీమాన్ డా॥ దీవి కోదండరామాచార్యులు, వణుకూరు
5. శ్రీమాన్ డా॥ వేదాంతం రామకృష్ణమాచార్యులు, వైద్యసేవా సదనం, విజయవాడ - 3
6. శ్రీమాన్ కె.వి.యస్.ఆర్.ఎన్. ఆచార్యులు, శ్రీ సాయి దుర్గా ప్యాషన్ జ్యూయలర్స్, రాజమండ్రి.

జీవిత చందాదారులు

1. శ్రీమాన్ దీవి శ్రీనివాస దీక్షితులు, తెలికచర్ల
2. శ్రీమాన్ పి.వి. నారాయణాచార్యులు, ఢిల్లీ
3. శ్రీమాన్ పరాంకుశం జ్వాలా నరసింహాచార్యులు, విజయవాడ
4. శ్రీమాన్ పెదపూడి కృష్ణమాచార్యులు, ఇంద్రపాలెం
5. శ్రీ పెద్దింటి వీరవెంకట సత్యనారాయణమూర్తి జొన్నాడ
6. శ్రీమాన్ వి.యన్. చారి, కాకినాడ
7. శ్రీమాన్ ఏ.వి.వి.జ. కృష్ణమూర్తి, కాకినాడ
8. శ్రీ సుదర్శనం పెరుమాళ్ళాచార్యులు, పల్లంకుర్రు
9. శ్రీ దీవి రంగాచార్యులు, స్వర్ణ
10. శ్రీ పాంకుశం కేశవాచార్యులు, పాందూరు
11. డా॥ నారాయణం సత్యనారాయణచార్యులు, ఈదుమూడి
12. డా॥ దీవి హనుమాచార్యులు, స్వర్ణ
13. సుదర్శనంవెంకటగోపాలకృష్ణమాఆర్యులు, తాళ్ళముదునూరుపాడు
14. దీవి శ్రీనివాసకృష్ణ, వణుకూరు

శ్రీ వైఖానస పత్రిక

(శ్రీవైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభ - తిరుమల)

సంపాదక సమితి :

1. శ్రీమాన్ డాక్టర్ పి. సీతారామభార్గవ, కోరుకొండ
2. శ్రీమాన్ అగ్నిహోత్రం రంగాచార్యులు, విజయవాడ
3. శ్రీమాన్ డాక్టర్ వేదాంతం రామకృష్ణమాచార్యులు, విజయవాడ
4. శ్రీమాన్ డాక్టర్ దీవి కోదండరామాచార్యులు, వణుకూరు
5. శ్రీమాన్ డాక్టర్ అగ్నిహోత్రం యోగానంద నరసింహాచార్యులు, విజయవాడ
6. శ్రీమాన్ డాక్టర్ దీవి నరసింహదీక్షితులు, గుంటూరు

ప్రచురణకర్త

శ్రీమాన్ దీవి విఖనసాచార్యులు

కార్యదర్శి

శ్రీ వైఖానస దివ్యసిద్ధాంత వివర్ధినీసభ

తిరుమల - **517 504** (ఆం.ప్ర.)

వైయాకరణ పంచానన, భారత రాష్ట్రపతి పురస్కార గ్రహీత

శ్రీమాన్ రొంపిచర్ల పార్థసారధి భట్టాచార్యుల వారి

శత జయంతి సంచిక సంఘం

అధ్యక్షులు : శ్రీమాన్ డాక్టర్ గంజాం శ్రీనివాసమూర్తి, ఒంగోలు

ఉపాధ్యక్షులు : శ్రీమాన్ నల్లూరు సీతారామాచార్యులు, బాపట్ల

శ్రీమాన్ తమిరిశ విఖనసాచార్యులు, హైదరాబాద్

శ్రీమాన్ అగ్నిహోత్రం యోగానంద నరసింహాచార్య, విజయవాడ

శ్రీమాన్ దీవి నరసింహదీక్షితులు, గుంటూరు

శ్రీమాన్ చల్లపల్లి భాస్కర రామకృష్ణమాచార్యులు, కొత్తలంక

శ్రీమాన్ దీవి చిన్మయ, ఉయ్యూరు

శ్రీమాన్ పరాశరం శ్రీనివాసాచార్యులు, విజయవాడ

ఈ సంచికలో...

అంశము	పుట
ప్రస్తావన	1
సంపాదకీయం	2
నాంది	3
శ్రీ వేంకటాచలపతికి వైఖానసారాధన	5
అపరోక్షనాః	7
వైఖానసాగమ స్వరూపం	9
నిషేక సంస్కారం	13
యువవాణి	15
శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త మహిమ	17
వైఖానస సంఘములన్నియూ ఒక సంస్థగా రూపొందాలి	21
వైఖానసము-వానప్రస్థము	23
నైమిశం	24
వైఖానస ఆగమశాస్త్రము	27
అగ్రజార్చ	30
శ్రీమాన్ భట్టాచార్యులవారి ఆగమ విద్యా వ్యాసంగము	31
వైయాకరణ పంచాస్య వైభవము	35
పార్థసారథి జ్ఞానోపదేశం	37
దివ్యహారతి	39
పార్థసారథి అయ్యంగారి వ్యక్తిత్వ విశేషాలు	41

వైఖాన సాగమం-శ్రీ పార్థసారథి భట్టాచార్యులవారు	43
అనుబంధము-పరిచయము	47
అపూర్వ భూత ఏవ్యాసౌ-నభూతో నభవిష్యతి	49
శ్రీ వైఖానసార్చన-గ్రామాభ్యుదయ కారకము	51
Gentle Teacher - Noble Spirit	53
సవినయ మనవి	57
మరువలేని మహామనీషి	59
మరో విఖనసుడు మన పార్థసారథి	60
తిరుపతి తాతగారు	61
శ్రీరామయనమః-శ్రీ విఖనస మహా గురవేనమః	64
శ్రీయఃకాంతుని సన్నిధిలో ఆచార్యులవారు	65

వి ద్వ న్మ ణు లు



వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభ వ్యవస్థాపకులు :

శ్రీమాన్ పండిత వేదాంతం జగన్నాధాచార్యులు

సభా ప్రవర్ధకులు :

శ్రీమాన్ పండిత రొంపిచర్ల పార్థసారధి భట్టాచార్యులు

భారత రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ నుండి అవార్డు అందుకుంటున్న
శ్రీమాన్ పండిత రొంపిచర్ల పార్థసారధి భట్టాచార్యులు

ప్రస్తావన

80 సంవత్సరాల క్రిందటి మాట. మన వైఖానసుల మనోగత భావములను పదిమందికి పంచుటకు ఒక సాధనము కావలెనని మన పెద్దలు తలపోసిరి. ఆలోచనల వెంట చకచక భావములు కార్యరూపము దాల్చి సవి. ది. 2-7-1916 న తూర్పుగోదావరిజిల్లా బిక్కవోలులో మన పండిత మండలి సమావేశమైనది. నాటి సభకు శ్రీమాన్ పండిత వేదాంతం జగన్నాధాచార్యులుగారు అధ్యక్షత వహించిరి. శ్రీ ఆచార్యులవారి సూచన మేరకు స్వసూత్ర, స్వమత, శ్రీవైఖానస సిద్ధాంతములను అందరికి తెలియజెప్పుటకు "శ్రీవైఖానస పత్రిక" రూపు దిద్దుకుంది. తమిళనాడులోని చెంగల్పట్టుజిల్లా, ఈగావారిపాలెం వాస్తవ్యులు, బాల కళానిధి బిరుదాంకితులు శ్రీమాన్ డి. శేషాచార్యులవారు పత్రికకు సంపాదకత్వ బాధ్యతలు స్వీకరించిరి. పత్రిక మొదటిగా మాసపత్రికగా వెలుగు జూచినను తదుపరి పక్ష పత్రికగా మన శాఖీయుల చేతుల నలంకరించినది. నాటి పత్రికకు మన వారు అందించిన సహాయ సహకారములు మరువరానివి. రాను రాను సంఘీయుల సహాయము కొరవడుటయు, కాగితము ధర చుక్కలను చూచుటయు జరిగినది. పత్రికా నిర్వహణము చాలా కష్టతరముగా నుండుటచే "వైఖానస పత్రిక" కను మరుగై పోయినది. పిదప చాలా కాలమునకు మనకొక పత్రిక యుండుట పుంచిదనెడి తలంపుతో తూర్పు గోదావరి జిల్లా వారు కొంత కృషి సల్పి శ్రీమాన్ పెద్దింటి అప్పలాచార్యులవారి ఆధ్వర్యములో శ్రీమాన్ చల్లపల్లి భాస్కర రామకృష్ణమాచార్యులవారి సంపాదకత్వమున వెలుగులోనికి తెచ్చిరి. కాని ఆ ప్రయత్నము స్థిరముగా నిలువలేదు.

నేటి యువతరం వారి కోరిక మేరకు తిరుమల శ్రీవైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభవారు "శ్రీవైఖానస పత్రిక"ను పునరుద్ధరించుటకు దీక్ష బూనినారు. సంఘీయుల సహకారంతో మరల పత్రిక మీ ముందుకు వస్తోంది. శాఖీయులందరు యధాశక్తి పత్రికాభ్యుదయమునకు తోడ్పడవలసినదిగా అభ్యర్థిస్తున్నాను. ఆ శ్రియఃపతి కరుణా కటాక్ష వీక్షణములు మీ యందరికి లభించుగాక.

దీవి విఖనసాచార్యులు

కార్యదర్శి

శ్రీవైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభ

తిరుమల

సంపాదకీయము

వైఖానసాగమ రత్నాకరుడు, ఆగమ చక్రవర్తి, రాష్ట్రపతి పురస్కార గ్రహీత వైయాకరణ పంచానన శ్రీమాన్ రొంపిచర్ల పార్థసారధి భట్టాచార్యులవారి శత జయంతి సందర్భంగా శ్రీవైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభ, తిరుమలవారి ఆధ్వర్యంలో ప్రచురితమవుతున్న ఈ ప్రత్యేక సంచికకు సంపాదకత్వము వహించడము నా కెంతో ఆనందదాయకము. ఈ సదవకాశమును కల్పించిన అధ్యక్షులకు, కార్యదర్శులకు, కార్య నిర్వాహక వర్గానికి నా కృతజ్ఞతలు.

శ్రీమాన్ పార్థసారధి భట్టాచార్యులవారు ప్రాచీన ఆర్ష సంస్కృతి సముద్ధరణకు, వైఖానస సంస్థీయుల శ్రేయస్సునకు అహరహము శ్రమించారు. వైఖానస కల్ప సూత్రములను, వేద వేదాంగములను ఔణ్ణముగా నభ్యసించి, వైఖానసాగమ దివ్య సిద్ధాంతములను దశదిశలా వ్యాపింపజేసి లబ్ధ ప్రతిష్ఠులైనారు. వారి పవిత్ర జీవితాశయము భావితరాల వారికి ఆదర్శప్రాయము, అనుసరణీయము.

తన సంస్కృత, ఆంధ్ర, ఆంగ్ల భాషా ప్రావీణ్యముతో గంభీరోపన్యాసములు గావించి, పరిశోధనా వ్యాసములను ప్రచురించి, తర్కించి వైఖానస ఆగమ శాస్త్ర ప్రాముఖ్యము విదేశీయులకు సైతము చాటి చెప్పిరి. ముద్రితాముద్రితములుగా నున్న వైఖానస సూత్ర గ్రంథములను, పరిశోధన వ్యాసములను, మహోపన్యాస ప్రతులను స్వ శాఖీయులందరకును అందుబాటులో వుండునట్లు ప్రచురించుట ఎంతో శ్రేయోదాయకము. ఈ ప్రయత్నంలో భాగంగా వైఖానసమాన పత్రికను పునఃముద్రించవలెననే నిర్ణయము శ్లాఘనీయము.

భారతీయ సంస్కృతీ పరంపరలకు మూలాధారమైన దేవాలయ వ్యవస్థ అవిచ్ఛిన్నంగా కొనసాగాలనే సదుద్దేశ్యముతో నిష్పబడిన వంశ పారంపర్య హక్కు ఆగమ శాస్త్ర సమ్మతమైనది. అనాదిగా ఉన్నది. వైఖానస శాఖీయులందరూ సంఘటితమై ఐకమత్యముతో దైవ దత్తమైన తమ హక్కును కాపాడుకొనే సమయమాసన్నమైనది.

మన వైఖానస శాఖీయులందరు మారుతున్న సామాజిక, ఆర్థిక పరిసరాల ననుసరించి విద్యాబుద్ధులు నేర్చుకొని సుగమమైన జీవన మార్గాలను అన్వేషించవలసిన తరుణము ఆసన్నమైనది. మన ఆర్ష విద్యా విజ్ఞానాన్ని, ఆగమ సంప్రదాయ సంస్కృతిని ఒకవైపు పరిరక్షించుకొంటూ నవ సమాజములో ప్రభుత్వపు - అండతో భావితరాల వారికై సుఖమయ జీవితాన్ని తీర్చిదిద్దుకోవడంలో తప్పులేదు.

ఈ శత జయంతి సందర్భంగా ప్రచురితమవుతున్న ఈ ప్రత్యేక సంచికను సర్వాంగ సుందరముగా తీర్చిదిద్దడానికి తోడ్పడిన రచయితలకు, ప్రకటనలిచ్చిన వ్యాపార సంస్థలకు, సకాలములో ప్రతులను అందించిన ముద్రాపకులకు, మాకు చేయుతనిచ్చిన పెద్దలకు నా హృదయపూర్వక వందనములు.

డా॥ జి. శ్రీనివాసమూర్తి

యం. బి. బి. యస్.

అధ్యక్షులు, సావనీరు కమిటి

నాంది

శ్రీవైఖానస విద్యా పారంగతః
ఆగమిక ప్రవర, వైద్య విద్వాన్.
ఆత్రేయ శ్రీనివాసః
రెడ్డిపాలెం, కృష్ణాజిల్లా

గణానాంత్వా గణపతిగ్ం హవామహే కవిం కవీనాముపమశ్రవస్తమం
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆనశ్శృణ్వన్నూతిభి స్సీద సాదనం.

ప్రతి చిన్న పనిని ముందుగ వేదిమంత్ర పఠనముతో ప్రారంభించుట భారతీయులకు పరిపాటి. శ్రీ వైఖానస పత్రిక పునఃప్రారంభము కావించబడుచున్న శుభసమయంలో అది నిరంతరాయంగా ఆచంద్ర తారార్కంగా కొనసాగాలని దేవగణముఖ్యుడైన విష్ణుమూర్తిని ధ్యానించి సర్వశ్రేయస్సంపదలను కోరుచున్నాము.

అర్థము : బ్రహ్మణాం బ్రహ్మణస్పతే : హే కృత్స్న మంత్రపతే : గణానాం గణపతిం: కృత్స్న దేవగణస్వామినం త్వా:త్వాం: హవామహే : ఆహ్వయామః : కీదృశం త్వాం : కవిం కవీనాం : విదుషాం మధ్యే ప్రశస్తం విద్వాంసం : ఉపమశ్రవస్తమం : ఉపమానత్వేన శ్రవః కీర్తిః యస్యాసౌ ఉపమశ్రవాః, సర్వగుణ సంపన్నత్వేన అయమేవ సర్వేషాం పదార్థానాం ఉపమానం ఇత్యేతాదృశకీర్తిః ! అతిశయేన ఉపమశ్రవాః ఉపమశ్రవస్తమః, తాదృశం, రాజ్ఞాం మధ్యే జ్యేష్ఠః జ్యేష్ఠరాజః, తాదృశం యథోక్త గుణోపేతస్త్వం, నః : అస్మాకం, ఊతిభిః శృణ్వన్, పాలనైర్నిమిత్త భూతైర్యుక్తస్సన్, సాదనం : అస్మిన్కర్మణి ఉపవేశనం : ఆసీద=ప్రాప్నుహి. (మాధవాచార్య భాష్యం)

భావము : సమస్త మంత్రములకు సర్వగణములకు అధిపతివి, పండితులలో పండితుడవు, సాటిలేని కీర్తివంతుడవు, ప్రభువులకెల్ల మహాప్రభువువు ఐన నిన్ను ఆహ్వానించుచున్నాము. ఓ ప్రభూ ! మాకు రక్షణ నిచ్చుచు మేము చేయు నిత్య నైమిత్తికాది కర్మలయందు మాకు శుభవరంపరలను చేకూర్చుచుండుము.

పై మంత్రమున కల గణపతిని (గణముఖ్యుని) సమస్త సూత్రములవారు, సర్వమతములవారు శ్రౌత, స్మార్త, దైవిక, పైతృక కర్మలయందు మొట్టమొదటిగ మనసార ధ్యానించుట సర్వసాధారణమైన విషయము మరియు అందరు సర్వకార్యారంభముల యందు

"శుక్లాంబర ధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ॥
ప్రసన్న వదనం ధ్యాయే సర్వ విఘ్నోపశాంతయే॥

అని ధ్యానింపనిదే కర్మారంభము చేయరు. స్వచ్ఛమైన తెల్లని వస్త్రము ధరించినవాడును వెన్నెలవలె తెల్లని శరీర ఛ్ఛాయ కలవాడును, నాల్గుచేతులు కల్గి సేవించు వారలను అనుగ్రహించు స్వభావము కల విష్ణుమూర్తిని మేము చేయు క్రియా కలాపములలో యెట్టి ఆటంకములు రాకుండ సంరక్షించుట కొరకు ధ్యానించుచున్నాను అని పై శ్లోక తాత్పర్యము. అనగ విష్ణువు సమస్త విఘ్నముల నుండి కాపాడుట జగద్విదిత విషయము.

సర్వకర్మారంభములందు "విష్వక్సేనారాధనం" అను పేర విష్ణువును పూజించుట సంప్రదాయమైనది. అనగా "విష్ణువును" విష్వక్సేనుడను నామముతో వ్యవహరించుట సుప్రసిద్ధము.

విష్వక్సేన మశేష నిర్జర మహా సేనాధి నాథం.....
.....

వందే సూత్రవతీ జయా సహచరం వైవస్వ దాశాముఖమ్" అను ధ్యానముతో సమస్త కర్మలు ఆరంభింపబడుట మనకు చిరపరచితమైనది. విఘ్ననాశము కొరకు సర్వ కర్మారంభ పరిపుష్టికి సూత్రవతీ, జయాసహితుడైన

విష్వక్సేన నామధేయాంకితుడగు విష్ణువును పూజించుటచే సర్వ సుఖప్రదము, సమస్త శుభప్రదమని మహర్షులు తెల్పిరి. ఇట్టి విష్ణుని "గణముఖ్య" (గణాధిపతి) డను పేరుతో పూజించుట యోగ్యమైనదని వారి భావన.

శ్రీ సూత్రము నందును విఖనో ముసీంద్రులు ఉపనయన సంస్కారమున పై వేదమంత్రమైన "గణానాం త్వేతి గణముఖ్యం ప్రణమ్య" అని సూచించిరి. సూత్ర వ్యాఖ్యాతయగు నృసింహ వాజపేయయాజిగారు అచట వ్యాఖ్యాత్రాయచు గురువు శిష్యునిచే పై మంత్రము నుచ్చరింప జేయుచు నమస్కారము చేయించిన తరువాతనే సావిత్రిమంత్రము నుపదేశింపవలెనని రి. గణముఖ్యారాధనమే వికసనుల వారికి మిక్కిలి ప్రీతిపాత్రమైనదనిగ్రహింప వలెను. "ఆదౌ పూజ్యో గణాధిపః" అని అందరు స్మృతికర్తలు నుడివిరి. అందుచే వైష్ణవులు విష్వక్సేన పూజయని, శైవులు గణాధిపతి పూజయని నేటికిని శుభకార్యాదికర్మలకు ముందు చేయుచున్నారు.

"యో యజేత విధానేన నిర్మలం తస్య కర్మచ

విష్వక్సేన పదం చాస్య గతిరిత్యాహ మాధవః" అని భృగు మహర్షి యజ్ఞాధికారమున పూజా ఫలమును సూచించిరి. సక్రమముగ విష్వక్సేనుని పూజించువారికి వారి కర్మలు నిర్విఘ్నముగ సాగుటయేగాక తుది యందు విష్వక్సేనుని స్థానము కూడ లభించునని తెల్పిరి.

సూక్ష్మముగ విచారించగ విష్వక్సేనుడు, విష్ణువు, గణముఖ్యుడు గణాధిపతి అను పేర్లన్నియు విష్ణువునకు సంబంధించినవేనని గ్రహింపనగును. సర్వకర్మ విఘ్నోపశాంతికి ఆరాధింపదగు ఏకైకమూర్తి "విష్ణుమూర్తి" యే.

"పీతాంబరోఽచ్యుత శ్శార్ఙీ విష్వక్సేనో జనార్దనం (1-19) అని అమరకోశము

"సర్వగస్సర్వ విద్భాను ర్విష్వక్సేనో జనార్దనః" అని విష్ణు సహస్రనామము (14 శ్లోకం)

తెల్పుచున్నవి. విష్వక్సేన శబ్దము విష్ణువునకు నామాంతరము, "విష్వక్సేన ప్రియా" అను శబ్దమునకు "లక్ష్మీ" అని కోశములందు అర్థము వ్రాసిరి. లక్ష్మీదేవి విష్ణువునకే భార్యగదా! విష్వక్సేనః అనగ అంతటను వ్యాపించియున్న సేనలు గలవాడని తాత్పర్యము, సేనాపతియని గ్రహింపనగును.

అభ్యర్చయంతి ప్రముఖే "గణానాంత్వేతి" శ్రుతిజ్ఞాయ ముదారభావం

వైకుంఠ సామ్రాడ్గణ ముఖ్య ఏషః-అని పూర్వాచార్యులు వ్రాసి యున్నారు. ఎవరిని కర్మారంభము లందు దయాసముద్రుడైన వానినిగ భావించి వేదవేత్తలు "గణానాంత్వా" అను మంత్రముచే అర్చించుదురో ఆయ నయే వైకుంఠ సామ్రాజ్యాధిపతియైన విష్ణుమూర్తి. ఆయననే గణాధిపతియని పిలిచిరి. దేవగణములన్నింటికి అధినేత శ్రీమహావిష్ణువే. రావణ సంహార కాలమున బ్రహ్మదేవుడు రామునకు ఆయన అవతారతత్త్వమును వివరించుచు

భవాన్! నారాయణో దేవః శ్రీమాన్ చక్రాయుధః ప్రభుః

లోకానాం త్వం పరోధర్మః విష్వక్సేన శ్చతుర్భుజః"

అనెను. రాముడే విష్ణువు, విష్వక్సేనుడే విష్ణువు అని బ్రహ్మవాక్కులు నిర్ధరించుచున్నవి. పై వివరణలచే విష్వక్సేనుడు, గణముఖ్యుడు, విష్ణువు, గణాధిపతి యను పేర్లతో అందరిచేతను సర్వకర్మారంభముల యందు "గణానాంత్వా" అను వేద మంత్రము చేతను, శుక్లాంబర ధరం విష్ణుం అను శ్లోకముచేతను అనగ శ్రుతి, స్మృతుల రెండింటిచేతను ఆరాధింపబడు స్వామి విష్వక్సేన నామముచే పిలువబడు శ్రీ మహావిష్ణువే యని గ్రహింపనగును. భగవద్గీతలో "మత్తఃపరతరంనాస్తి" అని నాడు గీతాచార్యుడు శ్రీ మహావిష్ణువును అధిగమించిన గణముఖ్యులు. గణాధిపతులు మరొకరు లేరు. కావుననే విష్వక్సేన నామక విష్ణుధ్యానము సర్వకర్మారంభములందు అనాదిగ చేయబడుచున్నది. ప్రస్తుతము మనము అదియేచేసితిమి.

శ్రీ వేంకటాచలపతికి వైఖానసారాధన

పరాశరం వేంకటరమణాచార్యులు ఎం. ఏ
తెలుగు పండిట్- విజయవాడ

ఎవరెవరు ఎనెన్ని విధాలుగా తలచి, పిలిచి, కొలిచినా చిన్మయ చిద్రూప లీలా విలాసుడైన శ్రీనివాసుడే పరతత్త్వము. ఆనందనిలయమనే బంగారు మేడలో కోటి సూర్యప్రభలతో కొలువుంటున్న ఈ కోనేటిరాయుడు సాటిలేని మేటిదేవుడు.

స్వయంవ్యక్తుడైన శ్రీనివాసుని అర్చామూర్తిగా ఆరాధించుటకు నారాయణ పరాయణుడగు వైఖనసముని శ్రీభగవచ్ఛాస్త్రమును తదారాధనోపయోగిగా విరచించి, ఆరాధించి తన పరంపరయగు భృగ్వాదులకు ఉపదేశించాడు.

మరీ చిర్మందరే విష్ణుం శ్రీనివాసేఽత్రిరర్చయత్
కాశ్యపో విష్ణ్వధిష్ఠానే ఋభే క్షేత్రే భృగుర్మునిః॥

అను గరుడ పురాణవచనముననుసరించి వేంకటేశ్వరుని అత్రి ఆరాధించాడని చెప్పవచ్చు. నాటినుంచి తిరుమలలో శ్రీవైఖానసభగవచ్ఛాస్త్రానుసారం అర్చనాదులు జరుగుచున్నట్లు "శ్రీవైఖానస మునిశ్రేష్ఠ పూజితాయ నమోనమః" అని శ్రీవేంకటేశ్వరాష్టోత్తర శతనామావళిలో పఠింపబడుచున్నది.

"ధాతాయథా పూర్వమకల్పయత్" అన్నట్లు కల్పాంతర, మన్వంతర యుగాంతరాలలో లోకేశ్వరునిలీలావిభూమరల మరల సంభవిస్తూ వుంటుంది. శ్రీగిరిపై నిలిచిన వేంకటేశ్వరుని కడుణారసవృష్టి యుగయుగాలుగా వర్షిస్తూనే వున్నదని, స్కాంద, వారాహ, భవిష్యోత్తర పురాణములు ఘోషిస్తున్నాయి. కలియుగారంభంలో సాక్షాత్కరించిన భగవానుని అవతారము ఈనాటికీ ఉత్తరోత్తర మహిమతో విరాజిల్లుతూన్నది.

ఈ అర్చామూర్తిని మొట్టమొదట అర్చించినది శ్రీగోపినాథ దీక్షితులు. ఇతడు వైఖానసుడు. స్వామి కత్యంత ప్రీతి పాత్రుడైన భక్తశిఖామణి.

అది వైవస్వత మనువు కాలము. ఇరవైయైదవ యుగము. ఆ కాలంలో చోళ దేశమును ధృతవర్మ పాలిస్తున్నాడు. అతని తపస్సును, పాలనను మెచ్చి భగవానుడు శ్రీకృష్ణరూపమున అర్చామూర్తిగా అవతరించాడు. ఆ సన్నిధిలో గోపినాధ దీక్షితులు నిత్యారాధన చేస్తూ ఉండేవాడు. అతను శ్రీకృష్ణరూపమును సాక్షాత్కరింప చేసుకోవాలని తపస్సు చేస్తుండగా సంతుష్టుడైన స్వామి దర్శనమిచ్చి, నీవు ధన్యుడవు. నీ సూత్రకర్త వైఖనసుడు నాకు మిక్కిలి ప్రియుడు.

"పశ్యన్, శ్రుణ్వన్, స్పృశన్ జిఘ్రన్, అశ్నన్ గృహ్ణన్.....
ఉన్మిషన్ని మిషన్నపి" అన్నట్లు నీ నిత్యకృత్యములన్నీ

నా సేవకే వినియోగింపబడుచున్నవి. ఈ యుగంలో శ్రీనివాసుని ఆరాధన నీకు యోగ్యమైనది. నీవు వేంకటాచలానికి వెళ్ళపలసినది. అక్కడ నామూర్తికి కృతయుగంలో శంఖమహారాజు చేత నిర్మించబడిన దివ్యవిమాన మండి రాదులు ప్రళయకాలంలో శిదిలమైనాయి. అర్చాబింబము ఒక చింత చెట్టు చెంత భూమిలో ఉన్నది. ప్రక్కన రెండు బాణములు నాటునంతలోతున తూతీర్థము, దగ్గరలోనే తన క్షీరములతో నన్నారాధిస్తున్న గౌతమి అనే ధేనువు వున్నాయి. ఈ గుర్తులతో ఆ మూర్తిని తెలిసికొని పూజించు. వేంకటాచలానికి వెళ్ళే మార్గంలో రంగదాసుడనే భాగవతుడు నిన్ను చేరగలడు." అన్న స్వామి ఆజ్ఞను శిరసావహించి రంగదాసునితో కలిసి శ్రీపతిని పూజిస్తూ జీవనయాత్ర సాగించాడు.

ఆ గోపీనాథుని యుపజ్ఞగా "అస్యశ్రీవేంకటేశాష్టాక్షర మంత్రస్య గోపీనాథఋషిః" అంటూ శ్రీవేంకటేశాక్షర మంత్రము ప్రవర్తింప చేయబడినది. ఈ విధంగా ఈ యుగంలో వేంకటాచలపతిని గోపీనాథ దీక్షితులనే వైఖానసుడు తొలి పూజలు చేసినట్లు వారాహ, భవిష్యపురాణాలు తెల్పుతున్నాయి. ఆ పరంపరలో భారద్వాజులు అటు పిమ్మట కౌశిక గోత్రజులగు వైఖానసులు నేటికీ స్వామి సేవ చేస్తూ వున్నారు. పరమవైదికమైన శ్రీవైఖానస భగవచ్ఛాస్త్రానుసారమే శ్రీవారి సన్నిధిలో బ్రహ్మోత్సవం, శ్రీపుష్పయాగం, పవిత్రోత్సవం, వసంతోత్సవం, నిత్యార్చనాదులన్నీ నిర్వహింపబడుతున్నవి.

రెండు ప్రధానమైన వైదిక క్రియలను చూద్దాము.

అష్టబంధనము :

ధృవబింబ ప్రతిష్ఠావిధిలో స్వామి పీఠమును బంధనము చేయుటకు "అష్టబంధనము" అనే విలక్షణ విధిని ఆగమశాస్త్రం నిర్దేశిస్తున్నది.

"లక్క, బెల్లము, తేనె, మైనము, గుగ్గిలము సమభాగాలుగా కలిపి, రెండురెట్లధికంగా సజ్జ రసం కలిపి, దానికి సగభాగముగా గైరికం, పచ్చకర్పూరం, చేర్చి మొత్తానికి సగభాగం తైలాన్ని కలిపి లోహపాత్రలో సమమైన అగ్నితో పక్వముచేసి దానితో పీఠరంధ్రమును బంధనము చేయుటనే అష్టబంధన మంటారు.

తిరుమలలో ధృవస్వామి పాదపీఠము, పద్మపీఠమునకు మధ్య బంధం క్లేశమైనప్పుడు ఈ అష్టబంధన సంప్రోక్షణలు అనేక పర్యాయములు జరిగినట్లు ప్రమాణములున్నవి. ఈ మధ్య కాలంలో 1958, 1970, 1982, 1994 సంవత్సరాలలో శ్రీవారికి అష్టబంధన మహాసంప్రోక్షణలు వైదికముగా జరుపబడినవి.

జ్యేష్ఠాభిషేకము :

ధృవ, కౌతుక, ఉత్సవ, స్నపన, బలి అను ఐదుబేరములతో అర్చామూర్తిని ప్రతిష్ఠించి వేదోక్తంగా ఆరాధించుట సర్వోత్కృష్టము, శ్రేయోదాయకము.

అంగోపాంగ మహాంగ ప్రత్యంగములతో కూడిన ప్రతిమను ప్రతిష్ఠించి నిత్యమూ జరుపు స్నానాదులచేగాని మరే విధమయిన ఇతర కారణములచేతగాని బింబానికి గల అంగోపాంగాదులు భిన్నమైతే వాటిని శాంతి ప్రాయశ్చిత్తోక్తరీతులతో హోమాదులు ఆచరించి కవచాదులను అనుసంధించి మరల ప్రతిష్ఠ జరుపవలసినది.

జ్యేష్ఠమాసమునందు వచ్చే జ్యేష్ఠా నక్షత్ర దినమున ఈ ఉత్సవము జరుపవలెనని క్రియాధికారము తెల్పుతున్నది.

వేంకటాద్రిలో మలయప్పకు ప్రతి సంవత్సరమూ స్వర్ణకవచ సమర్పణతో వైఖానసాగమోక్తరీత్యా త్రయాహ్నికముగా ఈ జ్యేష్ఠాభిషేకము ప్రతిసంవత్సరం జ్యేష్ఠమాసంలో నిర్వహింపబడుచున్నది.

శ్రీవేంకటేశ కరుణామృత సేకలబ్ధ
వేదాన్తదేశిక పదాయ బుధోత్తమాయ
వైఖానసాన్వయ పయోధి సుధాకరాయ
శ్రీశ్రీనివాస గురవే మహతే నమోస్తు॥

అనివైఖానసులు గురుపరంపరలో అనుసంధిస్తూన్న శ్రీనివాస దీక్షితులు వారు శ్రీవేంకటరమణుని పరిచర్యా పరాయణులే. అంతేకాదు సర్వతంత్ర స్వతంత్రులు, శ్రీపతి దయాలబ్ధమైన వేదాన్త దేశిక బిరుదాంకితులు, శ్రీవిశిష్టాద్వైత భాష్యకారులూ కూడా ఈ గురువర్యులే. వారి వంశజులే నేటికీ స్వామివారిని నిత్యోత్సవ, షష్ఠోత్సవ, మాసోత్సవ, అయనోత్సవ, సంవత్సరోత్సవాలలో సేవిస్తూ నిత్యకళ్యాణ పరం పరోత్తరాభివృద్ధికి కారకులై చరితార్థులగుచున్నారు.

శ్రీవైకుంఠ విరక్తాయ స్వామి పుష్కరిణీ తటే ॥
రమయా రమమాణాయ వేంకటేశాయ మంగళమ్ ॥

సహాయక గ్రంథములు :

1. శ్రీవేంకటాచల మాహాత్మ్యం
2. విమానార్చన కల్పమ్.
3. అర్చనా నవనీతమ్
4. దేవాలయములు-తత్త్వవేత్తలు
5. సప్తగిరి మాసపత్రికలు. 1975, మార్చి, 1995, అక్టోబరు, నవంబరు. 1994, సెప్టెంబరు.
6. శ్రీనివాస భక్త విజయము.

అపరో విఖనాః

ఎ. హయగ్రీవ రామచంద్రాచార్యులు ఎం. ఏ.
తెలుగుపండిట్, భట్లపెనుమర్రు

శ్రీమాన్ రొంపిచర్ల కోదండరామ పాకయాజిగారు అపర విఖనస స్వరూపులు. శ్రీ విఖనస మహర్షి వికుంఠమునుండి భువికి వచ్చి వైఖిశారణ్యమున కాలు మోపినట్లు శ్రీమాన్ కోదండరామ పాకయాజిగారు గుంటూరు జిల్లా వల్లభాపురమున జన్మించి కృష్ణాజిల్లాలోని ఆకులమన్నాడు గ్రామమందలి శుద్ధ శ్రోత్రియ కుటుంబీకులైన శ్రీమాన్ రొంపిచర్ల కృష్ణమాచార్యుల వారికి దత్తతగ వచ్చిరి. తండ్రిగారైన కృష్ణమాచార్యులుగారే వీరికి ఉపనయనము కావించి, అష్టాక్షరీ మంత్రోపదేశము చేసిరి. నాటి సంప్రదాయమును బట్టి ఆగమ విద్యాభ్యాసమునకు ఆచార్యుల వారు శ్రీకారము చుట్టిరి. కాని వైఖానసాగమము నాటికే తన సుస్వరమును కొంత కోల్పోయినది. వేద విభాగమునకు పూర్వము నుండియే చతుర్వేద మంత్రములకు, ఉపనిషన్మంత్రములకు వైఖానసాగమ మంత్రశాస్త్రము తావిచ్చినది. అపుడు స్వర సహితమగు సుష్ఠుపాఠము మిక్కిలి లోపించిన సమయమున ఆచార్యులవారు కొంత ముందుచూపు కలవారై నిత్యము ఆకులమన్నాడు నుండి మచిలీపట్నము వరకు పోయి అచటగల వేద పండితులైన శాస్త్రులుగారి వద్ద ఆగమాధ్యయనమునకు చేరిరి. శ్రీ శాస్త్రులవారు కూడ ఛందశ్శాస్త్ర మర్మమెరిగినవారు కనుక వారికి తోచిన రీతిగ అధ్యాపనము కావించిరి. కాని ఆచార్యులవారు ఎంతటితో సంతృప్తి చెందలేదు. వీరు మచిలీపట్నమందలి గౌతమ సగోత్ర జాతయైన రాజ్యలక్ష్మమ్మను వివాహము చేసుకొనిరి. వివాహానంతరము పాక యజ్ఞములను సక్రమముగ నెరవేర్చుచు తమ స్వగృహముననే ఆగమ విద్యాలయము నేర్పాటుచేసి, అనేకమంది శిష్యులకు ఆగమ విద్యను బోధించిరి. అయినను ఆచార్యుల వారికి సంతృప్తి కలుగలేదు. మంత్ర భాగమునకు సుస్వరము లేక పాడైనదని బాధ పడెడివారు. దైవికముగ తూర్పుగోదావరి జిల్లా పేరూరు గ్రామంలో శ్రీమాన్ నరసింహాచార్యులు ఘనపాఠివారు కలరనియు వారు వేదాగమములలో సుప్రసిద్ధ పండితులనియు తెలిసికొనిరి. అప్పుడు తమవద్ద నున్న కుశాగ్రబుద్ధులైన శ్రీమాన్ ఉత్తర తాళ్ళపాక చక్రవర్తుల భట్టాచార్యులుగారిని (కాకులపాడు) శ్రీమాన్ వేదాంతం నరసింహాచార్యులు (తెన్నేరు) శ్రీమాన్ వేదాంతం శాస్త్రిచార్యులు (శీపూడి) గార్లను వారివద్దకు పంపిరి. వీరి శిష్యులు ముగ్గురు శ్రీమాన్ ఆచార్యులవారి వద్ద నేర్చిన పాఠములోని తప్పులను గుర్తించి 6 మాసములలో తమ పాఠమును సుష్ఠుగ సరిచేసుకొని తిరిగి వచ్చిరి. వారు పిదప సహాధ్యాయులకు బోధచేసి మంచి పాఠ ప్రవచనమును నిలబెట్టిరి. శ్రీమాన్ కోదండరామ పాకయాజిగారు యీ రీతిగ మన ఆగమ మంత్ర సంప్రదాయ పాఠమును పునరుద్ధరింపజేసి తమ శిష్యులు మువ్వురిచే మంచి పాఠమును అనేకమంది ఆగమ శిష్యులకు అధ్యాపనము కావించిరి.

ఒకమారు ఆచార్యులవారు శిష్య సమేతముగ తిరుమలలోని స్వామివారిని దర్శించుటకు వెళ్ళిరి. అచట స్వామివారి క్రతు మహోత్సవము జరుగుచున్నది. అది తెలిసికొనిన శ్రీ పాకయాజిగారు "అనాహూతో అధ్వరం గచ్ఛేత్" అను న్యాయము ననుసరించి శిష్యసమేతులై క్రతువును చూచుటకేగిరి. ఆ సమయమున "అగ్నిమథన" కార్యము జరుగుచున్నది. అచటి ఆచార్యులు, శిష్యులు దానిలో పాల్గొనియున్నారు. కాని 2, 3 రోజుల వరకును అగ్న్యుత్పాదనము కాలేదట. ఆ సమయమున శ్రీమాన్ పాకయాజిగారు మానసికముగ వ్యధ చెందిరట. పిదప స్వామిని ప్రార్థించుచు నాకును నా శిష్య బృందమునకు అగ్ని మథనము చేయు అవకాశము కల్పింపుడని వారిని కోరిరట. "మహంతు" గారు, దాని కంగీకరించగ వీరు పంచగవ్య ప్రాశనాదులను నెరవేర్చి దీక్షా స్వీకరణము

కావించి అగ్నిమథనము నారంభించిరట. శ్రీ శేషాచలవాసుని కరుణాకటాక్షమున చాల తక్కువ వ్యవధిలో పరమాత్మ "అగ్నిరూపుడై" సాక్షాత్కారమిచ్చినారు. అప్పుడు పండితులు, ఆలయ పాలకులు (మహంతులు) మహదానందమంది క్రతువు పూర్తియగు వరకు పాకయాజిగారికి కూడ సముచితస్థానము కల్పించిరట. దీక్షా కార్యక్రమము ముగిసినది.

శ్రీమాన్ కోదండరామ పాకయాజిగారికి శేషాచలవాసుడైన శ్రీ వేంకటేశ్వరుని అపార కరుణాకటాక్ష వీక్షణము పుష్కలముగ లభించినది. తదాది స్వామివారికి జరుగు విశేషోత్సవము లన్నింటియందును వీరిని ఆచార్య స్థానము స్వీకరింపవలసినదిగ "మహంతు"గారు అభ్యర్థించిరి. శ్రీ పాకయాజిగారు స్వామివారికి జరుగు విశేషోత్సవ కార్యక్రమములలో తదాది జీవితాంతము అట్లే ఆచార్య స్థానమలంకరించి క్రతువులను సునాయాసముగ శాస్త్ర సమ్మతముగ నెరవేర్చిరి. తదుపరి వారి పెద్ద కుమారులు శ్రీమాన్ రాంపిచర్ల భట్టర్ శ్రీనివాసాచార్యులవారు తండ్రి గారి స్థానమలంకరించి దంపతీ యుక్తముగ క్రతు నిర్వహణములలో పాల్గొనినారు. శ్రీమాన్ పాకయాజిగారు ముఖ్యముగ కృష్ణాజిల్లాలోని ఆకులమన్నాడులో "శ్రీవైఖానస విద్యానిలయము"ను స్థాపించిరి. ఆగమ గ్రంథములనెన్నింటినో సేకరించుట కుద్యుక్తులైన కీర్తి శ్రీమాన్ కోదండరామ పాకయాజిగారిది. నేడు శతజయంతి జరుపుకొనుచున్న శ్రీమాన్ రాంపిచర్ల భట్టర్ పార్థసారథి అయ్యంగారు వారి కుమారులే. తనయుడైన ఆయన తండ్రి ఆశయములను అక్షరశః పాటించి, సంమీయులకు మహోపకార మొనరించుటలో ఆ కుటుంబమంతయు కృతకృత్యమైనది. ఆలోచనలకు సాకార రూపమే శ్రీమాన్ పాకయాజిగారు. (సశేషం)

With best Compliments from

Ph : 86-226

Dr. D. ANJANEYACHARYA M.B.B.S.
SANJEEV NURSING HOME
PANDILLAPALLI - 523 184
Vetapalem (Mandal), Prakasam (Dt.) A. P.

వైఖానసాగమ స్వరూపం

డాక్టర్ వేదాంతం శ్రీవిష్ణు భట్టాచార్య
M. A., Ph. D.

భారతీయ వైదిక సాహిత్యంలో వైఖానస - పాంచరాత్రము లనెడి రెండు ఆగమములకు వైష్ణవాగమ మని పేరు. ఈ రెండు ఆగమముల యందు ప్రాప్యుడు శ్రీ మహావిష్ణువుగా సాధనమార్గములు జ్ఞాన యోగములతో కూడిన జప హుత అర్చన ధ్యానములుగా ప్రాపకులు ఆచార్య – అర్చక – పరిచారక - యజమానులుగా నిర్ణయింపబడింది. వైదిక సాహిత్యములందు గల అన్ని ఆగమములయందు సాధన మార్గములు ప్రాపకులకు మాత్రం భేదం లేదు. ప్రాప్యుని యందు మాత్రం భేదం కన్పిస్తూంది.

వైఖానసాగమం శ్రుతి మూలకమైంది. మండలం ముద్రాదీక్షాది తాంత్రిక క్రియలు లేక సభ్య-ఆహవనీయ-అన్వాహార్యాది యజ్ఞకుండములందు పారమాత్మిక సర్వ దైవత్య వైష్ణవ మంత్రాలతో హోమమే అధికంగా కని పిస్తుంది. విఖనస మునిచే వ్రాయబడిన కల్పసూత్రం వైఖనసాగమానికి మూల భూతం. వైఖానస ఆగమ మూల గ్రంథకర్తలు భృగు - మరీచి - అత్రి - కశ్యపులు. అందు భృగుమహర్షి అధికారము అనెడి పేరుతోనూ మరీచి మహర్షి సంహితా నామంతోనూ అత్రిమహర్షి తంత్ర నామధీయంతోనూ కశ్యప మహర్షి కాండములనెడి వ్యవహారం తోనూ రచించి వైఖాన సాగమాన్ని లోకానికి అందించారు.

వైఖానసాగమం జ్ఞాన - యోగ - క్రియ - చరిత్ర మార్గాలుగా కన్పిస్తుంది. అందు జ్ఞానమార్గంలో సృష్టి ప్రళయాది వివేచన, లోక భువనముల వర్ణన, గాయత్రీ సావిత్రీ మంత్ర భేదము, తాత్విక విచారణ, బ్రహ్మ యొక్క సకల - నిష్కల స్వరూప వర్ణన, జగత్ సృష్టి భేదం, ప్రకృతి విభాగం, వైకుంఠ స్వరూప వర్ణన, శరీర నిర్మాణ ప్రక్రియ, శారీరక తత్వ వివరణ, మోక్షోపాయం, మోక్ష స్వరూపం మొదలగు సిద్ధాంత దార్శనిక విషయ ములు ప్రతిపాదింపబడినవి.

యోగమార్గంలో యోగ క్రియలు ప్రతిపాదింపబడినవి. దేహశుద్ధి ప్రక్రియలైన యమ-నిమయ-ఆసన-ప్రాణాయామాది శాస్త్రీయ విషయములు వర్ణింపబడినవి. ఈ అంశములు అక్కడక్కడ పతంజలి యోగ సూత్రము లతో భేదించుచున్నవి. భగవదారాధనకు ఉపయుక్తములైన యోగ విషయములే ఇందు ప్రధానంగా చెప్పబడ్డాయి. అర్చనకు సిద్ధపడు ఆచార్యుడు జ్ఞాన విషయాలతో భగవత్ స్వరూపాన్ని అవగతం చేసుకొని యోగ క్రియలతో శరీర శుద్ధి చేసుకోవలసి వుంటుంది.

చరిత మార్గమే వైఖానస కల్పసూత్రం. ఇందు నిషేక ఋతు సంగమన గర్భాధాన పుంసవన సీమంత విష్ణుబలి మొదలగు అష్టాదశ సంస్కారములు పంచ మహాయజ్ఞములు పాక యజ్ఞ సోమ యజ్ఞ హవిర్యజ్ఞములు, బ్రహ్మచర్య గృహస్థ వానప్రస్థ సన్యాసి ఆశ్రమ ధర్మములు శ్రౌత–స్మార్త-ధర్మ-ప్రవర అనెడి నాలుగు విభాగాలలో చెప్పబడ్డాయి.

క్రియా మార్గాన్ని పరిశీలిస్తే క్రియా మార్గమంతా వైఖాన సాగమం. ఇందు క్రియా సంబంధి విషయా లన్నీ సవివరంగా చెప్పబడ్డాయి. భూ పరీక్ష - ఆద్యేష్టకాధి విధానం - అంత్యేష్టకా స్థాపనం – విమాన నిర్మాణ –

బింబ నిర్మాణ మంటప నిర్మాణ - బింబ స్థాపన - బింబప్రతిష్ఠ–అర్చన-స్నపన–ఉత్సవ ప్రాయాశ్చిత్తాది విధులన్నీ ఇందు వివరింపబడినవి.

ఆలయ నిర్మాణ విభాగంలో వాస్తు శాస్త్ర శిల్ప శాస్త్రాది విషయములు స్పష్టంగా నిరూపించబడినవి. ప్రతిమా కల్పన విధానం ఏకతలం నుండి ద్వాదశ తలం వరకు నిర్ణయించబడిన మానాంగుల – మాత్రాంగుల – దేహలబ్ధాంగుల లక్షణములను పరిశీలించినట్లయితే అవి భారతీయ ప్రాచీన మాన ప్రణాళికాది స్వరూపమును తెలుపు తున్నట్లున్నవి. బింబ ప్రతిష్ఠలో గార్హపత్య ఆహవనీయ - అన్వాహార్య – ఆవసథ్య – సభ్యము లనెడి పంచాగ్నులకు ప్రతీకలుగా పంచ మహాయజ్ఞములకు చిహ్నాలుగా, పంచ వాయువులకు ప్రతినిధులుగా ధృవ – కౌతుక - స్నపన - ఉత్సవ - బలి అనెడి పంచ బేరార్చన ప్రతిపాదింపబడింది. ఇది యజ్ఞ ప్రక్రియకు ప్రతి రూపంగా కన్పిస్తుంది.

అర్చనా విధానాన్ని పరిశీలిస్తే అది చతుర్వేద మంత్రాలతోనూ షడాసనాలతోనూ కూడి ఉంటుంది. ఆగమ గ్రంథాల ప్రారంభంలోగల "భగవన్ కేన మార్గేణ, వైర్మంత్రైః, కందేవ మర్చయన్తః, కాన్వోకాన్ గమిష్యన్తి" (విమానార్చనా కల్పం ప్రథమ పటలం) అనే నాలుగు ప్రశ్నలకు "సుప్రసన్నం పరమాత్మానం నారాయణం ధ్యాత్వా అభివంద్య శ్రుత్యనుకూలేన మార్గేణ, చతుర్వేదోద్భవైర్మంత్రైః అర్చయంతః, శ్రుతిభిః అభిహితం శాశ్వతం అతీంద్రియం పరాత్పరతరం దేవైరనభిలక్ష్యం తద్విష్ణోః పరమం పదం గచ్ఛియురితి" చతుర్వేద మంత్రార్చనతో విష్ణు ఆరాధన మోక్షప్రాప్తికి దోహదకారి అని తెలుస్తుంది. ఈ ఆరాధన మూడు విధాలు: మానసీ పూజ–హోమ పూజ – బేర పూజ అని. అందు

హృది స్థితి గతం పీఠం చతురశ్రం హిరణ్మయమ్ !
నావా మణి గణ జ్వావాదుష్ప్రేక్ష్యం శుభముజ్వలమ్॥
తస్య మధ్యగతం ధ్యాయన్ నారాయణ మనామయమ్।
శుద్ధస్ఫటిక సంకాశం శంఖ చక్రధరం పరమ్।
ఆసనాద్యు పచారాణి మనసా తస్య భావయేత్॥

హృదయ మధ్య మందు శుద్ధ స్ఫటిక సంకాశుడు శంఖ చక్రధారుడు అనామయుడు అయిన నారాయణుని ఆసనాద్యుపచారములను మనస్సుతో అర్చించిన అది మానసీ పూజ అనబడుతుంది.

ధ్యాత్వాగ్ని మండలం తస్య ధ్యాయేన్మధ్యే ప్రభాం శుభామ్।
ప్రభామధ్యగతం ధ్యాయేత్ ఆసీనం వా జనార్దనమ్॥
— — — — — —
— — — — — —
ధ్యాత్వా యధోక్త హవిషా యజేత్తత్ హోమ పూజనమ్॥
(క్రియాధికారః : 1, 5-12)

అగ్నిని ధ్యానించి తద్ద్వారా దేవతలను తృప్తి చెందించు యాగక్రియ జరిపినట్లయితే అది హోమ పూజనం అవుతుంది. ఈ రెండింటికీ అమూర్తార్చనమని పేరు.

సురూపాం ప్రతిమాం విష్ణోః।
ప్రసన్న పదనే క్షణాం॥
కృత్వాత్మానః ప్రీతికరీం।

సువర్ణ రజతాదిభిః ॥
తామర్చయేత్ తాంప్రణమేత్।
తాం నమేత్ తాం విచింతయేత్ ॥
విశత్యపాస్త దోషస్తు।
తామేవ బ్రహ్మ రూపిణీమ్ ॥

((ప్రకీర్ణాధికారః 33, 44)

చక్కని స్వరూపముతో విష్ణువయొక్క ప్రతిమను సువర్ణ రజతాది ద్రవ్యములతో తయారుచేసి అర్పించి నట్లయితే అది బింబార్చన అనబడుతుంది.

గ్రంథాంతరముల యందు ఆరాధన రెండు విధములుగా చెప్పబడింది. అమూర్తమని, సమూర్తమని. "అమూర్తా అగ్న్యాహుతిః ప్రోక్తా సమూర్తా బింబ పూజనం" అని. అగ్న్యాహుతి అనునది సద్వారకము, బింబ పూజనము అద్వారకము అనియూ సద్వారకము కంటే అద్వారకము గొప్పదని అష్టాక్షర ద్వాదశాక్షర పురుషసూక్త పారమాత్మికాది మంత్ర జపము అద్వారకమని, ఇతర మంత్రజపము సద్వారకమని, ఉక్తమంత్ర హోమము అద్వారకము అని, ఇతర మంత్రహోమము సద్వారకమని ఉత్తమ బ్రహ్మ విద్యాసారం తెలుపుతుంది.

అర్చాయాంతు శిల్పినా కల్ప్యతే రూపం।
తత్రాచార్యః పరమేశ్వర మారోపయతి॥

బింబార్చన రెండు విధములు.

ఆలయార్చా గృహార్చా చేత్యుభయం శ్రుతిచోదితమ్

(భావాధికారః : 2, 3)

ఆలయార్చనమని గృహార్చనమని. ఆలయార్చన పరార్థ యజనమని గృహార్చన స్వార్థ యజనమని ఆగమ గ్రంథాలలో చెప్పబడింది. గృహార్చనకంటే ఆలయార్చన శ్రేష్ఠమైంది విశిష్టమైంది కూడాను. ఆలయార్చన సర్వ ద్రవ్య వినియోగంతో, సర్వలోక సుభిక్షతకు హేతువై, సర్వోపద్రవ నివారణకు, చంద్ర సూర్యోపరాగ దుస్వప్న దుర్నిమిత్త అనావృష్ట్యాది దోష నివృత్తికి ఇహ పర సాధనకు నిర్ణయింపబడిందని చెప్పవచ్చు.

స్నపన - ఉత్సవ - అర్చన - విశేష పూజాది కర్మలు విశేష ద్రవ్యములతో విశేష భక్తజన సమూహంతో ఆచరింపబడతవి. అర్చన - స్నపన - ఉత్సవ కర్మలలో ఏదేని దోషము సంభవించిన తద్దోషశమనార్థం చేయు ప్రత్యేక కర్మలకు ప్రాయశ్చిత్తాలని పేరు.

ప్రాయోదోష సంపాదనం।
చిత్తః తస్య నిరాకరణం ॥

అని ఇటువంటి విశిష్టాంశములను ఉపదేశించునదే వైఖానసాగమం.

వైఖానస ఆగమ మూల గ్రంథాలు :

మరీచి మహర్షిచే జయ, ఆనంద, విజ్ఞాన, వీర, విజయ, విజిత, విమల, కల్పములనెడి ఎనిమిది సంహితానామంతో రచింపబడినవి.

భృగు మహర్షిచే ఖిల - భావాధికార – పురాధికరణ - వాసాధికరణ - క్రియాధికార - నిరుక్త - ప్రకీర్ణ-యజ్ఞాధికార - అను ఎనిమిది అధికార నామంతో లిఖింపబడినవి. అత్రి మహర్షిచేత పూర్వ - విష్ణు-ఉత్తర - మహా అను నాలుగు తంత్ర నామంతో ఉపదేశింపబడినవి.

కశ్యప మహర్షిచే సత్య - కర్మ - జ్ఞాన - అను మూడు కాండ నామంతో వ్యవహరింపబడ్డవి.

ఏషాం చతుర్విధానాంతు మూలం తత్సూత్రముచ్యతే

(ఆనంద సంహిత 17, 15)

భృగు - మరీచి - అత్రి - కశ్యప మహర్షుల ఆగమ వాఙ్మయానికి విఖనస మహర్షిచేత వ్రాయబడిన కల్పసూత్రమే ఆధారము.

ఉపసంహారం :

భారతీయ వైదిక సాహిత్యంలో ఉత్కృష్ట స్థానాన్ని వహించి ప్రాచీన వేద వాఙ్మయం నుండి తర తరాలుగా వ్యాప్తి చెంది విశిష్ట స్థానాన్ని అలంకరించింది వైఖానసాగమం. వేద – కల్పసూత్ర - స్మృతి - భారత – రామాయణ గ్రంథాలలో చెప్పబడ్డ వైఖానస పద జాలాన్ని పరామర్శించి చూస్తే దాని సాహిత్యపు విశాల విలువలు అవగతమవుతున్నాయి. కొన్ని వందల సంవత్సరాల నుండి పరంపరాగతంగా వస్తున్న వైఖానస సంప్రదాయం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అవిచ్ఛిన్నంగా ఆచరించబడుతూంది. ఇది కేవలం ఆలయాలలో జరుగు అర్చనలకే పరిమితం కాక ఆశ్రమ ధర్మాలకు కూడా సంబంధించినది కావటంవల్ల ఉత్తమ బ్రహ్మ విద్య అని, ఉత్తమోత్తమమని, వైదికమని, శ్రీ శాస్త్రమని, నామా లేర్పడ్డాయి. ఇంతటి విశిష్టతగల వైఖానస ఆగమ సాహిత్యాన్ని ఆధ్యయనం చేసి అవగతం చేసుకొని నవ్య నాగరికతకు దాని విలువలు అందించ పలసిన బాధ్యత మనందరిది.

విగ్రహారాధనా చైషా వర్ధతా మభివర్ధతాం।

వైఖాన సార్య దివ్యాజ్ఞా వర్ధతాం అభివర్ధతామ్॥

ఫోన్ : 66839

ప్రసాద్ ఆర్కెస్ట్రా

ఎ. పద్మకుమారి & పార్టీ

టి. వి. & రేడియో టి. ఆర్టిస్ట్స్

ఆర్గనైజర్ : డా॥ అట్లేపల్లి ప్రసాద్

రాజ్యలక్ష్మి క్లినిక్

జయరాం థియేటర్ వద్ద

సిండికేట్ బ్యాంక్ ఎదుట వీధి

26-32-5, ముదునూరివారి వీధి

గాంధీనగరం

విజయవాడ - 520 003

కృష్ణాజిల్లా (A. P.)

నిషేక సంస్కారం

వాడపల్లి శేషావతారం ఎం. ఏ.
ఉత్తమోపాధ్యాయ బహుమతి గ్రహీత
తెలుగు పండితుడు - కరకుదురు.

"విష్ణుః సర్వరహస్య మాదౌ సాంశభూతాయ విఖనసే
సర్వవేద సమష్టి రూపం వైఖానస శాస్త్రముపదిదేశ"

అను విమానార్చన కల్పానుసారము శ్రీ మహావిష్ణువే లోకానుగ్రహ కాంక్షచే సర్వ వేదసారభూతమగు వైఖానస భగవచ్ఛాస్త్రమును విఖనసుల వారికి ఉపదేశించుటయు, వారి ప్రశిష్యులమైన మనము దాని ననుసరించుటచే పునీతులమగుచున్నాము. శ్రీవైఖానసులు అష్టాదశ శారీరక సంస్కారములచే సంస్కృతులగుచు, శ్రీమన్నారాయణుని మనసార అర్చించుచు "ఆచార్యపీఠము" పై నిలిచి ఆస్తిక మహాజనులెల్లరకు మోక్ష మార్గోపదేష్టలుగ విరాజిల్లుచు సమాజమును సత్సంప్రదాయ పథమున నడిపించుటయే విద్యుక్త ధర్మముగ నెంచికొనినారు.

వేదవేదాంగములచే ప్రతిపాదింపబడిన కర్మలన్నింటికిని ప్రామాణికత్వమును ప్రసాదించినది మన వైఖానస కల్ప సూత్ర మొక్కటియే. మన సూత్రము 18 శారీరక సంస్కారములను ప్రతిపాదించినది. పై 18 సంస్కారములను నాలుగు విధములుగ విభజింపవచ్చును. 1) బీజక్షేత్ర శుద్ధికర సంస్కారములు 2) బ్రాహ్మణత్వాపాదక సంస్కారములు, 3) ఉత్కృష్టతా పాదక సంస్కారములు, 4) క్రియమాణాఘ శాన్త్యుపకారక సంస్కారములు. క్రమ పరిణామ వివృద్ధి పరిణతికై విధింపబడినవే శారీరక సంస్కారములని గ్రహింపనగును.

విఖనస మహర్షి కల్పసూత్రమున "నిషేక సంస్కారము"ను మెట్టమొదటి సంస్కారముగ సూత్రీకరించుచు సూత్ర ఆరంభమున "అథ నిషేకాది సంస్కారాన్ వ్యాఖ్యాస్యామః" అనినాడు. మన కల్ప సూత్రమునందు నిషేకాది శ్మశానాంత సంస్కారము లన్నియు మంత్ర పూర్వకముగ చెప్పబడినవని గ్రహింపనగును. మరియొక విశేషమేమన మనుస్మృతికారుడు తన మనుధర్మశాస్త్రమును ఆచరించదగిన యోగ్యులైనవారి గూర్చి పలుకుచు

"నిషేకాది శ్మశానాంతో మంత్రైర్యస్యోదితో విధిః
తస్యశాస్త్రేఽధి కారోస్మిన్ జ్ఞేయో నాన్యస్య కస్యచిత్"

నిషేకము మొదటి సంస్కారముగ గల సమస్త సంస్కారములు మంత్ర పూతముగ నెవరికి చెప్పబడినవో వారు మాత్రమే యీ మనుధర్మ శాస్త్రమును ఆచరించుటకు యోగ్యులైయున్నారని మనువు సూచించెను. మన సూత్రమొక్కటి మాత్రమే నిషేక సంస్కారమును సూచించినది. మిగిలిన పదిహేడు సూత్రములలోను నిషేక సంస్కార ప్రసంగము అంతగ లేదు. విశేషించి శ్రీసూత్రమని పిలువబడు మన సూత్రము నిషేకమును మొట్టమొదటి సంస్కారముగ చెప్పినది. దీనిచే కేవలము వైఖానసులకు మాత్రమే మనుస్మృతిని ఆచరించు అధికారము కలదని స్పష్టము. మనువుకూడ వైఖానస శాఖీయుడనియే తాత్పర్యము. ఆయనకూడ విఖనస సూత్రానుయాయి యని విదితమగుచున్నది.

నిషేకము మొదలు జాతకర్మ వరకు కల సంస్కారములు బీజక్షేత్ర క్రమ వివృద్ధికరములు. నిషేకము నుండి జాతకర్మాది చౌలాంత సంస్కారములచే సంస్కృతుడైన శిశువు జన్మమాత్ర వైఖానసుడగు చున్నాడు. నిషేకము అష్టాదశ శారీరక సంస్కారములలో మొట్టమొదటిదని మనము గుర్తించితిమి. నిషేకము మొదలు విష్ణుబలి వరకు గలవన్నియు గర్భ గర్భస్థ శిశువులకు జరిపించునట్టివి. శిశువు గర్భస్థుడు కాకముందుగనే జరిపించు సంస్కారము నిషేకము.

నిషేక సంస్కారము చాల సూక్ష్మాతి సూక్ష్మమైన అంశము. గృహస్థ ధర్మమును ఆచరించు వైఖానస దంపతులు సంతానార్థులై నిషేక సంస్కారమును ఆచరింపవలెను. ఈ సంస్కారము కేవలము భార్యాభర్తలివురు వివాహమున చేయదగినది, చేయవలసినది. జీవుల శరీర ధారణకు ముఖ్య ద్రవ్యము తల్లిదండ్రుల శుక్ర

శోణితములు. అట్టి ద్రవ్యములు దోషభూయిష్టములైనచో జన్మించు జీవియు దోషపూరితుడే కాగలడు. దోషదూషితమైన శుక్రశోణితములకు ప్రాయశ్చిత్త మొక్కటియే మార్గము. ఈ లోకమున జన్మించు శరీరధారులకు వారి జన్మకు మూలాధారములైన దోషభూయిష్టమైన తల్లిదండ్రుల శుక్రశోణితములను పవిత్రీకరించుకొనుట అసాధ్యము గదా ! ఈ దేహి తన కర్మమును తాను అనుభవించుటయే తప్ప వేరొండు మార్గము లేదు. ఇట్టి దుస్థితిని విఖనసుడు గ్రహించినాడు. వెనువెంటనే సంస్కార రూపమున పరిష్కారమును సూచించినాడు. దోషదూషితములగు తమ శుక్రశోణితములచే జీవికి జన్మ నిచ్చుటకు పూర్వమే తామిరువురు వానిని మంత్ర పూతముగ పరిశుద్ధములగునట్లు జాగ్రత్తపడి చేసికొనెడి సంస్కారమునే మన ఆచార్యులవారు నిషేకమని విశేషముగ ప్రవచించిరి. ఇట్టి జాగ్రత్తలను ఎవరు వహించవలెను ? అనగ దేహికి జన్మనిచ్చు తలిదండ్రులు మాత్రమే యీ జాగ్రత్తను స్వీకరించవలెను. పుట్టబోవు శిశువునకు యీ నిషేక సంస్కారము అసాధ్యమైనది. అందుచే జననీజనకులే "నిషేక సంస్కారము"ను ఆచరింపవలెను. అందుచే నిది ఉత్తమోత్తమ సంస్కారమైనది. విఖనస మహర్షి దీనిని సమంత్రకముగ నిర్వచించిరి.

నిషేక సంస్కారమును జరుపుకొనవలసిన దంపతులు త్రిరాత్ర బ్రహ్మచర్య వ్రత దీక్ష పూనుదురు. దీని ఆంతర్య మొకింత పరికింతము.

"దర్శనం స్పర్శనం కేళిః ప్రేక్షణం గుహ్యభాషణం
సంకల్పోఽధ్యవసాయశ్చ క్రియా నిర్వృతి రేవచ
ఏతన్మైథున మష్టాంగం ప్రవదన్తి మనీషిణః" అని అష్టాంగకమైన మైథున విశేషములు చెప్పబడినవి. ఈ ఎనిమిదియులేని వ్రతమే 'బ్రహ్మచర్య వ్రతము'. చూపులు, స్పృశించుకొనుట, కేళి సల్పుట, పరస్పర వీక్షణములు, రహస్య సంభాషణము, మనస్సంకల్పము, అధ్యవసాయము, క్రియానిర్వృత్తి అను ఎనిమిది లక్షణములతో కూడిన మైథునమును విడిచి బ్రహ్మయందు చరింటయే బ్రహ్మచర్య వ్రతము. ఈ వ్రత దీక్ష త్రిరాత్రకము. ఈ వ్రతకాలమున ధౌత వస్త్రము ధరించి ఉప్పు కారము లేని హవిస్సు మాత్రమే ఆహారముగా గ్రహించుచు బ్రహ్మచర్యమును పాటింపవలెను.

ఈ విధముగా త్రిరాత్ర బ్రహ్మచర్య వ్రతానుష్ఠానము నిర్వర్తించుకొని చతుర్థ దివస రాత్రమున దంపతులలంకృతులై అగ్నికి పశ్చిమమున ఉపవిష్టులై నవ ప్రాయశ్చిత్త మంత్రములతో హోమము చేయవలెను.

ఆ సమయమున అక్షతయోని యగుటవలన మైథునార్హకాదు గనుక మైథునాష్టాంగములలోనివగు, ఆలింగనము, వధూ ముఖమును చూచుట అను వానితో విరమించుట శ్రీ విఖనసాచార్యులవారి అభిమతమై యున్నది. ఈ చేయు సంస్కార హోమము 'చతుర్థీ హోమము' అని పిలువబడును.

చతుర్థీ హోమానన్తరము అంత హోమమును నిర్వర్తించుకొని 'చర్మణి కచేవా' అనుటచే ధర్మముమీద కాని చాపమీద కాని కూర్చొని 'విసృజామి వ్రత' మని వ్రత విసర్జన చేసికొనవలెను. అనంతరము బంధువులతో భుజించి "భుక్త్వా సచాంధవశ్చాధ వితానాద్యైరలంకృతే గృహే సదీపే ప్రథమం కుర్యాత్సంగమనం స్త్రియాః" అను వచనానుసారము సంగమనమున కవసరమగు అలంకారాదులను సమకూర్చుకొని 'సుప్రజాస్త్వాయ' అను మంత్రముతో వధువును సమీపించి, 'సన్నామ మన' అను మంత్రముతో ఆలింగనము చేసుకొని 'ఇమామనుప్రతే' అను మంత్రముతో వధూ ముఖమును చూడవలెను. చూసినంత మాత్రముననే నిషేక కర్మచేసినట్లగునని చెప్పబడుచున్నది. కాని ఇది కొందరి మతము. కాని సూత్రకారుని మతానుసారము చతుర్థీ హోమానంతరము అన్న 'హోమము నిర్వర్తించుకొని రాత్రియందు వధువును ,ప్రాచ్యాముదీచ్యాం వా తామువవేశ్య' అని తూర్పు లేదా ఉత్తర ముఖముగా కూర్చుండ జేసి 'అభీష్వా వంచశాఖేన' అను మంత్రముతో యోనిని స్పృశింపవలెను. 'సుప్రజాస్త్వాయే' అను మంత్రముతో సమీపించి 'సన్నామమన' అను మంత్రముతో నాలింగనము చేసికొని 'మధు హేన్మత్విదం' అను మంత్రముతో మైథున క్రియ నిర్వర్తింపవలెనని చెప్పబడినది. ఈ విధముగా నిషేకము మంత్ర సమన్వితముగా నిర్వర్తింపవలెననుట కేవలము 'ధర్మ ప్రజా సంపత్యర్థమైన వైవాహిక కృత్యమున 'ధర్వ సంబద్ధమైన ప్రశానకమునక'ని స్పష్టముగా తెలియుచున్నది,

యువవాణి

ఎ. ధన్వంతరి
తెనాలి

మన సమాజం శరవేగంగా మార్పుచెందుతోంది. మన భావాలు చకచకా మారిపోతున్నాయి. సామాజిక అవసరాలు నానాటికి పెరిగిపోతున్నాయి. మన వైఖానసులు కూడ కాలానుగుణంగా తమ తమ జీవన సరళిని మార్చుకుంటున్నారు. గతంలో కేవలం దేవాలయాలలోని అర్చకత్వం మీదనే ఆధారపడి జీవించారు. అధికశాతం కుటుంబాలు దేవాలయ భూములపై వచ్చే అరకొర ఆదాయం మీదే ఆశలు పెంచుకొని ఇంకా కాలం వెళ్ళబుచ్చుతున్నారు తలసరి ఆదాయానికి, జీవన వ్యయానికి రానురాను అంతరం పెరిగిపోతోంది. ఇలాంటి మధ్యతరగతి కుటుంబాల వారు మనలో 95 శాతం కన్పిస్తున్నారు. కాబట్టి మనం బ్రతకటానికి మరో వృత్తిని యెంచుకోవలసిన అవసరం ఆసన్నమైంది.

ఇప్పటికీ కొన్ని కుటుంబాలు దేవాలయ అర్చకత్వానికి స్వస్తిపల్కి మారుతున్న సమాజానికి అనుగుణంగా విద్యారంగంలో ప్రవేశించి విద్యలను నేర్చుకుంటున్నారు. మనవారు కూడ వివిధ రంగాలలో కృషినల్పి విలక్షణమైన ఉద్యోగాలను నిర్వహించటం ముదావహం. సమకాలీన సమాజం పోకడలను పరిశీలిస్తూ తమ తమ పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పించుకోవలసిన నైతిక బాధ్యత నేడు తలిదండ్రులపై వుంది. అది గుర్తించిన వారు యిప్పటికే తమ పిల్లలను వివిధ రంగాలలో నిష్ణాతులను చేస్తున్నారు.

మన శాఖీయుల ఆలోచనా ధోరణిలో మార్పు రావాలి. "నారు పోసిన వాడే నీరు పోస్తాడనుకుంటూ" కూర్చోవటం సమంజసం కాదు. కుటుంబంలోని అందరూ కేవలం దేవాలయ వ్యవస్థ మీదే ఆధారపడటం ప్రస్తుత కాలంలో అంతసమంజసంగా కన్పించటంలేదు. మన కుటుంబంలోని ఒక్కరిని మాత్రమే దేవాలయ విధుల నిర్వహణకు ఎంపిక చేసి మిగిలిన సంతతిని వారి అభిరుచి మేరకు యితర రంగాలలోనికి మళ్ళించటం మంచిది. అప్పుడు ఆర్థికంగా కుటుంబమంతా పరిపుష్టమయ్యే అవకాశం వుంది. కావున యువకులు కూడ సమాజాన్ని నిరంతరం పరిశీలిస్తూ, తమ ఆచార వ్యవహారాలను వీడకుండ జీవనోపాధికై మరోవృత్తిని స్వీకరించటంలో తప్పు లేదు. మన ఆగమ విషయాలను ఆచారవ్యవహారాలను విస్మరించవలసిన అవసరం లేదు. ఉద్యోగం చేస్తున్నంత మాత్రాన మనం మన సంప్రదాయాలను చెడ్డవిగ భావించటం తగదు. సంప్రదాయ వరులను పరిహసించే సంస్కృతిని అలవరచుకోవద్దని మనవి.

ఫోన్ : 471884

శ్రీ సప్తగిరి మెడికల్ & ప్యాన్సీ స్టోర్స్ Cum ఫొటోస్టాట్

'ఆంధ్రజ్యోతి' వద్ద

డోర్ నెం. 39-1-86, బందరురోడ్ : గారపాటి కాంప్లెక్స్

లబ్బీపేట ; విజయవాడ - 520 010

ప్రొప్రైటర్ :

వేదాంతం కుమార వెంకట రామకృష్ణ హరిప్రసాద్ B. Sc. (E)

With best Compliments from :

SAVANI CARRYING CORPORATION

SINGARAJUVARI STREET

VIJAYAWADA - 520 001

BRANCHES ALL OVER INDIA

శ్రీ వైఖానస దివ్య సిద్ధాన్త మహిమ

శ్రీమాన్ దీవి రామకృష్ణమాచార్యులు, బి. ఎ. (ఆనర్స్)
తెనాలి.

పుణ్య భారతావనిని వేదభూమి యని మన పెద్దలు చెప్పుచుండగా మనము వినుచున్నాము. మన భారతీయ సంస్కృతికి మూలాధారమైనట్టివి చతుర్వేదములే. వేదములలో పొందు పర్చబడిన క్రియాకలాపములను గురించి వివరించు గ్రంథరాశి కల్ప సూత్రములందురు. ఇలాంటి సూత్రముల మొత్తము పదునెనిమిది వరకు కలవు. వీనిలో ప్రధానమైనవి శ్రీ వైఖానస, బోధాయన, ఆపస్తంబ, ఆశ్వలాయనము, మున్నగునవి కలవు. ప్రస్తుతము మనము శ్రీ వైఖానస సూత్రమును గురించి విపులంగా పరిశీలించి ఆ సూత్రం యొక్కత్యమును అంచనా చేయుట యుక్తముగా వుండును.

'విఖనస్' అను పదమునకు విశేషముగా మనస్సును లగ్నం చేసి యోచించువారు అనెడి భావము కలదు. శ్రీమన్నారాయణ పరాయణత్వమును గురించి మానవ లోకమునకు చాటి చెప్పిన ఋషులలో శ్రీ విఖనసమునీంద్రులు అగ్రగణ్యులు. వైఖానస కల్ప సూత్రము చాలా ప్రాచీన కాలమునకు చెందినది. ఈ సూత్రకర్తయైన విఖనస మహర్షి మొట్టమొదటి మహర్షిగా వాసికెక్కి యున్నాడు. విఖనస ముని తన కల్ప సూత్రము ద్వారా భూలోక వాసుల సంక్షేమమును పెంపొందించగల విష్ణు ఆరాధనావిధానాన్ని అనుగ్రహించి యున్నారు. ఈమహర్షి ప్రతిపాదించిన పూజా విధానము మహోత్కృష్టమైన సాకార పూజా విధానమై వున్నది.

శ్రీ విఖనసాచార్యుల వారు తన సూత్ర ప్రారంభ భాగములో ఈ దిగువ తెల్పిన విధముగా మానవ లోకము యొక్క శ్రేయస్సును గురించి ప్రస్తావించియున్నారు.

"నారాయణ పరాయణోనిర్ద్వన్ద్వోమునిః
ఇతి సంస్కార విశేషాత్పూర్వా త్పూర్వః
పరోవరీ యా నితి, విజ్ఞాయతే

— అని నారాయణ పరాయణత్వమును గురించి తన ప్రగాఢ విశ్వాసాన్ని ఉగ్గడించి చెప్పి యుండిరి. తన ప్రౌఢ కల్ప సూత్రమునందు, చివరి ప్రకరణంలో 'ధ్యాయన్ నారాయణం యత్రాయచిత్తమభిదధాత్యా సర్వాక్యాత్తత్త త్పసంగె తత్కుర్యత్ ఆపత్సు తద్ధను తద్ధన మిత్యాహ విఖనాః" అని తమ నారాయణ పరమ తత్త్వమును నిరూపణ చేసిరి.

తన శ్రీ వైఖానస కల్ప సూత్రమున మానవులు తమ జీవిత కాలములో పాటించవలసిన అష్టాదశ సంస్కారములను వానికి క్రియావిధానమును కూలంకషముగా వివరించిన తరువాత సప్త పాక యజ్ఞముల గురించిన క్రియా కలాపమును నిర్దిష్టముగా విపులీకరించిరి. ఈ వివరములతో కూడిన భాగమును గృహ్య సూత్రము లందురు. ప్రతి గృహస్తు అనునిత్యం పరమ భక్తి ప్రపత్తులతో శ్రీమన్నారాయణుని విధిగా అర్పించ వలయును- అనునది గృహ్య సూత్రములలోని సారాంశమై యున్నది. వైఖానస సంతతికి చెందిన ప్రతి వ్యక్తి తన గృహములో నిత్యహోమంతోపాటు వైఖానస కల్ప సూత్రంలో వివరించబడినవిధంగా విష్ణువుయొక్క ప్రతిష్ట పూజాదిక విధానము లను పాటించి నిత్యార్చన క్రమబద్ధంగా చేయవలెనని విఖనస ముని శ్రేష్ఠుని ఆదేశమై వున్నది.

శ్రీ విఖనస మునివర్యుల ప్రధాన శిష్యులైన భృగువు, అత్రి, మరీచి, కశ్యపు లను నల్గురు మహర్షులు శ్రీ వైఖానస భగవత్ శాస్త్రమును విపులంగా రచించి తమ నాల్గు లక్షల ప్రమాణ గ్రంథములలో మరీచి మహర్షి ప్రణీతమైన విమానార్చనా కల్ప సూత్రము నందు పొందుపర్చబడిన అర్చనా విధానం చాలా శ్రేష్ఠమైనది. ఆ కారణము వలన ఈ కల్ప సూత్రములో విశదీకరింపబడిన విధానము ప్రకారం కలియుగంలో ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో నిత్య అర్చనాది వైదిక కార్యకలాపములన్నియు అనాది కాలం నుండి నేటి వరకూ శాస్త్రయుక్తంగా నిర్వహింప బడుచున్నవి. మరీచిప్రోక్తమైన విమానర్చన కల్ప సూత్రమునందు దేవాలయ నిర్మాణ పద్ధతులు, భగవంతుని ప్రతిష్ట పూజాది వైదిక విధానములే గాక, ఆ యా విధానములను పాటించుటలో సంభవించ కల కొద్దిపాటి దోషముల నివారణకు కావలసిన ప్రాయశ్చిత్తాదుల వివరణకూడా ఇవ్వబడివున్నది. ఆలయంలో (తిరుమలలో) నిర్వహించబడెడి ప్రతి వైదిక క్రియ కూడా మంత్ర పూర్వకంగా నిర్వహించు విధానమును బట్టి శ్రీ వైఖానస భగవత్ శాస్త్రము యొక్క విశిష్టతను చాటి చెప్పవచ్చును. భగవత్ప్రతిష్ఠకు సంబంధించిన కార్యములను మరీచి మహర్షి దేవయజనముగా అభివర్ణించిరి. శ్రీ విఖనస మహర్షి శిష్యులు నల్గురు కలసి రచించిన భగవచ్ఛాస్త్రమును 'శ్రీమద్వికనస దివ్యసిద్ధాంత'మందురు. విఖనస మహర్షి ప్రేరణవల్ల ఆయనే స్వయంగా రచించిన విఖనసకల్ప సూత్రం మూలాధారంగా శ్రీభృగు మరీచి, అత్రి, కశ్యపులు నల్గురు కలసి రూపకల్పన చేసిన శ్రీ వైఖానస ఆగమ శాస్త్రమునే భగవచ్ఛాస్త్రమనియు ఆ శాస్త్రములో ప్రతిపాదించబడిన సూత్ర సముదాయమును 'శ్రీమద్వికనస దివ్యసిద్ధాంతమని' పండితులచే కొనియాడబడుచున్నది. ఈ సిద్ధాంతమున మానవులు దైవమునకు తమ అద్వితీయ శక్తిని వైఖానస సూత్రము ద్వారా బహిర్గతము చేయగల అవకాశమున్నదని, నిరూపించిన మహనీయుడు శ్రీ విఖనస మహర్షి. యజ్ఞయాగాది క్రతువుల ప్రాముఖ్యము కర్తతోనే అంతరించి పోవును. కాని ఆలయ నిర్మాణము, భగవత్ప్రతిష్ఠ, పూజాది నైకంకర్యములు కర్త గతించిన తరువాత కూడా, శాశ్వతముగా నిల్చిపోవును. ఇందువల్ల కర్తకు తగని ఫలం లభించుటేగాక, రాష్ట్ర జన సామాన్య ప్రజలందరికి ఇహపరసౌఖ్య సంక్షేమము కల్గజేయు అవకాశమున్నదని మరీచి మహర్షి తన విమానార్చన కల్ప సూత్రములో విశిష్టముగా తెలిపియుండిరి. ప్రాపంచిక, మార్గములలో బంధితులైన మానవులందరికి నిరాకారోపాసన ఆచరణ సాధ్యముకాదు. కావున శ్రీ విఖనస కల్ప సూత్రంలో, నిష్కళపరబ్రహ్మను సకళముగను, సాకారముగను, సంకల్పించుకొని పంచమూర్తి విధానముగ పంచాగ్నికలతో ప్రతిష్ఠించుట శ్రేయోదాయకమని తెలియజేయబడినది. పంచ బేరములనునవి, విష్ణు, పురుష, సత్య, అచ్యుత, అనిరుద్ధ యనెడి విష్ణు పంచమూర్తులకు ప్రతిబింబములైవున్నవి. అట్లే పంచాగ్నులనగా, సభ్య, ఆహవనీయ, అన్వాహార్య, గార్హపత్య, ఆవసద్యములని వ్యవహరించబడెడి యజ్ఞగుండములుండును. ఇవికాక శ్రామణకాగ్ని, అనెడి వానప్రస్థాగ్నియూ, పౌండరీకములకు ప్రతీకము వైఖానస శాస్త్రములో పేర్కొనబడిన పంచ బేరములలో ధృవబేరము సర్వ సామాన్యముగా శిలాబేరమై గర్భాలయమున స్థిరముగా ఉండును. ఈ పంచ బేరములలో ధృవమూర్తికి ప్రాతినిధ్యం వహించే మూర్తి కాగా, గ్రామోత్సవములకు ఉత్సవమూర్తులు, అభిషేకము మున్నగు క్రియాకలాపములకు స్నపనమూర్తియు, పూజా కార్యక్రమము పూర్తి ఐన తరువాత ఆలయ దేవతామూర్తులకు భగవన్నివేదిత అన్న ప్రసాదములను బలిగా సమర్పించుటకు బలిబేరము నిర్దేశించబడినది.

శ్రీ వైఖానస ఆగమ సాంప్రదాయానుసారం, జంతుబలికీ అవకాశ మేమాత్రము లేదు. ఆలయనిర్మాణమునకు పూర్వమే యజమాని శ్రీ వైఖానస ఆగమశాస్త్రం క్షుణ్ణంగా తెలిసికొన్న పండితుని ఆచార్యునిగా ఎంచుకొనవలయును. ఆలయ నిర్మాణము పూర్తి అయిన అనంతరం, ఆలయ ప్రతిష్ఠకు సుముహూర్తం నిర్ణయించి, మహా ప్రతిష్ఠకు సంబంధించిన కార్యక్రమమును రూపొందించుకొనవలెను. ఈ కార్యక్రమం ప్రకారం 1] ప్రార్థనా

సూక్తము, 2] ఋత్విగ్వరణం, 3] మృత్సం గ్రహణ, 4] అంకురారోపణ, 5] వాస్తు పూజ, 6] అకల్మష హోమము, 7] అధివాసములు, 8] అక్షిన్మోచన, 9] రత్నన్యాస, 10] బింబిస్థాపన, 11] అష్టాబంధనము, 12] నిత్య హోమములు జరిపి ప్రతిష్ఠాబింబములకు శయనాధివాసం జరుగును. ఆ దరిమిలా హౌత్ర ప్రశంశనము చేసి ఆలయ ప్రతిష్టకు ప్రధాన దేవతనూ, పరివార దేవతలను, మంత్ర పురస్సరముగా ఆహ్వానించెదరు. ప్రతిష్ఠా సుముహూర్తమున ప్రధాన కుంభములో అవాహిత శక్తిని అష్టచత్వారింశత్ [48] కళలతో ధృవబేరమునందు కళావాహన చేసి ప్రాణప్రతిష్ఠ చేసెదరు. ఈ విధమైన ఆగమ సాంప్రదాయ కార్యకలాపమును కుంభవాహన లేక మహా ప్రతిష్టయని వ్యవహరింతురు. ఆ విధముగా ఆవాహిత ధృవబేరము నుండి కౌతుకాది బేరములకు అంశిక ఆవాహన చేయుదురు. మహాప్రతిష్ట జరిగిన మూర్తులకు ప్రతి నిత్యము అర్చనాదికములను కనీనము ప్రాతఃకాలము, సాయంకాలములందు యోగ్యుడైన అర్చకునిచే జరిపించవలెనని వైఖానస ఆగమశాస్త్రము ఆదేశించుచున్నది.

అర్చకుడు భగవంతుని ప్రతినిధిగా భక్తులను ఆశీర్వదించుట :

అర్చనాదిపూజలు సల్పు సందర్భంగా భక్తుల గోత్రనామాలతో సంకల్పించి భగవంతుని ఆరాధించిన తరువాత, భక్తులను భగవంతుడు అనుగ్రహించుటకుగాను, అర్చకుడు భగవంతుని ప్రార్థించి శ్రీయఃపతి ప్రతినిధిగా భక్తులను ఆశీర్వదించును. లోక క్షేమమును కోరి భగవంతుని అర్చకుడు ప్రార్థించును.

దేవాలయములలో భగవదారాధన పూర్తికాగానే అను నిత్యము లోక క్షేమమును గోరి అర్చకుడు భగవంతుని ప్రార్థించుట ఆలయార్చనలో గల ప్రత్యేకాంశమై వున్నది. శ్రీమద్వైఖానస ఆగమ శాస్త్రమునందు పరమాత్మ కోపనిషత్ అత్యంత ప్రాముఖ్యము కలదై వున్నది. శ్రీ శ్రీనివాస దీక్షితులు అను వైఖానస భగవత్‌శాస్త్ర కోవిదుడు బ్రహ్మ సూత్రమునకు 'శ్రీలక్ష్మీ విశిష్టాద్వైత భాష్యమును రమ్యాతి రమ్యముగా వివరించుటయేగాక, పార మిత్యాకోపనిషత్ భాష్యము కూడా సాధికారికంగా రచించిరి.

శ్రీవైఖానస దివ్య సిద్ధాంతము ప్రధానంగా శ్రీమద్వైఖనస ప్రణీతమైన శ్రీవైఖానస భగవచ్ఛాస్త్రమునందు గుప్తముగా యిమిడి వున్నది. ఇక్కడ కల్ప సూత్రకారుడు శ్రీ విఖనస మునీంద్రులైనా, ఆ మునిశ్రేష్టుని ప్రేరేపించినవాడు ప్రధానంగా సాక్షాత్తు శ్రీ మహావిష్ణువుయై ఉన్నందుననూ, కల్పసూత్రమును విష్ణు ముఖతః నేర్చుకొన్న వాడు విష్ణాంశ సంభూతుడైన శ్రీమద్వికనస ఋషి ఐనందుననూ, శ్రీవైఖానస భగవత్‌చ్ఛాస్త్రమునకు శ్రీమద్వికనస దివ్య సిద్ధాంతమను పేరు సార్థకమగుచున్నది.

ఈ శాస్త్రములో విష్ణువుయొక్క ఆధిపత్యమును గురించి వివరించుచూ ప్రపత్తికి ప్రధానంగా శ్రీ లక్ష్మీదేవి అనుగ్రహ కటాక్షములు సర్వదా అభిలషణీయమను భావము ఈ సూత్రములో అంతర్భాగముగా వున్న కారణము చేత ఈ శాస్త్రమును శ్రీ లక్ష్మీ విశిష్టాద్వైత మందురు. అదియునుగాక శ్రీమన్నారాయణుని సాయుజ్యమును పొంద గలందులకుగాను శ్రీ లక్ష్మీదేవిని ప్రార్థించుట చాల ముఖ్యమని 'ఈ శాస్త్రములో' వివరించుటచేత దీనిని 'శ్రీలక్ష్మీ విశిష్టాద్వైత' మనుట కడు సమంజసమే గదా.

శ్రీ విఖనస మునీంద్రులవారి మానసిక పుత్రులైన శ్రీ భృగువు, మరీచి, అత్రి, కశ్యపులు వేద ప్రమాణంగా భగవచ్ఛాస్త్రమును మానవ లోకమునకు ప్రసాదించిరి. "శ్రీ వైఖానస భగవత్‌చ్ఛాస్త్రము" మానవులకు ఆత్మోద్ధరణతో పాటు లోక క్షేమమును, సృష్టిలోని సమస్త ప్రాణికోటి సముద్ధరణకు శ్రీ విఖనస మహర్షిచే అనుగ్రహింపబడినది.

Best Compliments from :

SRI AUROBINDO IDEAL PUBLIC SCHOOL

NEAR KANITI BUS STOP

UKKUNAGARAM

VISAKHAPATNAM-530032

S. GOPALA REDDY

DIRECTOR

శ్రీ వైఖానస సంఘములన్నియూ ఒక సంస్థగా రూపొందాలి

టి. రామాచార్యులు, తెనాలి.
ఉపాధ్యక్షులు.
శ్రీ వైఖానస దివ్యసిద్ధాంత వివర్ధిని సభ [రిజిష్టర్డు]
కేంద్రం : తిరుమల

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతము అనేక జిల్లాలలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలలో శ్రీవైఖానస సంఘములు ఏర్పడి, వైఖానసుల అభ్యున్నతి కొరకు పలు రంగాలలో వివిధ విధముల అహర్నిశలు అవిరళకృషి సల్పు చున్నవి. ప్రధానంగా హైదరాబాద్, తూర్పు గోదావరి, కృష్ణా, పశ్చిమ గోదావరి, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు మొదలగు జిల్లాలలో శ్రీ వైఖానస మహామండలి, శ్రీ వైఖానస పరిషత్, శ్రీ వైఖానస సంఘం, శ్రీ వైఖానస ఎడ్యుకేషనల్ సొసైటీ, శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధిని సభ, శ్రీ వైఖానస యూత్ ఫోరమ్, ఆదిగాగల నామములతో నిర్వహింపబడుచున్నవి.

1995 వ సంవత్సరము డిశెంబరు 8, 9, 10 తేదీలలో మద్రాసు మహానగరమునందు, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ రాష్ట్రములలోని వైఖానసులను ఆహ్వానించి, "శ్రీ వైఖానస అర్చక సమూహ" అను పేరుతో వైభవోపేతముగా, సమావేశములను నిర్వహించుట ఎంతయో ముదావహము. ఈ సమావేశములు తమిళనాడు దేవదాయ శాఖ మంత్రివర్యులు, కమీషనర్, మొదలగు ప్రముఖులేగాక, పలువురు ప్రఖ్యాత పండితుల ప్రసంగములతో విజయవంతముగా నిర్వహింపబడినది.

ఉత్తర భారతావనిలో కూడా, వివిధ రాష్ట్రములలోని అనేక ఆలయములలో శ్రీ వైఖానసులు అర్చక స్వాములుగా తమ విధులను ఉత్తమ స్థాయిలో నిర్వహించుటయేగాక, అంతర్జాతీయ స్థాయిలో అమెరికా, ఆస్ట్రేలియా మారిషస్, మలేషియా మొదలగు పలు విదేశములలో కూడా, వైఖానసులు ఆలయముల అర్చక స్వాములుగా వెళ్ళి, వుండి, భారతీయ సంస్కృతి పరంపరలను ఆధారంగా, హిందుత్వ విధానము ప్రచారము కావింపబడుట ముదావహము.

చునదేశములోని, యు.పి., రాష్ట్రంనందు అయోధ్యా నగర సమీపంలో గల పరమపవిత్ర పుణ్యక్షేత్రమైన "నైమిశారణ్యంలో" అర్చావతార రూపుడగు ఆదినారాయణుని అర్చించు శ్రీ వైఖానస ఆగమ విధానమును, మహర్షులకు ప్రబోధించిన శ్రీ విఖనస మహర్షి ఆలయము, అలానే అచట గల గోమతినది తీరంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయము కీ.శే. శ్రీమాన్ పండిత పరాశరం వెంకట్రామాచార్యుల వారి (విజయవాడ) ఆధ్వర్యములో రూపొందినది. కానీ, ఆ ఆలయములను ఇంకనూ, సర్వాంగసుందరంగా తీర్చి దిద్దవలసియున్నది.

అలానే, విశ్వవిఖ్యాత పుణ్యక్షేత్రమైన తిరుమలగిరిపై శ్రీ వైఖానస దివ్యసిద్ధాంత వివర్ధిని సభవారి ఆధ్వర్యమున కీ.శే. 'వైయాకరణ పంచానన', భారత రాష్ట్రపతి బహుమతి గ్రహీత శ్రీమాన్ రాంపిచర్ల పార్థసారది భట్టాచార్యుల వారి నిరంతరకృషితో శ్రీ వైఖానస ఆశ్రమము నిర్మింపబడినది. కాని ఇటీవల ఆశ్రమము టి. టి. డి. వారు స్వాధీనం చేసుకొనిన పిదప మరల ఈ యస్.వి.డి.యస్.వి. సభ కార్యదర్శి శ్రీమాన్ దీవి విఖనసాచార్యుల వారి అమూల్యమైనటువంటి కృషితో నూతనముగా, సర్వాంగసుందరమైన ఆశ్రమము నిర్మింపబడి, ఎత్తైన ఏడుకొండల మీదనున్న ఆ ఏడుకొండలవాని సన్నిధికి, విచ్చేయుచున్న శ్రీ వైఖానస సంఘీయులెల్లరకు ఆశ్రయమిచ్చుచున్నది. ఇలానే దిగువ తిరుపతిలో కూడా మరొక ఆశ్రమం నిర్మింపవలెననే ఆలోచన కూడా కలదు.

ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరమైన హైదరాబాద్‌లో కూడా ఇలానే శ్రీ వైఖానసుల వసతి సౌకర్యముల కొరకు ఒక భవన నిర్మాణం గావించుటకు శ్రీ వైఖానస మహామండలి వారిచే కృషి సల్పబడుచున్నది.

గుంటూరు జిల్లా, మంగళాద్రి క్షేత్రంలో కూడా శ్రీ వైఖానస సంఘవారిచే ఒక వైఖానస ఆశ్రమం నిర్మింపబడి, వైఖానస శాఖీయులెల్లరకు ఎంతగానో వుపయోగపడుతున్నది.అలానే, పొన్నూరు పట్టణంలో కూడా శ్రీ వైఖానస సంక్షేమ సమితి పేరుతో వైఖానస సంఘీయుల సంక్షేమం కొరకు తీవ్రంగా కృషి సల్పబడుచున్నది.

ముఖ్యముగా తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం కేంద్రముగా ఆంధ్రప్రదేశ్ వైఖానస ఎడ్యుకేషనల్ సొసైటి ఏర్పడి, శ్రీ వైఖానస పేద విద్యార్థులకు వివిధ విధముల సహకారములందించుచుండుట, ఆనందదాయకము.

కృష్ణాజిల్లా, విజయవాడ కేంద్రముగా శ్రీ వైఖానస యూత్ ఫోరం ఏర్పడి, శ్రీ వైఖానస ఆగమ పండితులనేగాక, వివిధ రంగములలో కృషిచేయుచున్న, వైఖానస సంఘీయులను కూడా సన్మానించుచూ, పేద వైఖానస విద్యార్థుల పురోభివృద్ధికి కృషి సల్పుటయేగాక, సామూహిక ఉపనయనాది, పవిత్రీ కార్యక్రమములు నిర్వహించుచూ, పలు విధముల వైఖానసుల పురోభివృద్ధికి నిరంతరము కృషి సల్పుచుండుట ఎంతో శ్లాఘనీయము.

ప్రకాశం జిల్లా వైఖానస ఎంప్లాయిస్ మరియు ప్రొఫెషనల్స్ అసోసియేషన్ పేరుతో ఒంగోలు కేంద్రముగా, శ్రీ వైఖానస సోదరుల అభ్యున్నతికి అవిరళ కృషి చేయుచున్నారు.

సుమారు 6 దశాబ్దాల పూర్వము "శ్రీ వైఖానస భగవచ్ఛాస్త్ర గ్రంథమాలను" గుంటూరు జిల్లా నల్లూరు నందు స్థాపించి, వారు శ్రీ వైఖానస ఆగమమునకు సంబంధించిన పలు గ్రంథములు ప్రచురించుచుండుట, ఎంతయో ముదావహము.

అదియునూ గాక, రాష్ట్రం నలుమూలల ప్రతి వత్సరం శ్రావణ పూర్ణిమనాడు శ్రీ విఖనసాచార్యులు వారి వర్షవర్ధనోత్సవములు వైభవోపేతంగా నిర్వహింపబడుచున్నవి. ఇలా ఎన్నెన్నో వైఖానస సంస్థలు ఆంధ్ర ప్రదేశ్‌లో పలు విధముల వైఖానసుల శ్రేయస్సు కొరకు నిరంతరము కృషి చేయుచున్నవి.

కావున రాష్ట్రంలో వివిధ నామధేయములతో వున్న వైఖానస సంఘములన్నియూ, కలిసి రాష్ట్ర స్థాయిలో ఒకే సంస్థగా రూపొంది, వైఖానస శాఖీయుల శ్రేయస్సు కొరకు అభ్యున్నతికి, అభ్యుదయానికి, నిరంతరం కృషి సల్పవలసిన ఆవశ్యకత ఎంతైన కలదు.

With Best Compliments from :

Dr. N. S. RANGA M.B.B.S.

Dr. N. RADHA DEVI M.B.B.S., D.G.O.

VENKATARAMANA NURSING HOME

Phone : 83775

SANTHANUTHALAPADU

PRAKASAM Dt.

Facilities available :

Clinical Laboratary, Foetal Moniter,

Aumbulance, Cryotherapy & Physiotherapy.

ఓం సాయిరాం

వైఖానసము - వానప్రస్థము

డాక్టర్ వి. రామకృష్ణమాచార్యులు
విజయవాడ

శ్రీ మహావిష్ణువు యొక్క మానసపుత్రుడైన శ్రీవిఖనస మహర్షి చెప్పినదే, వైఖానస సూత్రము. ఒకే రాశిగా నున్న వేదరాశికి "వైఖానసి, యజస్సు, ఏకాయని" మన మహర్షులచే వ్యవహరించబడినది. దీనిని బట్టి చూడగా ఆదికాలమునుండి వైఖానసము కలదని స్పష్టమగుచున్నది.

మనము "ఔఖేయస సూత్రః యజుశ్శాఖ అధ్యాయీ" అని ప్రవరలో చెప్పుకొనుచున్నాము. 'ఔఖేయ సూత్రం' అంటే ఉఖాగ్నితో సంస్కారములను ఆచరించువారు వైఖానసులు. ఇది వైఖానసుల యొక్క విశిష్టతకు తార్కాణ మగుచున్నది. **ఉఖాగ్ని అనగా :** ప్రాతఃకాలపు ఎండ పడుచున్న పుట్టమన్ను, ఊక, గండ్ర ఇసుక, పెంకుల చూర్ణము, మేక వెంట్రుకలు కలిపి, పలాశకషాయముతో నూరి ముద్ద చేసి దానితో 14 అంగుళాల చదరము, 8 అంగుళముల ఎత్తుగల ఒకపాత్రను తయారు చేయవలెను. ఆ పాత్రను ఎండబెట్టి దానిలో నేతిలో ముంచిన ఎండిన ఆవు పిడకలను వేసి ఆ పాత్రను ఆవహనీయ అగ్నిపై వుంచి వేడి చేయుచూ లోపల వున్న పిడక కాలి ఎర్రని నిప్పువలె అయిన తరువాత దాని మీద ముంజ దర్భను వేసి అగ్నిని ఉత్తపనము చేసి, ఆ అగ్నితో అగ్న్యాధేయ యజ్ఞమును చేయవలెను. ఈ ప్రక్రియను శిశువు జన్మించినపుడు చేయవలెను. ఇదే అగ్నిని, ఆ శిశువుకు జాతకర్మ నుంచి శ్మశానాంతము వరకు జరుగు సంస్కారములన్నిటికి ఉపయోగించవలసి వుంటుంది. దీనినే ఉఖాగ్ని అని చెప్పుదురు. ఇంతటి ప్రశస్తమైన విధానము ఇతర సూత్రకారులు చెప్పకపోవుటచేత వారి కంటే మన వైఖానసమే, శ్రేష్ఠమైనది, ప్రధానమైనది అని వక్కాణించ వచ్చును.

వానప్రస్థము

జాతకునకు నాలుగు ఆశ్రమములు నిర్ణయింపబడినవి. అవి బ్రహ్మచర్యము, గృహస్థాశ్రమము, వాన ప్రస్థాశ్రమము, సన్యాసాశ్రమము అని. ఈ నాలుగు ఆశ్రమములలో గృహస్థాశ్రమ ధర్మములన్నిటిని సక్రమముగా నిర్వహించిన తరువాత భార్యాభర్తలిరువురుకాని, భర్త ఒక్కరేకాని ఆచరించతగినది వానప్రస్థము. అనగా గృహమును విడచి,వనము అనగా అడవులయందు, ఆశ్రమమును నిర్మించుకొని జనపథములకుదూరముగా ఉండి దైవమును గురించి జపము, తపము, హోమములు ఆచరించుట వానప్రస్థమనబడుతుంది. ఈ వానప్రస్థాశ్రమ స్వీకారము నందు శ్రామణికాగ్ని ప్రధానముగా కావలసి వున్నది. ఇదియే వైఖానస విశిష్టతకు మూలకారణమైనది. ఈ శ్రామణకాగ్నిని మరి ఏ ఇతర ఋషులు గాని, కల్పసూత్రములు కాని చెప్పలేదు. వారి వారి సూత్రములలో కూడా వైఖానస కల్ప సూత్రములో చెప్పిన శ్రామణకాగ్నితో వానప్రస్థమును స్వీకరించమనియే చెప్పి వున్నందున అన్ని కల్ప సూత్రముల కంటే మన వైఖానస కల్పసూత్రమునకు విశిష్టత ఏర్పడినది.

శ్రామణకాగ్ని

గృహస్థాశ్రమములో నున్నప్పుడు గార్హపత్యంలో వున్న అగ్నిహోత్రమునునిత్యము ప్రాతః సాయం కాలములయందు ఔపాసనాగ్ని యందు వుంచి నిత్యహోమము చేయవలెను. అన్వాహార్యాగ్ని లేక దక్షిణాగ్ని యందు ఇష్టి కాలములయందు అనగా శుక్ల, బహుళ పాడ్యమిలయందు హోమము చేయవలెను. ఈ మూడిటియందు గృహస్థాశ్రమము నందు వున్నంత కాలము చేయవలెను గృహస్థాశ్రమము నుంచి వానప్రస్థాశ్రమమును స్వీకరించు సందర్భముగా గృహస్థు పై చెప్పిన మూడు అగ్ని హోత్రములను ఆరణీయందు ఆరోపించి దాని నుండి

మదించి శ్రౌతాగ్నిని ప్రతిష్టించి దాని యందు వానప్రస్థుడు శ్రౌతాగ్నిక హోమమును నిత్యము చేయుచుండవలెను. ఇది వైఖానసము యొక్క విశిష్టతను చెప్పుచున్నది.

వానప్రస్థాశ్రమ స్వీకారము 1. సపత్నీకము 2. అపత్నీకము అనిరెండు విధములుగా వున్నది. అందులో సపత్నీకులు 4 విధములు. అవి 1. ఔదుంబరము, 2. వైరించము 3. వాలఖిల్యము 4. ఫేనము అని. అపత్నీకులు బహు విధములు.

1. **ఔదుంబరము అనగా :** పీరు అరణ్యమందే నివాసముండి వార్షికముగా నుండు ఔషధులు, అనగా నాగలితో దున్ని పండించబడిన ధాన్యములను, శాక మూలము, దుంపలు మొదలగువానిని మాత్రమే భుజించవలెను. లవణము, ఇంగువ, కారము, వెల్లుల్లి, తేనె, మత్స్య మాంసములు, దుర్గంధముగా నున్న అన్నము, ధాన్యాప్లము, వీనిని విసర్జించవలెను.

దేవతలను, ఋషులను, పితరులను మనుషులను, వారివారికి తగిన విధముగా పూజాది మర్యాదలను చేయుచూ శ్రౌతాగ్నియందు రెండు పూటలా హోమమును చేయుచూ విష్ణుమూర్తిని మోక్షము ప్రసాదించవలసి నదిగా కోరుచూ తపస్సు ఆచరించుచుండవలెను.

2. **వైరించులు :** నిదురనుండి లేచినప్పుడు ఏ దిక్కును చూచునో ఆ దిక్కు నందు మాత్రమే ఆ రోజుకు ఆహారమును సంపాదించుకొనవలెను గాని మరొక దిక్కునకు వెళ్ళరాదు. వీరు ప్రేంఖణము, యవలు, శ్యామాకము, నీవారధాన్యములు మాత్రమే తీసుకోవలెను. అతిథి అభ్యాగతులను ఆదరించవలెను. శ్రౌతాగ్ని జపము, తపము, వైవారివలెనే ఆచరించవలెను.

3. **వాలఖిల్యులు :** వీరు జటలు ధరింతురు అనగా తల వెంట్రుకలకు మ్రుచెట్టు పాలు రాసుకొందురు. నార వస్త్రములు ధరించుదురు, ఉంఛవృత్తితో ఆహారధాన్యములు సంపాదించు కొనవలెను. కార్తీక పౌర్ణమి నాడు పూర్వ సంపాదిత ఆహారమును విసర్జించవలెను. అతిథి, అభ్యాగతులను ఆదరించవలెను. జప, తప, హోమములను రెండుపూటలా చేయవలెను. వీరు సూర్యభగవానుని మాత్రమే ధ్యానించవలెను. మోక్షమును మాత్రమే కోరుకొనవలెను.

4. **ఫేనకులు :** అధర్మాదులను ఆచరించకుండుట, పరమాత్మ యందే ధ్యానముతో తన్మయత్వమును పొందుట, ప్రాణాయామాదులచే యోగము చేయుట, ఆకలి దప్పులను నిరోధించుట, చెట్లనుండి రాలినఆకులను మాత్రమే ఆహారముగా తీసుకొనుచూ చాంద్రాయణ వ్రతము ఆచరించుట చేయవలెను. నేలమీద మాత్రమే పరుండవలెను. మోక్షము కోరుచూ నారాయణ పూజ చేయవలెను. జపము, తపము, శ్రౌతాగ్నిక హోమములను రెండు పూటలా చేయవలెను.

అపత్నిక వాన ప్రస్థము బహు విధములుగా నున్నారు. అందు : 1) కాలనియమానుసారము భుజించువారు, 2) అరిషడ్వర్గమును జయించి యాత్రగడుపు వారు, 3) రోటియందు మాత్రమే దంచబడినవాటిని భుజించువారు, 4) అయాచిత ఆహారమును భుజించువారు, 5) ఆహారమును దంచకుండా నమలి మ్రింగువారు, 6) ఉంఛవృత్తి యందు వుండువారు, 7) ఆహార సంపాదన యందు పావురాయివలె సంపాదించుకొనువారు, 8) లేళ్ళవలె సంచరించి ఆహారమును సంపాదించుకొనువారు, 9) ధాన్యములను, ఫలములను, దుంపలను కూడా, చేతితోనే నలిపి భుజించువారు, 10) పర్వతములయందు లభించు ఫలములను మాత్రమే భుజించువారు, 11) ఎండిన ఆకులు, దుంపలను మాత్రమే భుజించువారు, 12) మోదేడు ఆకులను మాత్రమే భుజించువారు, 13) పుష్పములను మాత్రమే భుజించువారు, 14) చెట్టున పండిన ఆకులను భుజించువారు, 15) కాలనియమము లేక ఆహారము లభించినప్పుడు మాత్రమే భుజించువారు, 16) రోజునకు ఒకసారి మాత్రమే జపతపములను చేయువారు, 17) రోజునకు 4 సార్లు జపతపములను చేయువారు, 18) ముండ్లపై పరుండువారు 19) వీరాసనమున మాత్రమే నిదురించువారు, 20) పంచాగ్నుల మధ్య పరుండువారు, 21) పొగనుమాత్రమే ఆహారముగా భుజించువారు, 22) రాతిపైన మాత్రమే పరుండువారు, 23) అసలు నిదురించనివారు.

నైమిశం

అ॥ యోగానంద సరసింహాచార్య
కార్యదర్శి, శ్రీ వైఖానస సమాజం
విజయవాడ - 3

అదొక బృహదరణ్యం !

అది భువిలో బ్రహ్మాది దేవతలకు విహరణ స్థలం. తపోనిష్ఠా గరిష్ఠులగు మహర్షులకు నిలయము. అధ్యాత్మ విద్యావిశారదులకు ఆలవాలము. ఆర్ష ధర్మాభిరతులకు ఆవాస స్థానము. సనాతన కర్మాభిలాషులకు కాంక్షాచి భక్తి జ్ఞానామృత ధారలను మానవులకు పంచిన పుణ్యభూమి. ప్రశాంతతకు చిహ్నము. పవిత్రతకు ప్రత్యక్షోదాహరణం.

ఆ అరణ్యం పేరే "నైమిశారణ్యం"

భారతీయ సమస్త వేద, ఆగమ ఆవిర్భావ కేంద్రమది. యజ్ఞ పురుషుడైన శ్రీమన్నారాయణుని సంప్రీతుని కావించిన యజ్ఞభూమి. వ్యాసమహర్షి ముఖతః అష్టాదశ పురాణములు ప్రభవించిన చోటు అది. సూత మహర్షి శౌనకాదులకు సమస్త ధర్మ సందేహములను నివృత్తి చేసిన స్థలమది. మహర్షులు ఉచ్ఛరించిన వేదమంత్రోపనిషత్స్వరములు ప్రతిధ్వనించిన ప్రదేశమది.

యజ్ఞకుండములలో నుండి పొంగి పొరలిన హవిస్సుల నందుకొనిన దేవతలు తిలకించి, పులకించి శ్రద్ధను, ప్రజ్ఞను, మేధస్సును, యశస్సును హవ్యవాహనుని ద్వారా మహర్షులకు, మానవులకు అందించిన వైదిక వేదికయే

మన నైమిశారణ్యం !

భారతీయ చిరంతన వేదపురాణాగమ సంస్కృతీ సంప్రదాయాలకు సమస్త సారస్వతానికి మన నైమిశారణ్యమే పుట్టిల్లు.

ఇన్ని మాటలెందుకు

అచటి

నేల పవిత్రం, గాలి పవిత్రం, నీరు పవిత్రం, సర్వం పవిత్రం.

అందుచే

కలియుగమున అర్చావతారమూర్తి రూపుడగు శ్రీమన్నారాయణుడు దివినుండి భువికి విచ్చేసి కాలుమోపిన ప్రదేశమిదియే. ఆయనను అర్చించుటకై శ్రీమన్నారాయణ మనస్సంకల్ప సంజాతుడు, విష్ణుపూజా విశారదుడునగు విఖనో ముసీంద్రుడు కూడ భూలోకమున మొదటిగ అడుగిడినది యీ నైమిశారణ్యమునసే !

విఖనస మహర్షి భృగ్వత్రి, కశ్యప మరీచ్యాది శిష్యబృందమునకు విష్వక్సేనా విధిని సార్థకోటి ప్రమాణ పూర్వకముగ ప్రబోధించిన ప్రదేశమిదియే.

స్వయం సంపూర్ణము, అన్య సూత్రానపేక్షితము సర్వ సమగ్రమునగు, మన

"శ్రీ వైఖానస కల్పసూత్రము"

ప్రభవించిన పరమపావన పుణ్యక్షేత్రమిదియే.

అట్టి మహామహిమోపేతమగు "నైమిశారణ్యము"ను మనము సర్వదా, సర్వధా సంస్మరింపగల్గుట మన పురాకృత సుకృత విశేష పుణ్యఫలము.

పునీతమగు అట్టి పరమ వైదిక పేదికయగు నైమిశారణ్యమునందు కలియుగ భగవానుడు, శ్రీ వైఖాన సాగమ అర్చనాభిలాషియగు

శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయమును

సమస్త వైఖాన సాగమ సంప్రదాయ నిర్దేశయునగు శ్రీ విఖనసాచార్యుల వారి దేవాలయమును నిర్మింప వలెనని విజయవాడ వాస్తవ్యులు కీ॥ శే॥ పండిత పరాశరం వేంకట రామాచార్యులుగారు సంకల్పించిరి. తదాది ఎన్నియో కష్టనష్టములకోర్చి 1987 ఫిబ్రవరిలో "శ్రీ దోంగ్రే మహరాజ్" గారిచే ఆలయ నిర్మాణమునకు శంకు స్థాపన చేయించిరి. ఆలయ నిర్మాణ వ్యవహారములను పర్యవేక్షించుటకు

శ్రీ వైఖానస సమాజం-విజయవాడ అను సంస్థను ఏర్పరచి రిజిస్టరు చేయించినాము.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని సీతాపూర్ జిల్లాలో లక్నో-హరిద్వార్ రైలు మార్గంలోని బారామల్లా జంక్షన్ నుండి సీతాపూర్ పోవు మార్గంలో గోమతి తీరంలో 220 చ॥ మైళ్ళ విస్తీర్ణంలో వున్న నైమిశారణ్యంలో వదాన్యుల సహకారంతో "బాలాజీ దేవాలయాన్ని" అత్యంత సుందరంగా నిర్మించటం జరిగింది. 1996 మే మాసాంతంలో విగ్రహ ప్రతిష్ఠ జరుగనున్నది. టి. టి. డి. దేవస్థానం వారి శిల్పశాలలో విగ్రహాలు రూపు దిద్దుకుంటున్నాయి. ప్రతిష్ఠా మహోత్సవానికి చకచకా సన్నాహాలు సాగిపోతున్నాయి. అష్టోత్తర శతహోమ కుండాత్మక విష్ణుయాగం జరుగనున్నది. యాగ ప్రతిష్ఠా కార్యక్రమాలకు అందరూ ఆహ్వానితులే.

వైఖానసులమైన మనం తప్పక దర్శించవలసిన క్షేత్రం నైమిశారణ్యం. స్వహస్త పరహస్తములతో యాగ ద్రవ్యాదులను, సంభారాలను ఇతోధికంగా అందించవచ్చు. వివరాలకు కార్యదర్శిని క్రింద చిరునామాలో సంప్రదించవచ్చు.

అగ్నిహోత్రం యోగానంద నరసింహాచార్య
24-28/6-15, లక్ష్మణరావు వీధి,
దుర్గాపురం, విజయవాడ-520 003

శుభాకాంక్షలతో

ఫోన్ : 81-369

ఆశ్రిత హెల్త్‌కేర్ సెంటర్

దెందులూరు

Dr. S. నరసింహాచార్యులు - S. నాగేంద్రరావు

Dr. S. N. V. రాజకుమార్

B. A. M. S., M D. (A. M.)

(Near) ఏలూరు

పశ్చిమ గోదావరిజిల్లా - 534532

వైఖానస ఆగమశాస్త్రము

ఖండవిల్లి హనుమచ్ఛాస్త్రీచార్యులు
వైదుష్య పత్రిక 'ఉత్తర భాగం' (T.T.D.)
భాషా ప్రవీణ
కాకినాడ

సృష్టి :

సకల మంగళగుణ పరిపూర్ణుడు, కరుణా సముద్రుడు నగు శ్రీమన్నారాయణుడు, తన నాభీ కమలము నుండి, చతుర్ముఖ బ్రహ్మను సృష్టించెను. తరువాత పంచ భూతాలు సృష్టించబడ్డాయి. చతుర్ముఖ బ్రహ్మచే, క్రమంగా ఎనుబది నాల్గు లక్షల రకాల ప్రాణికోటి సృష్టించఁబడింది. ఇన్ని ప్రాణులలోను మానవ జన్మ మిక్కిలి గొప్పది - ఇట్టి మానవకోటి భగవదారాధన ద్వారా - భగవదానందాన్ని పొంది, తరించాలనే కోరికతో శ్రీమన్నారాయణుడు - వీరికి - భగవదారాధనా పద్ధతిని తెల్పే, యోగ్యుణ్ణి సృష్టించమని, చతుర్ముఖ బ్రహ్మకు చెప్పాడు.

విఖన సోత్పత్తి :

నారాయణుని ఆజ్ఞ ప్రకారం బ్రహ్మ, వేద వేద్యుఁడైన - ఆ నారాయణుని ఆరాధించుటకు

"వేదైశ్చ సర్వైరహమేవ వేద్యః" (భగవద్గీత)

తగినవానిని సృష్టించఁదలచి - వేదరాశిని, విశేషంగా తరచి, తరచి, ఆలోచించి ప్రయత్నించాఁడు.

అప్పుడు ఏక శిరస్కుఁడు, చతుర్భుజుడు, జడలు, కాషాయ వస్త్రములు దండమును ధరించినవాడు, శంఖచక్రధారి, హార, కిరీట, కుండలాలతో ప్రకాశించేవాఁడు, దివ్య తేజస్సంపన్నుఁడైన ఒకమని ఆవిర్భవించాడు.

వేదరాశిని త్రవ్వి, త్రవ్వి ఆలోచించి-ప్రయత్నిస్తే-ఆవిర్భవించాడు కనుక-అతఁడికి విఖనసుఁడని పేరు పెట్టాఁడు.

అంతేకాక-వ్యాస భగవానుఁడు వేదరాశిని, నాల్గు వేదాలుగా విభజించడానికి పూర్వం-ఉన్న సమష్టి వేద రాశిని "వైఖానసీ శాఖ"-అని అనేవారు. అట్టి వేదరాశి నుండి తరచగా ఆవిర్భవించాడు-కాన వైఖానసుఁడు

"వేదానాం, వ్యసనాత్పూర్వం,
ప్రాగ్రూపం, మిశితంతు, యత్,
తాంతు, వైఖానసీం, శాఖాం,
ఇతి వేదవిదో విదుః.

ఈ విధంగా ఆవిర్భవించిన విఖనోముని-శ్రీమన్నారాయణునితో, భగవాన్ ! నన్ను ఎందుకు సృష్టిం చారు ? నేను ఏంచెయ్యాలి ? అని అడిగాడు.

విఖనసుఁడు విష్ణుపూజ చేయుటకై ఆజ్ఞాపింపఁబడుట

భగవానువాచ :

భార్గవే— "విఖనస్త్వం మహాయోగిన్
లోక సంరక్షణాయవై,

శ్రుత్యుక్తైవ-మార్గేణ
మత్పూజాం కురు, సాదరాత్"

అప్పుడు నారాయణుడు విఖనో మునీంద్రులతో నాయనా ! నువ్వులోక సంరక్షణార్థం ! వేదంలో చెప్పబడిన మార్గాన్ని అనుసరించి నా పూజను చేయుము. అని చెప్పి, స్వయంగా వేద వేదాంగాదులను ఉపదేశించాడు.

విఖనో మునీంద్రుల అవతారకాలము

పవిత్రమైన నైమిశారణ్యంలో స్వాయంభువమన్వంతర కాలంలో, యుగాదిలో శుక్లనామ సంవత్సర శ్రావణ శుద్ధ పూర్ణిమా సోమవారంనాడు శ్రవణ నక్షత్రంలో-సింహలగ్నంలో విఖనోముని అవతరించాడు.

"స్వాయంభువ మనోఃకాలే
యుగాదౌ శుక్లవత్సరే,
శ్రవణే, శ్రావణే, శుక్ల
పూర్ణిమా ఇందు వాసరే
సింహలగ్నేచ, సంప్రాప్తే,
విఖనాఃప్రావ నైమిశమ్"

ఆగమశాస్త్ర రచన :

ఆ విఖనోముని శ్రీమన్నారాయణుని గూర్చి, చిరకాలం తపస్సుచేశాడు. ఆ ప్రభావంచేత, శ్రీమన్నారాయణునిచే చెప్పబడినది, వేదమంత్రాలతో కూడినది.ఐన-ఆగమశాస్త్రాన్ని-యోగదృష్టితో చూచాడు.

"పశ్చాదపశ్య ద్విష్ణుక్త, మాగమం విస్తరాత్తదా,
సక్రితంచ, స సూత్రంచ, వేదమన్త్రైరభిష్టుతం,"

ఈ విధంగ చూసి, దీని నాధారంగా చేసికొని-సార్థకోటి పరిమితికల, సమగ్రమైన ఆగమ శాస్త్రంగా-ఏర్పాటు చేశాడు.

శిష్యులకుపదేశించుట - ఆగమశాస్త్ర ప్రచారం.

ఈ ఆగమ శాస్త్రాన్ని, భృగువు, అత్రి, కశ్యపుడు, మరీచి అను నల్గురు శిష్యుల కుపదేశించాడు. వారు ఆ ఆగమ శాస్త్రాన్ని నాల్గులక్షల పదమితికి సంగ్రహించి, వ్రాసారు. వారు శిష్యకోటి ద్వారా ఆ శాస్త్రాన్ని ప్రచారం చేసి, లోకోద్ధరణకు కారకులయ్యారు ! విఖనసుడు చెప్పిన ఆగమశాస్త్రం కనుక-అది, వైఖానస ఆగమశాస్త్రం అనబడుతోంది.

ఆగమనం-అంటేవచ్చుట అని అర్థం-విఖనసుడు చెప్పిన-ఈశాస్త్రాన్ని పట్టి-విగ్రహంలోకి-భగవానుడు వస్తున్నాడు కనుక-దీన్ని-వైఖానస ఆగమశాస్త్రం అన్నారు.

వేదమార్గాన్ని అనుసరించిన ఈ ఆగమశాస్త్ర ప్రకారం, భగవదారాధన చేయడం మిక్కిలి ఉత్తమమైనది.
"శ్రౌతేనైవ, హరిందేవ మర్చయన్తి మనీషిణఃా" (హారీతఃా)

గ్రంథముల వివరం :

భృగుమహర్షి వ్రాసిన గ్రంథాలు, అధికారములని, మరీచి మహర్షి వ్రాసిన గ్రంథాలు సంహితలని, కశ్యప మహర్షి వ్రాసిన గ్రంథాలు కాండలు-అని, అత్రిమహర్షి వ్రాసిన గ్రంథాలు-తంత్రములనిన్నీ ప్రసిద్ధి పొందాయి.

ఇందలి రహస్యాలు :

ఈ వైఖానసాగమశాస్త్రంలో అనేక శాస్త్ర రహస్యాలు నిక్షిప్తమైవున్నాయి. నాల్గు వేదాలలోని మంత్రాలు ఇందు-ఉపయోగింపఁబడతాయి. జ్యోతిషము, శిల్పము, గ్రామ నగరాది వాస్తు, దేవాలయ వాస్తు మొదలైనవన్నీ వివరంగా ఇందున్నాయి. నాల్గు వేదాలుగా-విభజించే సమయంలో శిథిలమైనవి (ఖిలమైనవి. జారి శిథిలమైనవి) సమష్టి వేదరాశియందున్నవి-ఐన-కొన్ని మంత్రాలు-ఇందులో అధికంగా ఉన్నాయి. వీటిని "ఖిలమంత్రాలు" అంటారు. సంగీతం, నాట్యం, మొదలైన-ఎన్నో విద్యలు-దీని నా ధారంగా చేసికొని-అనుబంధంగా ఉంటాయి.

ఇన్ని శాస్త్రాల సమిష్టి రూపమై ఆగమ శాస్త్రబద్ధమైన దేవాలయం గొప్ప విద్యాకేంద్రం, విజ్ఞాన కేంద్రం ధార్మిక కేంద్రం, ఆధ్యాత్మిక కేంద్రంగానున్ను-ప్రకాశిస్తూ-భక్తకోటికి కల్ప పృష్టమై-భగవత్కృపామృతాన్ని వర్షిస్తోంది !

ఈ విధంగా ఆగమశాస్త్రాన్ని ఏర్పాటు చేసి-క్రమంగా-తన పరంపర ననుసరించి, వైఖానస కల్పసూత్రా వలంబులైన-వైఖానసులను దేవాలయములందు అర్చకులుగా విఖనోముని-ఏర్పరచి, వారికి భుక్తిని, ముక్తిని కూడ కల్పించెను. వైఖాన సాగమశాస్త్ర ప్రకారం, దేవాలయారాధనా పద్ధతులను నిర్వహించుచు భక్తకోటిని-తరింపఁజేయు వైఖానసులు ధన్యులు.

వే।గీ॥ చల్ల చల్లని చూపుల-శాంతినిచ్చి,
తీయ తీయని బోధల-దీక్ష నిచ్చి,
మంచి మార్గంబుఁజూపెడి-మనసు నిచ్చి
మనల విఖనసుఁడెప్పుడు, మనుచుఁగాక !

శుభాకాంక్షలతో

వాణీ శిశు విహార్ (బాల్వాడి)
(గ్రామోదయ పథకము)
55-1-2, చిక్కాలవారివీధి, జగన్నాధపురం
కాకినాడ - 533 002

అంగర రాజగోపాలాచార్యులు
ప్రిన్సిపాల్ & కరస్పాండెంట్

అగ్రజార్చా

ఆర్. శ్రీనివాసాచార్య
విశ్రాన్తస్థ గీర్వాణ విద్యాపీఠాధ్యాపకః

1

సౌజన్యైకనిధిస్సదా సుమధుర వ్యాహారసాహాయ్యనం
ధారావర్జిత నైక రాష్ట్ర జనసందోహః ప్రతిష్ఠాపహం ।
శ్రీ వైఖానస ధర్మశాల మధి శేషాద్రి వ్యవస్థాపయన్
ఆ దేహాన్త ల సత్తురీయ యుగదైవార్చా రతోస్యగ్రజ ! ॥

2

అధిత్య కాయాంనికషా గురంభవా
ను పత్యకాయాం సమయాస్వమాతరమ్ ।
తదీయ దాన్యైకర తిర్వ సన్మహా
స్స్వజీవితం ధన్యతమం వ్యనీనయత్॥

3

పురస్కృతీ రాష్ట్రపతేర్ధవస్తం
పురస్సరం శ్రీవిఖనోమహర్షేః
సిద్ధాన్త సంవర్ధన భాగధేయ
ప్రాగ్భారభాజాం ప్రగుణం వ్యతానీత్

4

విఖనోముని దేవనవ్య భవ్య
స్సకృతాన్తోన్నయనాయతే గురుః ।
తవరూప మపి ప్రతీష్టవాని
త్యధిగచ్ఛామ్యధి హ్యద్వినిశ్చయమ్॥

5

వైఖానసగ్రన్థ పరిశ్రమ శ్రీ
ర్వైఖానసాచారదృఢాదర శ్రీ
ర్వైఖానసానాం వితతోస్తు భూయో
వైఖానసోరాజ తునః కృతాన్తః॥

శ్రీమాన్ భట్టాచార్యుల వారి ఆగమ విద్యా వ్యాసంగము

అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు
రెడ్డిపాలెం, కృష్ణాజిల్లా

శ్రీమాన్ రొంపిచర్ల పార్థసారధి భట్టాచార్యుల వారు కృష్ణాజిల్లా ఆకులమన్నాడు వాస్తవ్యులు. వారు శుద్ధశ్రోత్రియ కుటుంబంలో జన్మించారు. అపర విఖనస స్వరూపులైన శ్రీమాన్ కోదండరామ పాకయాజిగారు వీరి తండ్రిగారు, ఆగమగురువులు.

శ్రీవైఖానసాగమ గ్రంథ సంపాదనము, ఉద్ధరణము, ప్రచురణము, అనునవి ఆచార్యులవారి తండ్రిగారి ప్రధానాశయములు. శ్రీ భట్టాచార్యులవారును తండ్రిగారి ఆశయ సాధనకే తన జీవిత మంతయు ధారబోసిరి. తంత్ర కర్తలైన భృగువు, అత్రి, కశ్యప, మరీచి మహర్షులు తమ గురువగు శ్రీవిఖనోమునీంద్రుని నుండి గ్రహించి ధారణ పట్టిన విజ్ఞానము నంతటిని మానవులకు అవగతమగునట్లు అధికారములుగ, సంహితలుగ, కాండలుగ అధికరణములుగ ఏర్పరచిరి. కాని కాలక్రమమున వానిలోని చాలభాగములు కాలగర్భములో కలసిపోయినవి.

శ్రీ భట్టాచార్యులవారు పరంపరగ వచ్చుచున్న ఆగమవాఙ్మయైక దేశమగు వైఖానసాగమ గ్రంథముల స్థితిగతులను సూక్ష్మముగ గుర్తించిరి. కాలగర్భమున కనుమరుగైనవి పోను దైవవశమున మిగిలిన స్వల్పగ్రంథములనైనను శ్రద్ధాసక్తులతో సంపాదించి రక్షించుటయే తన విధిగను ధ్యేయముగను నిశ్చయించుకొని గ్రంథ సముద్ధరణ కృషికి శ్రీకారము చుట్టిరి. అట్టి కృషిలో మొదటిగ మచిలీపట్నం, చెన్నపట్నం (మద్రాసు), మైసూర్, కొచ్చిన్, పాలఘాటు, బెంగుళూరు వంటి ప్రధాన నగరములను దర్శించి, గ్రంథాలయములలో కల మన ఆగమ గ్రంథములను పరిశీలించుటతో పాటుగ, మన శాఖీయులైన వైఖానస సోదరులను కలుసుకొనుచు, తన లక్ష్య సాధనకు కావలసిన ద్రవ్య సమీకరణమునకు ఆలోచించుచు ఆస్తిక్య బుద్ధిగలవారిని, ఆర్థిక సంపన్నులను అన్వేషించుచుండిరి. తుదకు మదరాసు రాష్ట్రీములోని చెంగల్పట్టు జిల్లా వాస్తవ్యులు, ప్రముఖ వైద్యులు, ఈగావారి పాలెం గ్రామస్థులు శ్రీమాన్ దీవి శేషాచార్యులు, రంగాచార్యులు అను సోదరులు ఆచార్యులవారికి తారసపడిరి. ఆ దీవిసోదరుల భావములు, ఆచార్యుల వారి ఆలోచనలు కార్యరూపము దాల్చినవి. దీవి సోదరులచే అమూల్య ఆగమ గ్రంథములను వెలుగులోనికి తెచ్చిరి.

శ్రీ ఆచార్యులవారు గ్రంథ సముద్ధరణ చేయ సంకల్పించిన నాటికే డాక్టర్ డబ్ల్యు కెలాండు వంటి పాశ్చాత్య పండితులు మన కల్పసూత్రములు, ఆగమములు, ధర్మశాస్త్రాదులపై విశేషకృషి సల్పిరని గ్రహించిరి. పాశ్చాత్యుల శ్రద్ధాసక్తులను గమనించిన శ్రీఆచార్యులవారు వారితో కలసిమెలసి కృషి సాగించిన యెడల ప్రయోజనము గొప్పగ నుండగలదని వారు గమనించిరి. తదాది మన వైఖానస సూత్రమును డాక్టర్ డబ్ల్యు. కెలాండు అనువాదించి దేశీయునిచేత ఆంగ్లభాషలోనికి తర్జుమా చేయించిరి. స్మార్త భాగము మాత్రము తర్జుమా కావింపబడి 1929లో కలకత్తాలోగల రాయల్ ఏషియాటిక్ సొసైటి వారి ఆధ్వర్యమున అచ్చువేయబడినది. శ్రీ ఆచార్యుల వారి ప్రేరణ మేరకు శ్రౌత, స్మార్త, ధర్మసూత్రములు కూడ సంస్కృతలిపిలో ప్రచురించబడినవి.

మన ఆగమశాస్త్ర సంపద యంతయు కేవలము మన వైఖానసుల చేతులయందే పరిమితము కారాదనియు, ఆ సంపదయందలి ఔన్నత్యమును విదేశీయులు, ఇతర శాఖీయులు కూడ గ్రహింపవలెనని వారు నిరంతరము ఆకాంక్షించిరి. ఆ కోరికయే కార్యరూపము నొందునట్లు శ్రీవారు కృషి సల్పిరి.

శ్రీ ఆచార్యులవారు శ్రీ భగవదర్చా ప్రకరణమును, ప్రకీర్ణాధికారమును, స్వయముగ సంస్కరించి శ్రీ ఎం. రామకృష్ణకవిగారిచే వాటికి ఆంగ్లమున పీఠిక వ్రాయించిరి. ప్రకీర్ణాధికారమును పె. అ. శ్రీనైలనాథులు & సన్సు, మదరాసువారిచే 1929లో ప్రకటింపజేసిరి. శ్రీనృసింహవాజపేయ విరచితమైన ప్రతిష్ఠా విధి దర్పణమును కూడ వారే సంస్కరించిరి. దీనిని నరసరావుపేట వాస్తవ్యులు నాగవరపు సుబ్బారాయ శ్రేష్ఠిగారిచే 1948లో ముద్రింపజేసిరి. "సమూర్తార్చనాధికరణం" అను నామాంతరం కల అత్రి ప్రోక్తమైన గ్రంథమును శ్రీ రఘునాథభట్టాచార్యులవారి చేతను మరియు శ్రీ ఎం. రామకృష్ణ కవిగారిచేతను పరిష్కరింపజేసి 1943వ సంవత్సరమున టి. టి. డి. వారిచే ప్రకటింపచేసిరి. విదేశీయ విమర్శకులకు గ్రంథ ప్రాశస్త్యము సుబోధకమగునట్లు చేయుటకే పీఠికను ఆంగ్లమున ప్రచురింపజేసిరి. 1936 నుండి నల్లూరు శ్రీ వైఖానస గ్రంథమాల వారి ఆధ్వర్యమున చాల గ్రంథములను ప్రచురింప జేయుటకు ప్రోత్సహించిరి. కేవల గ్రంథ ముద్రణమునకే పరిమితము కాక శాఖీయుల అభ్యుదయమును కాంక్షించి "శ్రీ వైఖానస పత్రిక"ను స్థాపింపజేసి మహోద్దండ పండితులచే అనేక విషయములపై ప్రౌఢాత్మక వ్యాసములను వ్రాయించియు, తాము వ్రాసియు, పక్షపత్రికను నడిపించిన ఘనత ఆచార్యులవారిది.

కాల పరిస్థితులు అనుకూలించని కారణముగ ఈగావారిపాలెం వారు ప్రచురణను నిలిపివేసిరి. కాని గుంటూరు జిల్లా నల్లూరు వాస్తవ్యులు శ్రీమాన్ దీని నరసింహాచార్యులు వారిని ప్రోత్సహించి శ్రీవైఖానస భగవచ్ఛాస్త్ర గ్రంథమాలను స్థాపింపజేసి మిగిలిన గ్రంథములను పెక్కింటిని ప్రచురింపచేసిన కీర్తి వారికి దక్కినది. ఆ సంస్థ నేటికిని తన ఉనికిని నిలుపుకొనుచునే యున్నది. నల్లూరి వారి సంస్థకు శ్రీ ఆచార్యులవారి ఆశీస్సులు ఎల్లవేళల లభించినవి.

శ్రీమాన్ భట్టాచార్యులవారి శాస్త్ర పాండిత్యమును, కృషిని గుర్తించిన టి. టి. డి. వారు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయమునకు ఆహ్వానించి ఉద్యోగమిచ్చిరి. యూనివర్సిటీలో వివిధ హోదాలలో ఉద్యోగములు నిర్వహించిరి. ఆచార్యులవారు యీ అవకాశమును సద్వినియోగపరచుకొని అముద్రితములైన అనేక వైఖానస గ్రంథములను సేకరించి, పరిష్కరించి వెలుగుచూపిరి. టి. టి. డి. వారి ఉద్యోగములో శ్రీవారు చేరువరకు చేసిన కృషి అద్వితీయమైనది. వీరు కాంచిన గ్రంథ పరిష్కరణము లేక సంస్కరణములు అన్నియు వారి పెద్ద అన్నగారైన శ్రీమాన్ రాంపిచర్ల భట్టర్ శ్రీనివాసాచార్యులుగారి పేరనే వెలువరించిరి. కాని వారి పేరెచ్చటను వ్రాసుకొనసంతటి సహృదయ భ్రాతృ భక్తి తత్పరుడు. ఉద్యోగ ధర్మము అతిక్రమింపలేనిది కావున ఆ కాలమున విధిగ వారు పరిష్కరించిన గ్రంథములలో "ఏవం పార్థసారథిః" అని మాత్రమే వ్రాసికొనెడి యంతటి వినయశీలి. ఆచార్యులవారు అచ్చువేయించిన గ్రంథములన్నింటి యందును, సంస్కృతమునందే కాక ఆంగ్లమునందును "FOREWARD, INTRODUCTION" పేర్లతో గ్రంథ పరిచయమును, ఔన్నత్యమును వ్రాసెడివారు.

శ్రీమాన్ భట్టాచార్యులుగారు కేవలము గ్రంథ పరిష్కరణము, సంస్కరణములతోనే తృప్తి చెందక స్వయముగ కవియై "వైఖనస స్తోత్ర నవరత్న మాలిక" ఆర్తిస్తవమాలిక, మంగళా శాసన స్తవమాలికలను వెలార్చిరి. గోదా పరిణయ చంపూ, కంసవధ చంపూ అను పూర్వకవుల గ్రంథములకు భట్టాచార్యులవారు విశిష్ట వ్యాఖ్యానమును వ్రాసిరి.

"శ్రీమానుదార గుణభూమా పవిత్ర నిజానామా సమస్త జగతాం[1]"

అనుచు విశేష వృత్తమైన మత్తేభ ఛందమున శ్రీవిఖనస స్తోత్ర నవరత్న మాలికను రచించి వారి పాండిత్య వైశారద్యమును ప్రదర్శించిరి.

శ్రీ వేంకటేశ పాదారవింద తత్పరులు, సర్వతంత్ర స్వతంత్ర బిరుదాంకితులు శ్రీ శ్రీనివాస దీక్షితులు వారిచే అనుగ్రహింపబడిన "దశవిధహేతు నిరూపణం" (వైఖానస కల్పసూత్రము పది కారణములచే గొప్పదని నిరూపించు గ్రంథము) అను గ్రంథమునకు, మరీచిమహర్షి ప్రోక్తమైన ఆనంద సంహిత (20 అధ్యాయములకు) గ్రంధమునకు, శ్రీ ఆచార్యులవారు తన పాండిత్య ప్రతిభలను వెలార్చుచు విపుల గంభీర వ్యాఖ్యలను కైసేసిరి. తెలుగుభాషలో వీనికి తాత్పర్యమును కూడ అందించిరి. దశవిధ హేతునిరూపణ గ్రంధములోని 9వ హేతువునకు ఆచార్యులవారు 245 పుటల వ్యాఖ్యానమును వ్రాసిరి. ఎన్నెన్నో ప్రామాణిక గ్రంథములను పరామర్శించి సప్రమాణముగ వ్యాఖ్యానించిరి. కాశ్యనజ్ఞానకాండ గ్రంధమును తెనిగించి, "సప్తగిరి" మాసపత్రికలో ధారావాహికముగ ప్రచురించిన కీర్తి వారికేదక్కినది. విశిష్ట టిప్పణిని కూర్చి ప్రత్యేక గ్రంధముగ కూడ ముద్రింపించిరి.

"కశ్యపః పశ్యకః" (కశ్యపమహర్షి వ్రాసిన ప్రతి విషయమును తన దివ్యచక్షువులచే దర్శించియే వ్రాసిరని తాత్పర్యము) అను ఆర్యోక్తిచే ఆ గ్రంథమునే ఎన్నుకొని ఆంధ్రమున కనువదించిరి. ఆనంద సంహిత 9వ అధ్యాయం 367వ పుటలోని వ్యాఖ్యానమున "సీతోపనిషత్తు"ను ప్రస్తావించు "విస్తరస్తు ఆనదీయే సీతోపనిషద్వివరణేద్రష్టవ్యః" అని వ్రాసిరి. దానినిబట్టి శ్రీవారు సీతోపనిషద్వివరణం అను విషయమును విపులముగా వ్రాసినట్లు విశదమగుచున్నది. మరియు ఆగమ కోశమును ఆరంభించి మచ్చునకై కొంతభాగము ప్రచురింపజేసిరి. గ్రంధ నిస్తరభీతిచే విషయములను ఇపట వ్రాయుటలేదని తెల్పెను. కావున పై ఉపనిషత్తుపై శ్రీ ఆచార్యులవారికి సాధికార ప్రతిభ కలదని గ్రహింపనగును. పరమార్థ రామబాణమును శ్రీవారే రచించి ప్రచురింపజేసిరి. ఇంకను వీరి రచనలు పూర్తివివరం విద్వన్మణి గ్రంధం అనుబంధం 7వ పేజీలో చూడనగును.

శ్రీవారు శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధన సంస్థలో వైఖానస ఆగమశాస్త్ర పరిశోధనకు రీడరుగా పని చేయుచు శ్రీ వైఖానస శాస్త్రవైభవాన్నిగూర్చి ప్రపంచానికి పరిచయం చేయాలనే తపనతో పరిశోధన సంస్థ జర్నల్‌లో ధారావాహికంగా వ్యాసాలను ప్రకటించారు. సభవారి రజతోత్సవాలలో శ్రీవారి వ్యాసాలను కొన్నింటిని ఎంపికచేసి వైఖానస వైభవమునేర సభవారు ప్రచురించారు. శ్రీవారు కేవలం ఆగమ గ్రంధములనేకాక సాహితీగ్రంధములైన పద్యకావ్యములను, నాటకములను, చంపూకావ్యములను రచించిరి. కృష్ణార్యశతకము, రామభద్రస్తుతి శతకాదులను కూడ రచించిరి. టి.టి.డి.వారు ఆ శతకాలను ముద్రించిరి. ఆచార్యులవారి బహుముఖీన ప్రజ్ఞ వైఖానస సారస్వతోద్ధరణకు పుష్కలముగ అక్కరకు వచ్చినది. భావితరాలవారికి వారి వ్యాసంగము అభయప్రదాతయై వరలినది.

---

1. 22వ ఛందము త, భ, య, జ, న, ర, న, గ గణములు.

*

With Best Compliments from :

సీతారామ నర్సింగ్‌హోమ్

(మెటర్నిటి, చైల్డ్ వెల్‌ఫేర్ & సర్జికల్ సెంటర్)

స్థాపకులు : డాక్టర్ P. సీతారామ భార్గవ M.I.P.H.A.

ప్రధాన వైద్యులు : డాక్టర్ P. A. K. విద్యాసాగర్ D.H.M.S., M.I.P.H.A.

కోరుకొండ - P.O. 533 289

(వయా) రాజమండ్రి - తూ. గో. జిల్లా

వైయాకరణపంచాస్యవైభవము

ఆయుర్వేదాలంకార డా॥ రొం॥ భ॥ రాఘవాచార్యులు

ఏలూరు

శ్లో॥ శ్రీమద్భార్గవ పంక్తాబ్ధిరాకాపూర్ణసుధాకరం।
వైయాకరణ పంచాస్యం వందే శ్రీపార్థసారధిమ్॥

సీ॥ శబ్దశాస్త్రికాశ చండాంశుడై ఖ్యాతి
దశదిశల్ వెలిగించు ధన్యజీవి
అసమాన వైఖానసాగమాంభోనిధి
పారంబుచూచిన పండితుండు
స్వీయశాభోన్నతి జీవనలక్ష్యమై
సతతంబు కృషిసల్పు సజ్జనుండు
విఖ్యాతచారిత్రు వేంకటాద్రీశుని
యాస్థాన విబుధుడై యలరువాడు

తే॥ ఉత్తమోత్తమమై వెలుగొందునట్టి
రాష్ట్రపతి పురస్కార విరాజమాను
భవ్యగుణసాంద్రు సద్యశోభాగధేయు
పార్థసారధి నెమ్మది ప్రాంజలింతు॥

చ॥ పరమశుభప్రవృత్తిగల భార్గవవంశమునం జనించి, భా
సురతరపాండితి విభవశోభితుడైన మహామనీషి శ్రీ
కరపరచారుమూర్తి గుణగణ్యుడు సత్కవితాస్రవంతిచే
కరముప్రసిద్ధి గన్నయనఘాత్ముని గొల్చెద పార్థసారధిన్.

ఉ॥ సారవచోవిభాసిత ప్రశస్త మహత్తర భవ్యపాండితీ
భారవినమ్రశీర్షుడు శుభంకర సచ్చరితుండునాగమో
ద్ధారకుడైన మాన్యుడు సుధామధురాధిక వాక్ప్రమత్కృతి
పారగు సంస్తుతించెదను ప్రాజ్ఞవరేణ్యుని పార్థసారధిన్.

తే॥ ఆంధ్రద్రావిడకర్ణాటకాంగ్లభాష
లందు ప్రజ్ఞాధురీణుండుననుపమాన
భవ్యసౌజన్యమూర్తియై బరగినట్టి
పార్థసారధికివియె నా వందనములు.

With best compliments from :

Phones : 22144 (R)
23100 (H)

Bhakthavatsala Nursing Home

Dr. Raghavacharya Street

Santhapeta, ONGOLE - 523 001

Dr. G. Srinivasa Murthy, M.B.B.S: F.C.C.P.

Dr. Mrs. G. Anjani Devi, M.B.B.S.

Facilities Available :

E.C.G., Cryotherapy, Premature Baby Incubator, Clinical Laboratory,

A.C. Operation Theatre, A.C. and Non A.C. Rooms

పార్థసారథి జ్ఞానోపదేశం

పరాశరం రామకృష్ణమాచార్య పాకయాజి
సత్యప్రచార గ్రంథమాల సంపాదకః
కుమ్మమూరు - కృష్ణాజిల్లా (వయా) ఉయ్యూరు–521165

శ్రీ వేంకటేశ్వరుని దర్శన భాగ్యమునకై తిరుమల చేరిన పర్వదినమది. శుక్రవారం ప్రాతఃకాలమున శ్రీస్వామి వారిని సేవించిన పిదప ఆలయమునందలి విశేషములు తెలిసికొనుటకై పండితులను కలసి వారితో ముచ్చటించవలెనని అభిలాష మెండుగా యున్నది. టి.టి.డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారైన దీవి వికసనాచార్యులు (మా మేనమామ) గారి ఇంటివద్ద పార్థసారథి భట్టాచార్యులువారు, తర్క- వేదాంత మహా విద్వాన్ జగన్నాధాచార్యులుగారు, అపనిగడ్డ వాస్తవ్యులు మా మాతామహులైన దీవి లక్ష్మీ నరసింహాచార్యులుగారు వేదాంత విషయములు చర్చించుకొనుచుండిరి. నేను కుతూహలముతో ఆ సంభాషణ వినుచుంటిని, సంభాషణానంతరం పార్థసారథి భట్టాచార్యులువారు నన్ను దగ్గరకు పిలచి నాయనా కొద్ది కాలమునకు నీకు మంచి జరుగనున్నది. దేవుని తప్పక ప్రార్థన చేయుచుండుము "సంధ్యావందనము" కనీసము రెండు వేళల చేయుము అని ఆదేశించిరి. అప్పటి వరకు నేను చిన్నతనముననే తండ్రిని కోల్పోయి నంసార బాధ్యత భరించలేక ఉన్నత విద్యాభ్యాసమునకు ఆర్థిక స్తోమత లేక అనేక బాధలతో యుంటిని. జీవితముపై నిరుత్సాహము చెందిన నేను వారి మాటలు నమ్మలేకపోతిని. రెండు సంవత్సరముల తరువాత వారిని మరల తిరుమలలో కలియు భాగ్యము లభించినది. రెండు రోజులు వారితో ప్రస్తుతమున యున్న మతముల భిన్న అభిప్రాయములు, ఆచారములు, ఏది నిజమో తెలిసి కొనలేని పరిస్థితులు నా మనస్సును కలత చెందించుచున్న విషయములను వారితో చెప్పి నాకు మోక్ష మార్గమును చూపించమని ప్రాధేయ పడితిని. నారు చిరునవ్వుతో శ్రీవికనోమని చెప్పిన ధర్మములను ఆచరించిన తప్పక మోక్షము సిద్ధించుననియు, శ్రీవైఖానసాగమము అధ్యయనము చేసి జీవనమునకై ఏ వృత్తి అవలంబించినను స్వసూత్ర ఆచార ధర్మములకు హాని చేయవలదని ఆదేశించిరి. అప్పటివరకు నాకు ఆగమ శాస్త్ర పరిచయములేదు. ఎన్.ఎన్.ఎల్.సి. మరియు సెకండరీ గ్రేడ్ ట్రైనింగ్‌లు పూర్తిచేసి యున్నాను, మా నాయనమ్మగారు, అమ్మగారు,చెల్లెళ్ళు, తమ్ముడు వీరియందరి పోషణ భారము నా యందుండుటచే ఎచ్చటికైనను వెళ్ళి విద్య నభ్యసించు అవకాశము లేదని చెప్పితిని. సావిత్రీ మంత్ర జపము లక్ష్యముతో చేసినచో నీ వున్న గ్రామమునందే యుండి విద్యల నభ్యసించు అవకాశము పరమాత్మ కల్గించునని చెప్పిరి.

వైఖానస సూత్ర విషయముల వెలుగు చూపించ గల శక్తి లభించునని చెప్పిరి. ఇతర దేశములలో కూడ వైఖానస శాస్త్రము విస్తరించినదని, అన్ని సూత్రముల కంటెను వికసన సూత్రము గొప్పదని చెప్పిరి. మనకు 40 సంస్కారములు చెప్పబడినవి. వానిలో నిషేక, ఋతు సంగమన, గర్భాధాన, పుంసవన, సీమంత, విష్ణు బలి, జాతకర్మ, ఉత్థాన, నామకరణ, అన్నప్రాశన, ప్రవాసాగమన, పిండవర్ధన, చౌల ఉపనయన, పారాయణ వ్రతబంధ విసర్గ, ఉపాకర్మ, సమావర్తన, పాణిగ్రహణములు. ఈ 18 సంస్కారములు తల్లితండ్రులు చేయవలసిన బాధ్యత యుండును. బ్రహ్మయజ్ఞము, దేవయజ్ఞము, పితృ యజ్ఞము, భూతయజ్ఞము, మనుష్య యజ్ఞము- ఇవి ఐదును కలసి ఒక యజ్ఞముగా ప్రతిరోజును చేయవలసి యున్నది. పర్వణిస్థాలీపాక యజ్ఞము ప్రతి పాడ్యమి యందును, ఆగ్రయణ యజ్ఞము ఆశ్వయుజ కార్తీక పూర్ణిమ

లలో ఒక దానియందును, అష్టకాయజ్ఞము మాఘ బహుళ అష్టమి యందును, పిండపితృ యజ్ఞము, మాసిశ్రాద్ధ యజ్ఞము ప్రతి అమావాస్య యందును, చైత్రశుద్ధ పూర్ణిమయందు చైత్రీ యజ్ఞము, ఆశ్వయుజ శుద్ధపూర్ణిమయందు ఆశ్వయుజీ యజ్ఞము జీవితాంతము చేయవలసి యున్నది. ఈ ఏడు యజ్ఞములు పాక యజ్ఞములు అనబడును. ఇవి గాక అగ్న్యాధేయము, అగ్నిహోత్రం, దర్శ పూర్ణమాసలు, ఆగ్రయణేష్టి, చాతుర్మాస్యము, నిరూఢ పశుబంధము, సౌత్రామణి అను ఏడు యజ్ఞములు హవిర్యజ్ఞములు. అగ్నిష్టోమము, అత్యగ్నిష్టోమము, ఉక్థ్య, షోడశీ, వాజపేయము, అతిరాత్రము, అప్తోర్యామము అను ఏడు సోమయజ్ఞములు. ఈ హవిర్యజ్ఞ సోమయజ్ఞములు ఒక్క పర్యాయము చేసిన చాలును. ఈ 22 యజ్ఞములు స్వయముగా చేసికొనవలసిన బాధ్యత శ్రీవిఖనోముని మనపై యుంచినారు. కావున వీనిలో సాధ్యమైనంతవరకు ఆచరించి తరించవలసినదిగా నన్ను ఆదేశించినారు.

వారి వద్దనున్న వైఖానస విజయం మొదలైన గ్రంథములు ఇచ్చి అధ్యయనము చేయమని చెప్పినారు. వారు చెప్పిన విషయములు ఆచరణకు నాకు అసాధ్యముగా యున్నవని బదులు చెప్పితిని. చిరునవ్వుతో వారి అమృత హస్తమును నా శిరస్సుపై నుంచి విఖనోముని అనుగ్రహము తప్పక లభించునని ఆశీర్వదించిరి. వారి కర స్పర్శచే నా శరీరమునకు కొద్ది కరెంట్ షాక్ తగిలినట్లు అనిపించినది. నాకును వారికిని అనుకోని విధముగా కన్నీళ్ళు జల జల కారినవి. అప్పటి వరకు నాస్తికత్వముపై మక్కువ చూపిన నా మనస్సు ఆస్తికత్వమునకు పరుగు లిడినది. ఆ పార్థసారధి భట్టాచార్యుని ఆశీస్సు ప్రభావము వలన స్వగృహమునందే యుండి పండిత పరాశరం పెద వీర రాఘవాచార్యులు వారి వద్ద వైఖానసాగమ శాస్త్రము అధ్యయనము చేసితిని. సూత్ర భాష్య విషయములు, మంత్ర భాష్య విషయములు, వైద్యము మొదలైన అనేక విషయములు Dr. అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు గారు బోధించిరి.

హయగ్రీవోపాసక పండిత వేదాంతం అనంత పద్మనాభాచార్యులువారు హయగ్రీవ మంత్రోపదేశము చేసిరి. ఆ పరమాత్మ అనుగ్రహముచే పండిత వేదాంతం కేశవాచార్యుల వారి అధ్యక్షతన 1986 సం॥న సత్య ప్రచార గ్రంథమాలను స్థాపించుట జరిగినది. వైఖానస సూత్రము నందలి విషయములకు వివరణ సేకరించి గురువుల అండదండలతోను ప్రజల ఆదరాభిమానములతోను, 1) సంధ్యావందన వివరణము, 2) ఆహ్నిక ప్రశ్నపత్రములు, 3) శాంతి కళ్యాణము, 4) నామకరణ వివరణము, 5) అన్నప్రాశన, ప్రవాసాగమన, పిండవర్ధన వివరణలు, 6) చౌళ వివరణము, అక్షరాభ్యాస వివరణము, 7) ఉపనయన వివరణము, 8) శ్రావణ పూర్ణిమ వైశిష్ట్యము. 9) ఆషాఢమాసం - అసలు రహస్యం, ఏడు సూతక నిర్ణయం, 10) కన్యకా జననాశౌచ నిర్ణయం - బ్రహ్మచారి ఆశౌచనిర్ణయం, 11) శ్రీవైఖానస కల్ప సూత్ర వైశిష్ట్యము, 12) ఊర్ధ్వపుండ్ర వివరణము, 13) ఆబ్దిక మంత్ర వివరణము అను గ్రంథములను ముద్రించి ప్రజలకు అందించు అవకాశము కల్గినది. త్వరలో ఇంకను పది గ్రంథములు వెలుగుచూచు అవకాశము కన్పించుచున్నది. సాయిపురం గ్రామ వాస్తవ్యులు మహాయజ్వా కప్పగంతు వెంకట సుబ్రహ్మణ్య యజ్వాగారి అండదండలతో పాక యజ్ఞములన్నియు ఒక ఆవృతము పూర్తియై నిత్యముగా జరుగుచున్నవి. గురు కటాక్ష పీక్షణమున్న ఎంతటి కష్టసాధ్యమైన పనులైనను సులభతరమగుటకు నిదర్శన మిదియేనని ఋజువగుచున్నది.

అజ్ఞాన తిమిరాంధస్య జ్ఞానాంజన శలాకయా
చక్షురున్మీలితం యేన తస్మై శ్రీగురవే నమః

ఇతిశమ్

*

దివ్యహారతి

పండిత పార్థసారధి భట్టాచార్య—
—శత జయంతి మహోత్సవం !
మెండుగ వైఖానసుల ఎదలో—
—పొంగి పొరలే విజయోత్సవం !!

కోదండరామ పాకయాజి తనయుండు
కొదువలేని ఆర్షవిద్యా ప్రపూర్ణుండు
'వైయాకరణ పంచానన' బుధవరేణ్యుండు
విమల పార్థసారధి భట్టాచార్య మునుండు !

ఆగమశాస్త్ర కళా పాండిత్య మెన్నిధి
అందెవేసిన బోధనా సుగంధాల నిధి
అశేష అంతేవాసుల ప్రగతికి వారధి
అదే ! పార్థసారధి భట్టాచార్య సన్నిధి !

వైఖానస పత్రిక స్థాపనా కార్యకర్త
సకల శాస్త్ర విషయాల పరిష్కర్త
తిరుమలలో వెలిగిన విజ్ఞానప్రదీప్తి
మరువలేనిదీ విద్వన్మణి సత్కీర్తి।

ఆగమ పాఠశాల ఆచార్యదక్షుండు
అర్చక సోదరుల అభిమానపాత్రుండు
ఆశ్రమ నిర్మాణ క్రియాశ్రామికుండు
అమరజీవి ! పార్థసారధి భట్టాచార్యుండు !

సాగిపోవాలి ! ఆచార్యులవారి శాస్త్రభారతి !
చల్లగా వైఖానస ఆశ్రమ సేవాజ్యోతి
అందుగావుత ! శతజయంతి దివ్యహారతి !
అమరుగావుత ! అందరికి వారి ఆశయాలక్రాంతి !!

దీవి రంగాచార్యులు
జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీత మీ
ప్రభుత్వ పాఠ్య పుస్తక రచయిత

శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభా స్థాపకులు
విద్వత్కవి సార్వభౌమ, వైయాకరణ పంచానన,
ఆగమాచార్య, భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత,
మహామనీషి, పండిత, శ్రీమాన్

రొంపిచర్ల పార్థసారధి భట్టాచార్యులుగారి

శతజయంతి సందర్భముగా

ఆ

మహాపురుషునికి

నివాళులర్పిస్తూ

వారి ఆశయములను పునరంకితమగుచూ

సిబ్బంది

శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధినీ సభ
శ్రీ విఖనసాశ్రమము
రింగురోడ్ - తిరుమల-517 504

శ్రీమాన్ పార్థసారధి అయ్యంగారి వ్యక్తిత్వ విశేషాలు

Ch. B. R. K. ఆచార్యులు M.A., B.Ed.

ఒక విరిసిన మల్లె, ఒక తెల్లని చంద్రకిరణము, ఒక చల్లని పిల్ల తెమ్మెర, ఒక ఉషోదయరాగరంజిత ఆకాశకాంత మొగములను కలిపి చూస్తే శ్రీమాన్ పార్థసారధి అయ్యంగారి - చూపు, చిరునవ్వు, మాట, ముఖ బింబములుగా ఏర్పడతాయి దానునికి (నాకు) శ్రీవారి (అయ్యంగారి) మొట్టమొదటి దర్శన భాగ్యము 1958-59 సం॥రాల ప్రాంతంలో అర్చక పరీక్షల సందర్భములో లభించింది. ఒక పండు తపలపాకువన్నె కలిగి, ఆజానుబాహుడైన, మూర్తీభవించిన భారతీయ ఆర్షసంప్రదాయముగా, రూపు కట్టుకొన్న వైఖానస సంప్రదాయముగా గోచరించు, పరమ ఋషిపుంగవుని రూపమును కనులార మొదటిసారి చూచి ఆనందాశ్చర్యములను పొందితిని. తరువాత 1974లో మరల శ్రీవారి దర్శన భాగ్యమును తిరుమలలోని వైఖానసాశ్రమమున పొంది శ్రీవారితో మరికొంత సాన్నిహిత్యమును పొందితిని. అప్పుడు నాకు గోచరించిన కొన్ని ముఖ్యాంశములను స్మరించుకొనుట ఉచితము.

1) సౌజన్యము - తిరుమలలోని బ్రహ్మోత్సవముల సమయములో లక్షలాది భక్తులు శ్రీస్వామివారి దర్శనము నిమిత్తము క్యూలలో నిలచియుండగా చూచి ఇట్లు పరితపించిరి. "లోగడ యుగముల తరబడి పుణ్య జీవనులగు ఋషులు చేసిన తపశ్శక్తి కారణముగా దిగివచ్చిన శ్రీనివాసమూర్తివారి వద్ద నుండి, ప్రస్తుతము భక్తులందరు అంతులేకుండా శక్తిని తీసుకొని వెళ్ళుచున్నారు. స్వామినుండి శక్తి గ్రహించువారే తప్ప, స్వామికిచ్చువారెవ్వరును కనపడుటలేదు." ఇచ్చట గుర్తింపవలసిన ముఖ్యాంశమేమనగా - లోక కల్యాణార్థమై అవతరించిన స్వామివారి తేజస్సును స్వార్థము కొరకై దుర్వినియోగపరచుటను గూర్చి పరితపించు సౌజన్యము, శ్రీవారు అత్యంత అల్పుని (వయసు, జ్ఞానము, చదువుల్లో) కూడ ఎంతో వినయముతో సంభావించువారు. వారు ఒక నీళ్ళు మోసి జీవించు ఒక బ్రాహ్మణునికి, నూతన వస్త్రములు సమర్పించి, వంగి పాదములు స్పృశించి నమస్కరించుట చూచి ఆశ్చర్యపడితిని.

2) సమలోష్టాశ్మకాంచనత్వము- బంగారము, రాయి, కొట్టెలయందు సమబుద్ధితో వర్తించుట, ప్రత్యేక లక్షణముగా (భగవద్గీత 6-8 మరియు (భగవద్గీత 14-24) లో తెలుపబడినది. అట్టి లక్షణమును నిరూపించు ఈ సంఘటనను దర్శించు భాగ్యము లభించినందుకు సంతసించుచున్నాను.

శ్రీవారు, నేను—ఆరోజున (5–3–1974) ఉదయం 5-00 గం॥ లకు సాత్తుమొర దర్శనమునకు వెళ్ళి, శ్రీస్వామివారిదర్శనానంతరము తీర్థ ప్రసాదములు సేవించి తృప్తినంది, వచనాలయము (శ్రీవారిపంటశాల) లోని వకుళమాలిక అమ్మవారిని, శ్రీవిష్వక్సేనుల వారిని సేవించుకొని, వెలుపలికి వచ్చునరికి. ఒక అజ్ఞాత భక్తుడు శ్రీవారి చేతికొక బంగారుముక్క (రమారమి ఒక తులము బరువుది), పంచెల చాపు, పండ్లు ఇచ్చి, (వద్దంటున్నా వినక) పాదనమస్కారము చేసి, వెడలిపోయెను. అంతట శ్రీవారు- "ఈరోజున శ్రీవారి ఆలయానికి అప్రదక్షిణముగా మొట్టమొదటిసారి వచ్చినాను. అందుకే కాబోలు, ప్రతిగ్రహదోషము దాపురించినది-" అని పరితపించి, ఆ బంగారు ముక్కను, నాచేతనేశ్రీస్వామివారి హుండీకి పంపించి, ఆ నూతన వస్త్రాల నొక సామాన్య పేద బ్రాహ్మణునికి

సమర్పించి, దక్షిణ కూడ ఇచ్చి-పండ్లు అచ్చట గల వారికి పంచిపెట్టిరి. ఇట్టి అపరిగ్రహదీక్ష గుణాతీత లక్షణముగా తెలుపబడినది. (గుణా తీతః సఉచ్యతే-గీత-14-24)

తరువాత శ్రీవారు సచేల స్నానమాచరించి, కొంత సేపు అష్టాక్షరీ జపమాచరించి- ఆ అపరిగ్రహదీక్ష భంగదోషప్రాయశ్చిత్తమాచరించుకొనిరి.

3) గ్రంథ పఠనదీక్ష- నేనొకసారి శ్రీవారి దర్శనమునకు వెళ్ళినపుడు తిరుమలలో మహర్షి మహేష్ యోగి వారి భావాతీత ధ్యానమును గూర్చి ప్రదర్శన (ఎగ్జిబిషన్), ముగింపు సమావేశములు జరిగినవి. అపుడు శ్రీవారికి మహేష్ యోగివారి మార్గమునకు సంబంధించిన వివరములు గల సావనీర్‌లు బహూకరింపగా- అందలి అంశములపై సాధికార ప్రసంగము చేసిరి. ఆ అంశమును గూర్చి నేనాశ్చర్యమును వెలిబుచ్చగా- శ్రీవారిట్లు ప్రత్యుత్తరమిచ్చిరి- "నాయనా ! ఏదైనా ఒక క్రొత్త పుస్తకము నా చేతికి వస్తే దానిని పూర్తిగా చదవకుండా నేను నిద్రపోలేను." అంతట శ్రీవారి విషయ గ్రహణవ్యగ్రతకు సాష్టాంగ నడితిని.

4) ఆశ్రిత వాత్సల్యము : శాస్త్రసంబంధమైన చిక్కులు సృష్టించి, అర్చకులను ఇబ్బందులపాలు చేయదలచిన - ప్రభుత్వపు, గ్రామస్థుల ప్రయత్నములు వమ్ముచేయుటలో గల శ్రీవారి నైపుణ్యము సాటిలేనిది. ఒకప్పుడు దేవస్థానం వారు యాగశేషమును అర్చకులకు, ఆచార్యులకు అందకుండా చేయునిమిత్తము ఆదేశములు జారీచేయగా శ్రీవారు శాస్త్రప్రమాణములతో ఆ ఆదేశములను ఖండించుచు తమ సలహాలనిచ్చి, కాపాడిరి.

ఇట్లు మూర్తీభవించిన ప్రేమ, వాత్సల్యము, సౌజన్యము, జ్ఞానసంపద, లౌక్యము, మంచి తనములు అయిన శ్రీమాన్ R. B. పార్థసారధి అయ్యంగార్ వారి సంస్మరణము, ఆపాత మధురము, వారి ఆదర్శములు ఆచరణ జాతికి ఆచరణీయములు.

శ్రీ గంధం చెట్లు కొనండి - కోటీశ్వరులు అవ్వండి

- రూ. 1,980/-లు పెట్టుబడితో 10 సంవత్సరాలలో రూ. 63,000/-లు పైగా ఆదాయం
- మీ పెట్టుబడికి సెక్యూరిటీగా రూ. 50/-ల స్టాంప్ పేపరుపై మీ పేర భూమి హామీ
- ఇన్సూరెన్సు, పన్నురాయితీలు కలవు. వివరములకు

SRI PARTHA AGRO FARMS

13-3-5/1, వాణిజ్య చంద్రగుప్త సినిమా హాల్సు వద్ద

రామసోమయాజులు వీధి, కాకినాడ. Pin-533 201 తూర్పుగోదావరి జిల్లా

H.O. : AMALAPURAM **B. O. : KAKINADA**

"వైఖానసాగమం - శ్రీ పార్థసారథి భట్టాచార్యులవారు"

భారత అర్చకరత్న
అర్చకం రామస్వామిదీక్షితులు
T.T.D. అర్చకం మిరాశీదార్
అధ్యక్షులు
శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివర్ధనీ సభ
తిరుమల

అగ్ని ర్వై దేవానామవమః విష్ణుః పరమః ।
తపంతరేణ సర్వా అన్యా దేవతాః

అను ఋగ్వేది బ్రాహ్మణ వాక్యము ననుసరించి అందరి దేవతలలో కెల్లా అగ్ని చిన్నవాడు. విష్ణువు పెద్దవాడుగ తెలుస్తుంది. ఆ విష్ణువు యొక్క స్వరూపాన్ని వైదిక వాఙ్మయంలో పరిశీలిస్తే ఐదు విధాలుగా ఉంటుంది. అవి పర-వ్యూహ-విభవా-అంతర్యామి-అర్చా అని.

శ్రీ భూనీ లాసహితుడై అనంత గరుడ విష్వక్సేనాది పరిజన సమూహంతో కూడి జయ విజయ చండ ప్రచండాది ద్వారపాలకులతో ఆమోద ప్రమోదాది లోకాలతో కూడిన వైకుంఠంలో హిరణ్మయములైన గోపుర ప్రాకార ఆరామాదులతో దివ్యాభరణములతో విరాజమానంబైన స్వరూపము పరస్వరూపము.

విష్ణు-పురుష-సత్య-అచ్యుత-అనిరుద్ధాది పంచ భేదములతో కూడింది వ్యూహ స్వరూపము. ఇది చతుర్వింశతి తత్త్వాలకు షడ్గుణాలకు సృష్టికి కారణభూతము.

మత్స్య-కూర్మ-వరాహ-నారసింహ-వామన-పరశురామ-రామ-బలరామ-కృష్ణ-కల్కి అనెడి అవతార స్వరూపములు విభవములు. ఇవి ధర్మసంస్థాపనకు దుష్టశిక్షణకు శిష్టరక్షణకు ఉద్దేశింపబడినవి.

హృదయాంతర్వర్తియై యోగిపుంగవులచే దర్శింపబడునది అంతర్యామి. ఈ అంతర్యామి ఆరాధన మానసికార్చన. ఇక అర్చాస్వరూపము

సురూపాం ప్రతి మావిష్ణోః ప్రసన్న వదనేక్షణాం
కృత్వా ఽఽత్మానః ప్రీతికరీం సువర్ణరజతాదిభిః
తామర్చయేత్ తాంప్రణమేత్
తాం నమేత్ తాం విచింతయేత్
విశత్యా పాస్త దోషస్త తామేవ బ్రహ్మరూపిణీమ్
(33-44)

అన్న ప్రకీర్ణాధికార ప్రమాణరీత్యా సువర్ణ-రజతాదులతో విష్ణువు యొక్క రూపాన్ని నిర్మించుకొని అర్చించి ప్రణమిల్లి ఉపచారములు చేసిన బ్రహ్మపదప్రాప్తి కలుగునని సారాంశం. ఇదే అర్చావతార ఉద్దేశ్యం. ఈ అర్చా రూపాన్ని ఆరాధించే శాస్త్రం ఆగమశాస్త్రం. ఇది వైష్ణవ శైవ శాకేయ భేదాలతో అనేకరకాలు. వైష్ణవాగమాలలో వైఖానసాగమం వైదికమైంది, విశిష్టమైంది కూడా.

కల్పాదౌ భగవాన్ విష్ణుః । క్షీరాబ్ధౌ శయితః ప్రభుః ॥
యోగనిద్రాం గతే తస్మిన్ । అభూన్నాభ్యాస్తు పంకజం ॥
తస్మింస్తు కమలే బ్రహ్మా । జాతః పరమ సుందరః ॥
(క్రియ 36, 2-3)

సృష్ట్యాదిన యోగనిద్రాగతుడైన విష్ణువు బ్రహ్మను సృష్టించి స్థావర జంగమాది ప్రాణికోటిని సృష్టింప చేసి వేదములను ఉపదేశించెను. బ్రహ్మద్వారా అర్చనార్థమై శ్రీమన్నారాయణుడు విశేషముగా ఖననం చేసి వాస వ్రస్తుడైన వికసనమహర్షిని సృష్టించి అర్చనా విధానాన్ని ఉపదేశించినాడు. ఆ మహర్షి

చతుర్వేదో ద్భవైర్మంత్రైః । ఆనర్చ పురుషో త్తమమ్ ॥

నాలుగు వేదమంత్రాలతో కూడిన విధానముతో విష్ణువును ఆరాధించుచుండెను. ఈ ఆరాధనా విధానానికే వైఖానసాగమమని నామమేర్పడింది ఇది సృష్టితోనే ఆరంభమైంది. దీనికి ఆద్యంతములు లేవు.

వైఖానసేన విధినా । కేశవం సమ్యగర్చయేత్ ॥
తదర్చనం ప్రియకరం । విష్ణోః సర్వఫలప్రదమ్ ॥

అనెడి అధికార వాక్యముచే వైఖానస విధానమునకు సంబంధించిన ఆరాధన విష్ణువునకు ప్రీతికరమని తెలియుచున్నది. గర్భంలో పెరుగుతున్న శిశువునకు ఎనిమిదవ మాసంలో విష్ణువే ముద్రాధారణ చేయగలడని

గర్భే మాస్యష్టమే విష్ణుబలిం । కుర్యాద్యదా విధి ॥
నారాయణः స్వయంగర్భే । ముద్రాం ధారయతే నిజాం ॥ అని తెలుస్తుంది.
దేవస్య దక్షిణే భాగే । శ్రియో దేవ్యాస్సమీపతః ॥
శంఖ చక్రధరం సౌమ్యం । చతుర్భుజధరం తథా ॥
త్రిదండ ధారిణం । విష్ణోరర్చనాస క్తమానసం ॥
కూర్మపీఠే ప్రతిష్ఠాప్య । నిత్యం విధి తదర్చయేత్ ॥

దేవునికి దక్షిణభాగంలో శంఖచక్రములతో కూడి చతుర్భుజయుక్తుడై త్రిదండధారి అర్చనాస క్త మానసుడు వికసనమహర్షి. ఈ మహర్షియే వైఖానస ఆగమ మూలకర్త.

వైఖానస ఆగమసాహిత్యం

వైఖానస ఆగమమంతా నాలుగు అంశములతో కూడి ఉంటుంది. అందు ఒకటి "శృత్యనుకూలమార్గము", రెండు "చతుర్వేదమంత్రములతో" మూడు "శ్రీమన్నారాయణార్చన" నాలుగు "విష్ణుపదప్రా ప్తి".

కర్షణాది ప్రతిష్ఠాంతం, ప్రతిష్ఠాది అర్చనాంతం, అర్చనాది స్నపనాంతం, స్నపనాది ప్రాయశ్చిత్తాంతం వైఖానసోక్త అంశములు. వికసనమహర్షి ప్రణీత వైఖానస కల్పసూత్రం 32 ప్రశ్నలతో కూడి ఉంటుంది. ఇందు స్మార్త-ధర్మ-ప్రవర-శ్రోత అనే విభాగాలు వున్నాయి. అందు స్మార్త విభాగంలో అష్టాదశ శారీర సంస్కారాలు పంచమహాయజ్ఞాలు, పాకయజ్ఞాలు, వీటి ప్రాయశ్చిత్తాలు వివరింపబడ్డాయి. ధర్మవిభాగంలో ఆశ్రమధర్మాలు, వాన వ్రస్థాశ్రమ విధి అనులోమ ప్రతిలోమ అంతరాళ వ్రాత్యుల విధానం వైఖానసేతర కల్పసూత్రాల కంటే విశిష్టం గానూ చెప్పబడ్డాయి. శ్రౌతవిభాగంలో సోమ యజ్ఞ, హవిర్యజ్ఞాల వివరణ ఉపదేశింపబడ్డాయి.

స్మార్త విధాగంలో చెప్పబడ్డ :

అథాగ్నౌ నిత్యహోమాంతే విష్ణోర్నిత్యార్చా సర్వదేవార్చా భవతి ।

....

తస్మోద్గృహే పరమం విష్ణుం ప్రతిష్ఠాప్య సాయం ప్రాతర్హోమాంతే అర్చయతి

అనే సూత్ర వాక్యాలను అనుసరించియే భృగు-మరీచి-అత్రి-కశ్యప మహర్షుల అధికార-సంహిత-తంత్ర-కాండ అనే భేదాలతో ఆగమ సాహిత్యాన్ని నిర్మించి లోకానికి అందించారు.

అథాగ్నౌ నిత్యహోమాంతే సాయంప్రాతారతం ద్రితః।
విష్ణోర్నిత్యార్చనం కుర్యాత్ సర్వదేవార్చనంతుతత్॥
ఇతివైఖానసీ సూత్రైప్రోక్తం సంక్షిపతోఽర్చనమ్।
ఋషిభిస్తదుపన్యాసో విస్తృతశ్చసమంత్రతః॥
బహుప్రయోగో వ్యాఖ్యాతీ లోకానాం హితకామ్యయా।
కాశ్యపే నాత్రిణాచైవ మయాచైవమరీచినా।
సోఽయం తత్సూత్ర మూలత్వాత్ విధిర్వైఖానసస్మృతః॥

(క్రియా 27, 90)

చతుర్వేద మంత్రాలతో వైదిక మార్గంతో పారమాత్మిక విష్ణుసూక్త, పురుషసూక్త, వైష్ణవ మంత్రాలతో సభ్య-ఆహవనీయ-అన్వాహార్య-గార్హపత్య-ఆవసధ్య-పౌండరీకమనెడి యజ్ఞకుండాలతో హోమం వైఖానస ఆగమంలో ఉపదేశింపబడింది. అందుకే అన్ని ఆగమాలలో కెల్లా వైఖానసాగమానికి ఒక విశిష్టత ఏర్పడింది.

విశిష్టమైన వైఖానసాగమ విధానంతోనే అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు ఆదిమధ్యాంత రహితుడు చిద్విలాసుడు తిరుపులగిరివాసుడు శ్రీ వేంకటేశ్వరునకు అర్చన-ఉత్సవ-స్నపన-పుష్పయాగ-పవిత్రోత్సవాది వైదిక క్రియలన్నీ వంశపారంపర్య విధానంతో ఆచరింపబడుతూ వున్నాయి. ఈ వంశపారంపర్య విధానం ఈనాటిది కాదు. తరతరాలనుండి వస్తున్న సత్సంప్రదాయం. కొన్నివేల సంవత్సరాల పూర్వం వంశపారంపర్య వైఖానస ఆగమ విధానం గూర్చి శాసనాలలో చెప్పబడి వుంది. ఈ పారంపర్య విధానం లేకపోతే ఆగమ సాంకర్యం ఏర్పడి ఆగమాల వ్యవస్థ చిన్నాభిన్నంగా ఉండేది.

వైఖానసాగమోక్త ప్రధాన అంశాల వివరణ :

ఆచార్యః : బావాలయ-మూలాలయ భగవత్ బింబప్రతిష్ఠా పరిపూర్ణ కళావాహనాది సర్వప్రయోగజ్ఞుఃఆచార్యః ఇతి ।

అర్చకః : జ్ఞానానుష్ఠాన సంపన్నో అంతర్యాతృకాది సర్వమంత్ర న్యాసాధికార పూజాస్థానజ్ఞ అర్చకః ఇతి।

యజమానః : భగవద్భక్తః భాగవతార్చన తత్కాధ్రవణ కుతూహలో నిత్యనైమిత్తి కాద్యర్చనోత్సవకరణ సమర్థో, భగవత్పూజా సమీచీన ఋత్విక్ సంగ్రహణార్థీ, ధర్మార్థకామ మోక్షాపేకీ యజమాన ఇతి।

పాచక : భగవన్నివేదన యోగ్య పదార్థ పచనకాలే పత్రబంధన నియమిత నాసికావక్త్రః పాచకః

పరిచారికః : స్నపనాలంకారార్థ పూజాద్రవ్యాదీన్ అర్చకకర సమర్పణోద్యోగీ పరిచారకః

సభ్యాగ్నికుండః :

ఋషిష్వగ్నిషు వేదేషు। దేవేష్వపి పితృష్వపి॥
సభ్యంగతేషు ముఖ్యేఽథాత్। తస్మాత్ సభ్య ఉదాహృతః॥

పౌండరీకాగ్నికుండః :

హృత్పుండరీక జాతత్వాత్। పౌండరీకం హి తద్విదుః॥
తస్యాకారస్య కుండస్య। పుండరీక మరుచ్యతే॥

వేదాంతదేశికులవారు న్యాయ పరిశుద్ధియందు వైఖానసులను గూర్చి :

"దృశ్యంతే హ్యేతే వంశపరంపరయా వేదమధీయానాః వైఖానస సూత్రోక్త వైదిక సకల సంస్కార శాలినః, వర్ణాశ్రమధర్మ కర్మఠాః భగవదేకాంతాః బ్రాహ్మణాః" అని కొనియాడారు.

శ్రీ పార్థసారథి భట్టాచార్యులవారు :

వంశపారంపర్యంగా వస్తున్న తిరుమల శ్రీవారి ఆలయ వైఖానస ఆగమ విధానాల్ని రక్షిస్తూ అటు భక్తులకు ఇటు అర్చకులకు వారధిలా ఉంటూ సాంప్రదాయ పరిరక్షకులైన ఆగమ విద్వాంసులు ఎందరో ఎందరెందరో—వారిలో ఒక్కరు వైయాకరణ పంచానన, ఆగమవిద్వాన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన ఆగమ పండితులు కీ॥శే॥ రొంపిచర్ల పార్థసారథి భట్టాచార్యులవారు. వీరితో నా పరిచయం మరువరానిది మధురానుభూతితో కూడింది.

భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు వీరు. పుంభావ సరస్వతీరూపులు, ధీశాలి, ఆగమ సార్వభౌములు, సాహిత్య వ్యాకరణ జ్యోతిష ఆంధ్ర సాహిత్యాలలో విశిష్టమైన కృషిచేసి పాశ్చాత్యులకు తగిన విధంగా సలహాలనిచ్చి వారి అభినందనలకు పాత్రులయ్యారు. వీరు అనేక గ్రంథములను రచించటమేగాక కొన్నింటిని సంస్కరించి కొన్ని వ్యాసాలను ప్రచురించి ఉత్తమ విద్యార్థులుగా అనేకమందిని తీర్చిదిద్ది వైఖానసాగమానికి అనేక రకాలుగా సేవలందించి కృషిసల్పి యున్నారు.

తిరుమల దివ్యక్షేత్రంలో శ్రీ వైఖానసాశ్రమాన్ని నిర్మించి వైఖానస దివ్య సిద్ధాంత విపర్థినీసభ అభివృద్ధికి దోహద భూతులైనారు. వైఖానస ఆగమ విద్వాంసులలో వీరి స్థానం ఉత్కృష్టమైంది. వైఖానసులందరూ శ్రీమాన్ పార్థసారథి భట్టాచార్యులవారి అడుగుజాడల్లో నడుస్తారని ఆశిస్తూ

దేహో దేవాలయః ప్రోక్తా।
జీవో దేవస్స నాతనః॥
త్యజేదజ్ఞాన నిర్మాల్యం।
సోఽహం భావేన పూజయేత్॥

ప్రకాశంజిల్లా శ్రీవైఖానస సంఘం, ఒంగోలు

రిజిష్టర్డు నెం. 269/92

ప్రతి శ్రావణ పౌర్ణిమకు శ్రీవిఖనసాచార్యులవారి జయంతిని జిల్లా కేంద్రమైన ఒంగోలునందు పలు ప్రాంతముల నుండి విచ్చేసిన వైఖానసులు అత్యంత వైభవముగ గత 7 సం॥ల నుండి జరుపుకొన్నారు. ఆనాడు వైఖానసులలో విశిష్టులైన ఆగమ పండితులు, పౌరాణిక శేఖరులు సంఘముచే సన్మానింపబడుతున్నారు. ఒంగోలులో వైఖానస ఆశ్రమ నిర్మాణమునకై స్థల సేకరణ జరిగింది. ప్రకాశం జిల్లాలోను, ప్రక్క జిల్లాలోను దాతలు విరాళములు విరివిగా ఇచ్చినచో అనతికాలములోనే ఒంగోలు పట్టణములో వైఖానస ఆశ్రమ నిర్మాణం జరుగగలదు.

డా॥ గంజాం శ్రీనివాసమూర్తి M.B.B.S., F.C.C.P.	పరాంకుశం శ్రీనివాసాచార్యులు
గౌరవాధ్యక్షులు	ప్రధాన కార్యదర్శి
చేజర్ల వెంకట రమణాచార్యులు	శ్రీనివాసుల కృష్ణమాచార్యులు
అధ్యక్షులు	కోశాధికారి

అనుబంధము - పరిచయము

రొంపిచర్ల శ్రీనివాసాచార్యులు
విశ్రాంతాంధ్ర గీర్వాణ విద్యాపీఠోపన్యాసకుడు

శ్రీమదిత్యాది శ్రీ రొంపిచర్ల పార్థసారథి భట్టాచార్యులవారు మాయింటి పేరిటివారు, సగోత్రికులు, జ్ఞాతులును. వీరి తండ్రిగారు శ్రీమాన్ కోదండరామాచార్య పాకయాజిగారు పలువురు స్వశాఖీయులను విద్యార్థులుగా తీర్చిదిద్దిన మహనీయులు. మరియు అనేక గ్రామములు, విద్యార్థులు వెంటరా సంచరించి వివిధ వైఖానస గ్రన్థముల సేకరించి వాటి ప్రతిలిపి పుస్తకములను, శిష్యులచే వ్రాయించి తమ యింట వైఖానసగ్రన్థమాలను స్థాపించిన మహామనీషి. శ్రీవారి యనేక శిష్యులలో శ్రీమాన్ రొంపిచర్ల నరసింహాచార్యులవారు (మా తండ్రిగారు) శ్రీమాన్ ఉ॥ చ॥ శ్రీనివాస భట్టాచార్యులవారు (మా మేనమామగారు) ప్రముఖులుగా పరిగణింపఁబడినవారు. ఈ విషయమున శ్రీ పార్థసారథి భట్టాచార్యులవారి "సిద్ధాన్తాకర్త నాటకైఃఁ" అను శ్లోకమే ప్రమాణము.

లోకములో అనేక సిద్ధాన్తములు వ్యాపించియున్నవి. వాటిలో ప్రపంచము పరమాత్మనుండి యేర్పడినదని ఒకటి, మఱియొకటి శూన్యములో నుండియే ఆవిర్భవించినదనియు చెపుచున్నవి. ఈ సిద్ధాన్తములను నాటకములని వర్ణించుటవలన యథార్థములివికావని భావం. యథార్థమైన సిద్ధాన్తం మరుగుపడియుండగా దాని నుద్దీపింపజేయుటకు విఖనోముని శ్రీకోదండ రామాచార్య పాకయాజి, నరసింహ శ్రీనివాస భట్టాచార్యులుగా తన రూపమును విభజించుకొని అభిపృద్ధిలో నున్నాడని చెపుచూ ఆ మూడు రూపముల నొందిన శ్రీవిఖనోమునిని ఉపాసించుచున్నానని శ్లోకతాత్పర్యము. దీనివలన తమ తండ్రి గారి యండే గాక మా తండ్రి మేనమామ లందు పార్థసారథి భట్టాచార్యుల వారికెట్టి యపారపూజ్య భావమున్నదో స్పష్టమగుచున్నది. శ్రీమాన్ మా నాయనగారు వైఖానస సంప్రదాయగ్రన్థముల నన్నిటిని స్వయముగా తాళపత్రములపై వ్రాసి తమ జీవితమును ఋషి ఋణము తీర్చుకొనిన దానినిగ నొనర్చి ధన్యులైరి. ఆ తాళపత్రగ్రన్థములలో ఈ మధ్య అచ్చువడిన "నృసింహవాజపేయాయ"మునకు మాతృకయైన దొక్కటియే మిగిలియుండుట యత్యంత దురదృష్టము. శ్రీ మాన్ ఉ॥చ॥ భట్టాచార్యుల వారి పాండిత్య ప్రతిభా విశేషములు వారి గ్రన్థ పరిష్కరణ గ్రన్థ రచనా సమర్థతలు విజ్ఞులకు వేరుగా తెలుపనవసరములేదు. ఈ యిరువురి యనితర సాధారణ విశిష్టతను సంగ్రహముగ మనవి చేయుట సందర్భానను గుణము కాదని భావింతును.

శ్రీ మానాయనగారిని గూర్చి నేను విన్న మఱియొక విషయము : శ్రీ మదిత్యాది శ్రీపాకయాజిగారు కోపముతో అప్పుడప్పుడు భార్యను కొట్టబోవు చుండెడివారట, ఆ సమయమున శిష్యుడు శ్రీమాన్ నరసింహాచార్యుల వారు వారి యిరువురకు మధ్య నిలిచి ఆమెపై దెబ్బపడకుండ చేసెడివారట. ఇందుకామె నరసింహాచార్యులవారిని "నాయనా ! నీవు లక్ష్మణస్వామివి" అని మెచ్చుకొనెడిదని వినికిడి. శ్రీమాన్ పార్థసారథి భట్టాచార్యులవారు మాకు పరునకు అన్నగారు. ఆయన మమ్ములను తమ్ముడూ ! అనియు, వారిని మేము అన్నయ్యా ! అని పిలుచుటయు పరిపాటి. వీరి సోదరులు శ్రీనివాసాచార్యులవారు, వాసుదేవాచార్యులవారు కూడ నిట్లే మాతో సంభాషించుట అలవాటు. వీరి మరియొక సోదరుడు కృష్ణమాచార్యులగారితో నాకు పరిచయము తక్కువ.

నా చిన్నతనములో మేము ఆగిరిపల్లెయందున్నప్పుడు శ్రీ పార్థసారథి భట్టాచార్యులవారు అన్నగారితో (శ్రీనివాసాచార్యులుగారు) వదినగారితో కలిసి వచ్చి మా యింట నొక రాత్రి గడిపినారు. అదియే నేను భట్టాచార్యుల వారిని మొదటిగా చూచుట. చిత్రవిచిత్ర సంభాషణములతో వారారాత్రి గడిపి మరునాడు వెళ్ళినారు. తదుపరి సుమారు ఇరువది యేండ్ల వయస్సున మా మూడవ అన్నగారు శ్రీమాన్ రాఘవాచార్యులగారితో కలిసి ఆకులమన్నాడు వెళ్ళి వారి దర్శనము చేసితిని. ఎంతో ఆప్యాయతతో వారు మమ్ముచూచి యానాటి మధ్యాహ్నము వారి సంస్కృత శ్లోక

ముల నాకు వినిపించినారు. తదుపరి అప్పుడు నా విద్యావ్యాసంగము నుత్తరములద్వారా వారికి తెలుపుచుండెడివాడను. అందరినీ ఆకట్టుకొను మధుర సంభాషణ మాయనసొత్తు. నేను M.A. చేసిన సంవత్సరము తిరుపతిలో "ప్రశిక్షణకై" 10 మాసములున్న సందర్భమున పలుమార్లు వారిని కలిసి మాట్లాడు చుండెడినాడను. నేను కౌముది చదువుచుండగా మా మేనమామ గారు ఉ॥చ॥ శేషాచార్యులవారితో బ్రహ్మోత్సవ సందర్భముగ తిరుమల చేరి వారి యింటనే ఉంటిమి. అప్పుడు నన్ను వ్యాకరణములో ప్రశ్నించారు. నేను చెప్పిన సమాధానము నాకు తృప్తిగా లేదు. ఐనా వారు ఏమీ మరల ప్రశ్నింపలేదు. వారు విద్యార్థులను ప్రోత్సహించు మహోదారులు.

కృష్ణా గోదావరి గుంటూరు జిల్లాల నుండి ఇతర ప్రాంతముల నుండియు తిరుపతి విద్యాభ్యాసము కొరకు వెళ్ళిన విద్యార్థులకు ఆర్థికముగాను ఇతర విధములను సహాయము చేయుచుండెడివారు. అన్ని ప్రాంతములవారితో పరిచయము ప్రేమాభిమానములను పెంచుకొని "వసుధైవకుటుంబకమ్" అను సూక్తికి వారు ఉత్తమ లక్ష్యముగా చెప్పుకొనదగినవారు. తిరుపతిలోని విశ్వవిద్యాలయము ప్రారంభించిన తరువాత, అందు వైఖానసాగమశాఖను నెల కొల్పజేసి "రీడర్"గా వీరు రిక్రైరైరి. వీరి తరువాత తిరుపతిదేవస్థాన యాజమాన్యమున వైఖానసాగమను బోధించు టకుగా నన్ను పిలిచినారు. అపుడు వీరు నన్ను, శ్రీ అన్నారావు. కమీషనర్ వద్దకు తీసుకొనివెళ్ళి నాచే అప్లికేషన్ పెట్టించి ఆనాడే ఆర్డర్ తెప్పించినారు. కారణాంతరములచే నేను అచట ఉద్యోగ నిర్వహణమునకు రాజాలకున్నానని తెలుపుకొంటిని. అప్పటికి నేను ఏలూరు సంస్కృత పాఠశాలలో మా గురువుగారికి సహాయోపాధ్యాయుడుగా నుంటిని. ఆయన ఔదార్యమునకీ విషయమొక పరమోదాహరణమనుట కెట్టి సంశయమునుండబోదు. పిమ్మట కేంద్రీయ విద్యాలయములో కూడ నాకు ఉద్యోగమునిప్పింప ప్రయత్నించిరి. కాని అది సఫలముకాలేదు. వీరు శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానము వారిచే అనేక వైఖానసార్షగ్రన్థముల ముద్రింపజేయుటయేకాక కేంద్రీయ సంస్కృత విద్యాపీఠములో "రిసెర్చి వింగ్"లో వైఖానసాగమముపై రిసెర్చిచేయు శాఖనుకూడ నెలకొల్పి వైఖానసాగమ వ్యాప్తికి తదుత్కృష్టతా ప్రచారమునకు పాటుపడిన నిస్వార్థజీవి. వైఖానసాగమముపై ననేక వ్యాసములు వ్రాయుటతోపాటు, విదేశీయులయ్యును వైఖానసాగమముపై విమర్శలు ప్రాయనభిలషగలవారిని గుర్తించి వారికి కావలసిన విషయము నందజేసి ప్రపంచ వ్యాప్తముగ శ్రీ వైఖానసాగమ ప్రాశస్త్యమును వెలుగులోనికి తీసికొనిరావలెననెడి దీక్ష గలవారు. వేయేల తండ్రిగారి యాశయమును నెరవేర్చుటకై తన జీవిత సర్వస్వమును వైఖానసాగమ, వైఖానసశాఖల యభివృద్ధి కంకితమొనర్చిన త్యాగశీలి భట్టాచార్యులవారు.

భారత రాష్ట్రపతి పురస్కారమాయనకు నూటికి నూరుపాళ్ళు అర్హమైనది. తిరుమలలో నిర్మించిన శ్రీ వైఖానసాశ్రమమువారి చిరయశఃపతకము. వారు ఉద్యోగ విరమణ మొనర్చియు తిరుమలపై కలియుగదైవమన్నిధిని కొన్నాళ్ళు తల్లియలిపేలుమంగకు సన్నిహితముగ తిరుపతిలో కొన్నినాళ్ళు నివసించుచు జీవితము గడిపిన పరమ భాగవతశిరోమణి.

సుందరకాండ పారాయణ మొనర్చునపుడు, ఏవేని హృదయమును కదలించు భక్తుల చరిత్రలు చదువు సప్పుడును, వారి వదనసరసిజమునుండి ఆనందాశ్రుమరంద బిందువులు జాలువారెడివి.

వైఖానసాగమముపై వచ్చిన కువిమర్శలకు తగిన సమాధానములిచ్చియు ఇప్పించియు, చంద్రునికైన కళంకము కలదుగాని వైఖానసాగమరాకాచంద్రునకు లేశమేని మచ్చచూప నలవిగాదని చాటిన నిర్భీక పంచానను డాయన.

ముఖ్యముగా ఆంగ్లభాషా పరిచయ మాయనకనేక విధముల రాణింప నుపకరించినది.

ఆయన ధన్యజీవి. వైఖానసశాఖ శ్రీవారికి ఋణపడియున్నదనుట కెట్టి సంశయమును లేదు. ఆయన ఉత్తమర్ణుడు, మనమధమర్ణులము.

శ్లో॥ పరివర్తిని సంసారేమృతః కోవా నజాయతే।
నజాతో యేన జాతేన యాతివంశ స్సమున్నతిమ్॥

అపూర్వ భూత ఏవ్యాసౌ
నభూతో నభవిష్యతి

వైఖానసకులాఽచార్యో వైఖానసగుణాకరః ।
విశిష్టాద్వైత వాదీచ విఖనా బ్రహ్మ విత్తమః ॥౧॥

వ్యాకరణ మహాసింహశాస్త్ర వాద సుధాకరః ।
ఆగమానాం మహాకోశో బహుభాషార్థకోవిదః ॥౨॥

శాస్త్రకళా మహాప్రాజ్ఞో భగవచ్ఛాస్త్ర సారధిః ।
కల్ప సూత్రార్థ వ్యాఖ్యాతా శ్రీ భాష్యామృత వాహకః ॥౩॥

పార్థసారధిరాచార్య స్సాక్షాన్నో విఖనో మునిః ।
వయోరూపగుణైర్యోగీ మణి స్సంసార సాగరే ॥౪॥

తాతాచార్య గుణ్యాహర్తో (ఉ) భయాగమ మహాసుధీః ।
రామబాణోక్త సారస్య పరమార్థార్థ బోధకః ॥౫॥

కులపత్నిర్థవేదవ్య వైఖానస కులాశ్రమే ।
అపూర్వ భూత ఏవ్యాసౌ నభూతో నభవిష్యతి ॥౬॥

రాష్ట్రపతి కరోపాత్తాఽఽ చార్య సత్కార సత్కృతమ్ ।
కీర్త్యతేక్ష్మ కులం సర్వం సదాఽఽ చంద్రార్క భూతలమ్ ॥౭॥

ప్రథమోఽసౌ మహారాజ్ఞా సత్కృతోఽస్తి కులోత్తమః ।
ద్వితియోఽహం తధాఽస్య స్మృత్యంజలి పరస్సదా ॥౮॥

కృతార్థాస్యజని ర్భూమౌ కృతార్థం స్వకులంచనః ।
సదాఽరాధ్యః కులాచార్యః కులజానాం మహాముని ॥౯॥

వేంకటేశకృపా కృష్ట కీర్తికాయేన శోభతామ్ ।
శతవర్షోత్స వేనాఽసౌవర్ధేతాఽ వసుధాతలమ్ ॥౧౦॥

ఏవమ్

ఆచార్యాణాం ప్రశిష్యః

పరాశరం వేంకట నరసింహాచార్యః

గుంటూరు

శ్రీమాన్ రొంపిచర్ల పార్థసారధి భట్టాచార్యులవారి

శ త జ యం త్యు త్స వ ము న కు శు భా కాం క్ష లు

శ్రీనివాస్ విజన్ కేర్ సెంటర్

అత్యంత ఆధునిక పరికరములతో

బ్రిలీవ్ మరియు అమెరికన్ కాక్స్ట్ పరీక్షలు.



శ్రీనివాస్ మేడపైన
మెయిన్ రోడ్, తెనాలి-1
ఫోన్ 23379

1st ఫ్లోర్, రామమందిర్ బిల్డింగ్స్
ఏబూరు రోడ్, విజయవాడ-2
ఫోన్ 435272

మీకు
మంచి చూపు, రూపు
ఇవ్వగల దృష్టి పరీక్ష మరియు
కాంటాక్ట్ లెన్స్ నిపుణులు

60 సంవత్సరాల అనుభవంతో
అన్ని రకాల కళ్ళజోళ్లు
తయారుచేసి ఇచ్చు ప్రఖ్యాత సంస్థ.....

కండ్లజోడుతో

కాంటాక్ట్ లెన్స్‌తో



శ్రీనివాస్ ఆప్టీషియన్స్

H.O. మెయిన్ రోడ్
తెనాలి-1
మంగళ, గురు, శని

B.O. 1st ఫ్లోర్, రామమందిర్ బిల్డింగ్స్
ఏబూరు రోడ్, విజయవాడ-2
సోమ, బుధ, శుక్ర

తేడా చూడండి.

Batti

సోల్ ప్రొప్రయిటర్ :

డాక్టర్ రత్నాకరం శ్రీనివాసాచార్య

శ్రీ వైఖానసార్చన - గ్రామాభ్యుదయ కారకము

శ్రీమాన్ పెద్దింటి కేశవస్వామి
మండపాక (ప॥గో జిల్లా)

గ్రామాభ్యుదయ కారకమైన-ఆలయార్చన

శ్లో॥ దేహో దేవాలయః ప్రోక్తః। జీవో, దేవః సనాతనః॥

అనే సూక్తి ప్రకారంగా యీ పాంచ భౌతిక దేహమే దేవాలయమని, యీ శరీరములో వుండే జీవుడే సనాతనుడైన ఆదిదేవుడు పరమాత్మ స్వరూపుడని భావము.

యీ దేహానికి, దేవాలయానికి పోలికలు, ఇలా ఆగమ శాస్త్రజ్ఞులన్నారు.

శ్లో॥ "శిఖరం శిరయిత్యాహుః। గర్భగేహం గళంతథా। మండపం కుక్షిరిత్యాహుః।
ప్రాకారం జానుజంఘయోః। గోపురం పాదమిత్యాహుః। ధ్వజం జీవనముచ్యతే॥"

శ్రీ వైఖానసాగమంలో యీ దేవాల యాంతరార్థాన్ని కమలాలయంగా వర్ణించారు.

శ్లో॥ "జలం విమానం ధ్రువబేర కందం। కుర్చంతునాళం। కుసుమంతు కౌతుకమ్।
బల్యుత్సవస్నాపన, పత్రకాణి। దేవాల యోయం కమలాలయః స్యాత్॥"

ఎంతో అంతరార్థముతోనూ, పరమార్థ దృష్టితోనూ, పరార్థ సరంగానూ గ్రహించిన ఋషీశ్వరులు, యీ ఆలయ నిర్మాణాన్ని, అర్చనాది విధానాలను రచించి తాము చరితార్థులగుటయేగాక, ఆ దేవాలయములను సందర్శించిన వారికీ, ఆ దేవాలయ పరిపాలకులకు, ఆచార్యార్చక పాచక పరిచారాదులకు, ఆ దేవాలయ, పునరుద్ధారకులకు ఉత్కృష్ట ఫలితాన్ని మహర్షులు నిర్ణయించినారు.

శ్లో॥ విష్ణ్వర్చా రహితేగ్రామే। విష్ణ్వర్చారహితే గృహే।
నకుర్యా దన్నపానాని। నతత్రదివ సంవసేత్॥

ఆకారణంగానే మన పవిత్ర భారతదేశంలో, విష్ణ్వాలయమో, శివాలయమో। రామమందిరమైనాగాని ప్రతి గ్రామంలోనూ ఉండి తీరుతుంది.

తాను స్వయంగా, స్వగృహంలోనే భగవంతుని ఆరాధించుకుంటాను గదా! మరి ఆలయాని కెందుకు వెళ్ళాలనుకుంటారేమో!

శ్లో॥ "స్వార్థం గృహార్చం ప్రోక్తం। పరార్థంత్వాల యార్చనమ్।
పరార్థం స్యాజ్జగచ్చక్షుః। స్వార్థం స్యాద్గృహ దీపికా॥"

అన్నారు ఆగమశాస్త్రజ్ఞులు. తనకూ, తన కుటుంబానికీ మాత్రమే ఫలితాన్నిచ్చేది గృహ దేవతార్చన. తమకు మాత్రమేగాక, ఆ రాష్ట్రములోని, ఆ గ్రామములోని రాజులకు ప్రభువులకు ప్రజలకు ఫలితాన్ని కలుగజేసేది, పరార్థమైన యీ ఆలయార్చన. తన ఇంటిలో వెలిగించుకున్న దీపము, తన ఇంటికి మాత్రమే కాంతి నివ్వగలదు. ఆలయార్చన జగచ్చక్షువు, సూర్యతేజస్సు వంటిది. ఎన్ని దీపాలు వెలిగించుకున్నాగానీ ప్రతి జీవరాశికీ, సూర్య తేజస్సు అవసరమే గదా! ఆలాగే గృహార్చన, ఆలయార్చన ఫలితాలు అందరకూ అవసరమైనవేకదా! "గృహే। దేవాయతనంవా భక్త్యా భగవంతం నారాయణ మర్చయేత్॥"

అనే సూత్రవాక్యానుసారం గృహార్చన మొనరింపనివారు సహితమూ ఆలయార్చనవల్ల సత్ఫలితాన్ని పొందగలుగుతారు.

శ్రీ వైఖానసాగమం ప్రకారంగా యీ దేవాలయాలు ఐదు రకాలుగా నిర్ణయించారు. "స్వయం వ్యక్తం, దివ్యం, ఆర్షం, పౌరాణం, మానుషమితి" పంచస్థానాని భగవతః కృపయానుగృహీతాని" యత్రస్థానే భక్తాను

కంపయా భగవాన్ స్వయమేవా విర్భవేత్స్వయం వ్యక్తం. 2) బ్రహ్మరుద్రాది ప్రముఖైః ప్రతిష్ఠితం దివ్యం, 3) ఋషిభిః ప్రతిష్ఠితమార్షం 4) పురాణ సిద్ధం పౌరాణం 5) మనుష్యైః ప్రతిష్ఠితం స్థలం మానుషమితివదన్తి."

"స్వయం వ్యక్తం సర్వలోక సమృద్ధిదం । దైవికంశతయోజన పుణ్యదం ।
ఆర్షికం చైవ పౌరాణం పంచయోజన పుణ్యదమ్. ।
మానుషం యోజనాదర్వాత్ । జనానామేవ పుణ్యదమ్ ।
సర్వత్రేతేషు వైఖానస శాస్త్రోక్త మార్గేణ నిత్యమర్చయన్తః ।
పునరావృత్తిరహితం పరమం పదమాప్నువన్తీతి బ్రహ్మవాదినోవదన్తి॥"

యీ దేవాలయాలలో శైవాగమం ప్రకారం, కారణాగమం ప్రకారం శివాలయములలోను, శ్రీ వైఖాన సాగమం ప్రకారం, శ్రీ పాంచరాత్రాగమం ప్రకారం విష్ణ్వాలయములలోను, అర్చనా విధానం, అవిచ్ఛిన్నంగా సాగుతూనే యుండును. యీ అర్చనా విధానంగా, గావించు యజమానులకు, భక్తులకు, సహకుటుంబముగా క్షేమ, స్థైర్య, ధైర్య, వీర్య, విజయ, అభయ, ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధిగానూ, ఆ గ్రామంలో వుండే సమస్త, భక్త జనులకూ, వ్యాధి, చోర, అగ్నిభయ, దుర్భిక్ష, అతివృష్టి, అనావృష్టి, రాజబాధాది సర్వోపద్రవములు శాంతించి, సమస్త సన్మంగళములు కలుగజేయడమేగాక పునరావృత్తి రహితమైన మోక్షప్రాప్తిని కలిగిస్తాయి. శ్రీస్వామివారిని దర్శించినవారు తపవంతు అర్చనా ఫలితాన్ని పొంది, సుఖ సంపదలతో తులతూగుతారు.

వృద్ధులూ బాలురూ వ్యాధి పీడితులూ, అశక్తులూ, ప్రతి నిత్యం శ్రీ స్వామివార్ని దర్శింపలేకపోయిన వారికి కూడా, ఆ ఫలితాన్ని స్వయంగా, తానే పంచి యివ్వాలనే ఉద్దేశ్యంతో, పండుగులలోను, పర్వదినములలోనూ విశేషార్చనలు పొంది, విశేష కళలతో శోభాయమానంగా వుండే దివ్యమూర్తి భక్త జనాన్ని తరింపజేయుటకు గానూ,

శ్లో॥ "సంసారనిగళైర్బద్ధాన్। ఖంజాంశ్చోద్ధర్తు ముత్సకాత్ ।
గ్రామోత్సవమిషేణైవ దర్శయిష్యతి కేశవం."

గ్రామోత్సవం ద్వారా భక్తజన సన్నిధానానికి, పండుగ పర్వాలలో స్వయంగా విచ్చేయగా, దివ్య కళలతో శోభిల్లు ఆ దివ్యమూర్తిని సేవించుకుని అర్చనా ఫలితాన్ని అనుభవించగలుగుతారు.

శ్లో॥ "అలంకారమిషేణైవ చిత్తవృత్తి నిరోధనమ్
కార యిష్యతి సర్వేషాం తారతమ్యం వినాహరేః॥"

ఆచార్యవర్యులు శ్రీయః పతిని, వస్త్రాభరణ. పుష్పమాలికాది పరికరములతో, మనోహరమగునట్లు అలంకరించి, ఆ దివ్యాలంకార, సందర్శ నార్థమను మిషతో, పండిత పామరులందరినూ ఆహ్వానించి, వారి వారి మానసములు చలింపక, స్వామివారియందు లగ్నమైయుండునట్లు జేసి తారతమ్యములేక అందరకూ మోక్షార్హతను కల్పించుచుండెను. ఆ దివ్యాలంకారశోభితుడై వేంచేశియున్న స్వామివారిని సేవించుట తోడనే ఆ అలంకార సేవా భాగ్యము, నేత్ర గోళముల ద్వారా అనుభవించుచు, ఏకాగ్రమానసులై భగవదనుగ్రహప్రాప్తులు కాగలరు. (ఆచార్య వైభవమ్).

ఆలాటి ఉత్కృష్ట ఫలితాన్నిచ్చే దేవాయతనములను, ఆధ్యాత్మిక చింతనతో ప్రతి గ్రామము, పట్టణము పల్లె, వాడవాడలా, ఆలయ నిర్మాణాలు పునరుద్ధరణలు ఉదారులయిన మహనీయులచే జరిపించబడ్డాయి.

"స్వయంతీర్ణః, పరాంతారయతి" అనే వ్యాయంచేత, తాము తరించుటయేగాక భావితరం వారికి కూడా ఆలయార్చన ఫలితాన్ని అందజేసిన మహనీయులు, ఋషి పుంగవులు ప్రాతఃస్మరణీయులు కదా !

సమస్త సన్మంగళానిభవన్తు

Akulamannadu Rompicharla Parthasarathi Bhattacharya
Gentle Teacher, Noble Spirit

by
G. R. WELBON
University of Pennsylvania
Philadelphia, U. S. A.

It was the distinguished Sanskritist Dr. V. Raghavan who first introduced my wife and me to A. R. Parthasarathi Bhattacharya early in September, 1967. We three had gone together by train from Madras to Tirupati to attend a function at the Kendriya Samskrita Vidyapitha. In the evening, following those ceremonies, Dr. Raghavan proposed that we "go up Hills" together so that he could have *darsan* of Lord Venkateswara. Raghavan entered the Temple, leaving my wife and me to stroll along East Mada street, pausing here and there to examine the bright treasures displayed in several shops. When Raghavan returned from within the Temple he was accompanied by a tall and quite slender, elderly gentleman, whose delicate features and gentle smile were immediately and profoundly arresting. This was Sri Parthasarathi Bhattacharya, who, as Dr. Raghavan was to tell us during the swift and rather harrowing taxi ride back down the ghat road, was the foremost authority on the literature and traditions of the Vaikhanasas.

Although I had earlier spent a year living at and studying the Alakiyanambirayer-swami Kovil, a Vishnu Temple at Tirukkurungudi in far southern Tamilnadu, where I knew the rituals were conducted according to the Vaikhanasa samhitas (and to which I would be returning within a few days for another year of study), I was initially not so much taken by Parthasarathi's potential significance to my research as I was by his quiet and gracious manner. I had seen immediately a strength and nobility of character and a peacefulness of spirit that were all the more noteworthy in a person apparently so frail. A remarkable man, my wife and I agreed as we talked about our very brief meeting with him. For the first time that I could remember, I found myself speaking about a person as having "saintly" qualities. I resolved that I must come to know him better.

Months later, in winter, 1968, my thoughts more and more frequently returning to the man I had met for only a few minutes, I began to correspond with Parthasarathi to ask if I could go to Tirupati to spend some weeks with him in early summer. Receiving his cordial response and helpful assurances from the Registrar of Sri Venkateswara University that we would be able to let a flat in the University's faculty quarters for 6 weeks, my wife and I journeyed north to Tirupati in June, 1968, for our eagerly anticipated reunion.

Those weeks spent with Parthasarathi in May and June, 1968, at the conclusion of a year's leave from my university in the U. S. seemed no more than a few hours. The distinguished Dutch scholar, Teun Goudriaan at the University of Utrecht (whose masterly translation into English of the *Kasyapajnanakundah* [1966] is a crucial milestone in Vaikhanasa and general agamic studies), had sent me a draft outline of a bibliography of Vaikhanasa literature, and it was on the subject of expanding and correcting this bibliography that Parthasarathi and I spent much of our time together. Listening to his patient-measured and thoughtful responses to my many and varied questions, convinced me that I wished to return to spend more time with him at the earliest possible opportunity.

That opportunity only came 6 years later, when my wife and I, accompanied by our then 5-year-old son, returned to Tirupati, in August, 1974, to spend one year studying further with R. Parthasarathi Bhattacharya, this noble man whose great learning was

matched by the greatness of his spirit. The months in Tirupati, from Autumn, 1974, to Summer, 1975, were crowded with adventures of the mind and heart. The cordial assistance of the SVU Vice-Chancellor and Registrar was matched by the warm hospitality of the esteemed Dr. E. R. Sreekrishna Sarma and his colleagues in the SVU Department of Sanskrit, who welcomed me into their midst as Visiting Research Fellow in Sanskrit. And it was at that time that I first became acquainted with two other eminent scholars who were to become my close friends and valued advisors, the lamented Dr. D. Sridhara Babu and the noted Sanskrit scholar M. Srimannarayana Murthy, now Director of the SVU Oriental Research Institute.

But surrounded and unfailingly supported by distinguished scholars at SVU though I was, it was always to Parthasarathi Bhattacharya that I was most profoundly drawn. Sometimes the journey to sit at his feet was a bit uncomfortable. I and my little family resided adjacent to the University Guest House on the SVU campus, and a day of study with Parthasarathi usually would begin in the darkness before dawn as I would start the trek from my residence back to the town along the Chittoor Road in order to take an early morning bus up the Hills to meet with Parthasarathi at the Vaikhanasa Asram on West Mada Street in Tirumala. It was not a common sight in those days to see a foreigner making that trip, far less a foreigner garbed in *vesti;* and I was much scrutinized on every occasion by my fellow passengers. Somewhat to my surprise, however, that attention, which would otherwise have made me uncomfortable, was not distressing We were all pilgrims. All proceeding to the holy presence of Lord Venkateswara. But I enjoyed also the prospect of sitting with Parthasarthi Bhattacharya, distinguished servant of Balaji's, who would kindly and patiently help me to learn more about the sacred ways and rituals.

As the minutes of our first meeting in 1967 and the weeks of our second encounter in mid-1968, those months in 1974 and 1975 raced past, and the time for departure arrived to find me still with more questions to ask, points to learn. Among my most precious possessions remain those audio tapes on which I recorded Parthasarathi's reflections in his own voice of his life and adventures and of his accounts of Tirupati's history from decades before. From the materials in these tape-recordings I am writing a lengthy chapter on the life and achievements of Parthasarathi Bhattacharya, a chapter which will appear in the more general volume on Vaikhanasa traditions on which I have worked intermittently for more than 3 decades and will shortly be ready for publication.

I have frequently thought about the singular privilege I have enjoyed because of Parthasarathi's willingness to spend so many hours with me as my teacher. To be sure, there is an unusual scholarly chain in which I am one small link. More than 3/4 of a century ago, in the 1920's, the Dutch Sanskritist, Willem Caland, a renowned scholar of Vedic traditions, wrote that he had received correspondence and text materials from a young pandit in South India – a Parthasarathi Ayyankar. Caland not only openly expressed his gratitude for the assistance he received from this Indian scholar but also demonstrated it in his seminar studies and translations of Vaikhanasa materials. Among Caland's own students in the Netherlands was the noted Sanskritist, Jan Gonda, and it is clearly from Caland that Gonda learned about and became intrigued with Vaikhanasa traditions. Several of Dr. Gonda's publications demonstrate this interest, and they also have advanced the general knowledge of the Vaikhanasas in Europe and elsewhere outside India. Gonda regularly included readings from Vaikhanasas texts in his University courses on Sanskrit. At one period, Gonda's advanced Sanskrit class included 3 individuals who would become

major figures in Sanskrit scholarship in their own right. These classmates were Jan Heesterman, J. A. B. van Buitenen, and Ludo Rocher. Van Buitenen was my own Sanskrit teacher, and Ludo Rocher has been my distinguished senior colleague at the University of Pennsylvania.

And so there is a *parampara* that links me to Willem Caland, and, through it, there was a connection with R. Parthasarathi Bhattacharya even before that night in 1967 when he and I first met. Caland never had that pleasure. It was I, 40 years and more after Parthasarathi first wrote to Caland, who was able to try to express for myself and for a lineage of scholarship thinks and appreciation to this great scholar.

More than these interesting historical connections, and more even than the invaluable teachings which he so freely shared with me, it is the experience of having sat with Parthasarathi Bhattacharya that is singularly important to me. Because, beyond his great learning in *Vyakarana* and *agama* and his command of Vedic and Vaikhanasa traditions, Parthasarathi lives vigorously in my heart and memory as that very rare embodiment of virtues and grace which we all usually must be content merely to read about. I am pleased to think of him always as that most special uncle whose gentle and enlightened ways have been so important for my own life.

I join in spirit all of you who celebrate this Birth Centenary of A. R. Parthasarathi Bhattacharya. Together, as we honour his memory both in our rememberances and in our efforts to live in the light of his enlightened and gentle example, we will celebrate his accomplishments for all times to come.

*

పార్థసారథి భట్టాచార్యులవారి శతజయంత్యుత్సవ శుభాకాంక్షలతో !

స్థాపితం : 1973 ఫోన్ : 2583

శ్రీనివాదయ

టైప్ ఇన్స్టిట్యూట్ అండ్ మ్యాగ్నకాపీస్

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడినది)

ఉయ్యూరు-521165 కృష్ణాజిల్లా (A. P.)

ప్రిన్సిపాల్ :

వి. సేతుమాధవ్

ప్రగతిబాటలో పయనిస్తున్న ప్రకాశంజిల్లా ఎంప్లాయీస్ & ప్రొఫెషనల్స్ అసోసియేషన్, ఒంగోలు

శ్రీవైఖానస సంఘం ఒంగోలునకు అనుబంధముగా ది. 27-12-92 న వైఖానస ఎంప్లాయీస్ & ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఒంగోలులో స్థాపించబడినది. ఈ సంస్థ వైఖానసులలో ప్రముఖ ఆగమ పండితులను, వైద్య రంగంలోను, విద్యా రంగంలోను, కళా రంగంలోను విశిష్టసేవ చేసిన వారి కృషికి గుర్తింపుగా సంఘ వార్షికోత్సవం రోజున వేదికపైన సన్మానిస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానపు ఆగమ పాఠశాలలో చివరి సంవత్సరం ఆగమాధ్యయనం చేయుచున్న వైఖానస విద్యార్థులకు మరియు ప్రకాశం జిల్లాలో 7వ, 10వ తరగతులలోను, ఇంటర్, డిగ్రీ స్థాయి వరకు మరియు పోస్టుగ్రాడ్యుయేషన్‌లో అత్యంత ప్రతిభ గల వైఖానస విద్యార్థినీ విద్యార్థులకు దాతల విరాళములతో రజిత పతకములు ఇస్తున్నారు.

డా॥ గంజాం శారంగపాణి M.S.,D. Ortho గారి జ్ఞాపకార్థం వారి సతీమణి ఇచ్చిన విరాళమును మూలధనముగా ఫిక్స్‌డ్ డిపాజిట్‌చేసి దాని మీద వచ్చు వార్షిక వడ్డీని పేద వైఖానస విద్యార్థులకు అందజేస్తున్నారు.

ప్రకాశం జిల్లాలో వున్న 54 మండలములలో 33 మండలములలో మాత్రము వైఖానసులు వున్నారు. ప్రతి గ్రామములో వైఖానసుల సమాచారం సేకరించి "ప్రకాశంజిల్లా వైఖానస జనదర్శిని" అను పేరున పుస్తకముల రూపంగా తేవటం జరిగింది. తద్వారా వైఖానసులలో వధూవరుల సమాచారం అందుబాటులోకి వచ్చింది. ఈ విధమైన వైఖానస ప్రజోపయోగమైన కార్యక్రమాలను చేపట్టి జిల్లాలోనే కాక పక్క జిల్లాలలో కూడా ఈ సంస్థకు గుర్తింపు వచ్చినది.

ప్రతి జిల్లా కేంద్రములలో వైఖానస సంఘములు స్థాపించి వాటికి అనుబంధముగా మనలోని ఉద్యోగులు మరియు వివిధ వృత్తులలోనున్న వైఖానసులు కలసి వైఖానస ఎంప్లాయీస్ & ప్రొఫెషనల్స్ అసోసియేషన్ స్థాపించి మన సమస్యలు పరిష్కరించుకొనుటతోపాటు మన శాఖీయులను చైతన్యవంతులుగా చేయుట అత్యంత అవశ్యము.

నారాయణం శ్రీనివాసాచార్యులు B.Sc., B. Ed.
అధ్యక్షులు

నల్లూరి రంగనాధాచార్యులు
కార్యదర్శి

ఎన్. వి. రమణాచార్యులు M.A. Lit.
ఉపాధ్యక్షులు

ఎన్. యస్. ప్రభాకర్
కోశాధికారి

సవినయ మనవి

డాక్టర్ దీవి కోదండరామాచార్యులు L. I. M.,
వణుకూరు (కృష్ణాజిల్లా)

శ్రీమాన్ పండిత పార్థసారధిభట్టాచార్యులుగారు మాన్యులలో మాన్యులు. వైఖానస ఆగమ నిష్ణాతులు వైఖానస ధర్మ సిద్ధాన్త ప్రబోధకులు, వ్యాకరణ కేసరి. అట్టి మహనీయుని శతజయంతి ఉత్సవము ఆ పుణ్య పురుషులు జన్మించిన కృష్ణజిల్లాలో. కృష్ణవేణీనదీ తీరమున గల విజయవాడలో, వారి ఆరాధ్యదైవమయిన శ్రీ శ్రీనివాసుని (లబ్బీపేట శ్రీ వేంకటేశ్వరస్వామి) సన్నిధిలో, వారిచే స్థాపింపబడి వారి మనోభీష్టమునకు ప్రతిబింబ మయిన శ్రీవైఖానసదివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ తిరుమలవారి ఆధ్వర్యమున జరుపుకొనుటయు జయంతి సభకు దక్షిణ దేశమందలి, తమిళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములలో గల ఆగమ ఆచార్యులను, వేదశాస్త్ర పండితులను వైఖానస నిపుణులను ఆహ్వానించి, సమ్మానించి సత్కరించుట చాలా ముదావహము. వైఖానసజాతికిది గర్వ కారణము. సంఘటిత శక్తిగా రూపుదిద్దుకొనుటకు ఇదొక తార్కాణము.

శ్రీ భట్టాచార్యులువారు ఆగమ వాచస్పతులు, వినయభూషణులు. ఆయన వ్యక్తిత్వము అనన్య సామాన్యమైనది వారి పాండిత్యము. సర్వజన సమ్మాన్యమైనది. ఎర్రటి గులాబీ, తెల్లటి మల్లెల, ఆకుపచ్చని సంపెంగ వోలె కీర్తి పరిమాణాల ఘుమాయింపుతో, విజ్ఞాన జగతి మనసును కింపును ఘటించెడి భట్టాచార్యులు వారి జీవిత మెంత బృహత్తరమైనదో అంత గంభీరమైనట్టిది. ఆయన నిర్భయుడు. సారస్వతలోక సంచారులకందరికి ఆయన సన్నిహిత బంధువు. ఆయన సంపన్న కుటుంబీకుడుగాదు. మనసా, వాచ; కర్మణా వేదతన మెరుగని జ్ఞాన శ్రీమంతుడు. శ్రీవారి జీవిత ధ్యేయములు రెండే రెండు. మొదటిది తిరుమల పుణ్యక్షేత్రమున శ్రీవైఖానసుల దివ్యా శ్రయముగానొక మహదాశ్రమమును నిర్మించుట. రెండవది వైఖానస ఆగమ సంస్కృతీ పరిరక్షణ, వికసన సూత్ర వ్యాప్తి. ఈ రెండును వారి జీవిత రధ చక్రాలు. బుధులు మెచ్చిన కర్తవ్య పథమువెంట పై రధము నడిపిన రధ సారధి మన పార్థసారధి భట్టాచార్యులు వారు. వారి సర్వస్వము ఈ రెండు ఆశయముల సాఫల్యమునకు ధార పోసిన మహత్యాగధనులు.

వారి ప్రవృత్తి వారి వైదుష్యము, వారి వక్తృత్వ ప్రతిభ వైఖానస భగవత్ శాస్త్ర గ్రంథ రహస్యముల సుద్ఘాటించుటకే ఉపయోగపడినది. వారి సత్తువ సర్వము వైఖానస ఆశ్రమ నిర్మాణ కార్యకలాపములందే కరిగి పోయినది. వారి జీవితరీతి అంతయు సకలజన శిరోధార్యమైన ధర్మనిష్ఠకే అంకితమై విలసిల్లినది శ్రీ భట్టాచార్యులు వారు మదరాసులోనున్న సమయమున "ఈగా వారి పాలెము" "బాలకవి" శ్రీమాన్ దీవి శేషాచార్యులు గారిని కలిసి వారు నడుపుచున్న 'కణాకల్పవల్లి' అను గ్రంథమాలను, వైఖానస సంఘీయుల అభ్యుదయము నెలుగెత్తి చాటుటకై ఆ మహనీయుడు "శ్రీ వైఖానస" పత్రికను ప్రచురించుచున్నాడని తెలిసి శేషాచార్యులవారి కృషిని మనసారా అభినందించి ఆపుసరమైన సహాయమును, తన శక్తి మేరకు తానొనర్ప సంసిద్ధముగనుంటినని వారిని ప్రోత్సహించిరి.

ఏది ఏమైనను, శ్రీమాన్ పార్థసారధి భట్టాచార్యులు, శ్రీమాన్ శేషాచార్యులుగారల మధ్య ఏర్పడిన కలయిక శ్రీవైఖానస సంఘమున కొక విధమైన దివ్యదీప్తిని సంతరించి పెట్టినదన్నమాట మాత్రము సత్యము. బాలకవిగారు నిర్యాయణమైన పిదప వారి తమ్ములు డా॥ దీవిరంగాచార్యులుగారు జీవించియున్నంత కాలము ఈ ఉద్యమము కుంటుపడక నడచినది. ఇటుల శ్రీ భట్టాచార్యులవారి రెండు జీవితాశయముల సాధనకు రెండు సాధ నములు, ఒకటి ఆశ్రమ నిర్మాణము- రెండు వైఖానస పత్రిక వైఖానస గ్రంథమాలా ప్రచురణలు. తన సంకల్పము నవ్య విధానమున సముజ్వలముగా విరాజిల్లురనెడి స్థైర్యము భట్టాచార్యులుగారి మనస్సునందు స్థిరపడినదనుటకు సందేహము లేదు.

ప్రముఖ సంస్కృత భాషా పండిత శిరోమణిగా వైఖానస ఆగమశాస్త్ర విజ్ఞానఖనిగా, కవికులరత్నముగా వ్యాకరణవిద్వజ్జలనిధిగా సహృదయ సరసహృదయానందాను సంధాన ప్రతిభమయ, సారస్వత మూర్తిగా, మనసుగల మనిషిగా, దేశ విదేశీ విబుధవర్గ సమాభినందనలకు పాత్రుడై భట్టాచార్యులువారు కీర్తిశేషులైనారు.

ది. 28-2-1948 తేదీన శ్రీవారి పరిచయ భాగ్యము కలిగినది. ఆ రోజు పుదయం మద్రాసులోని రాజాజీ హాలునందు శ్రీవారి పాద పద్మముల స్పర్శ నాకు లభించుటగా జీవితములో ఒక మరుపురాని మధురాతిమధురమైన ఒక అనుభూతి. ఆ మహనీయుని ఆశీర్వచన ఫలమే నేటి నా శ్రేయస్సుకు కారణభూతము.

అట్టి మహనీయులు ఏ దివికేగినను వారికి ముసుళిత హస్తములతో శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం తాను కలలు గని భావించిన పగిది సృజించుకొనిన శ్రీవైఖానస ఆశ్రమము నేడు ఆ మహనీయుని ఆరాధన ఆలయము. తన ప్రతిభనంతను ధారపోసి సాధింప నాకాంక్షించిన స్వసంఘాభ్యుదయమే వారి అంతిమ ఆశయం.

శ్రీ భట్టాచార్యులువారు నిర్మించిన ఆశ్రమము దురదృష్టవశాత్తు, రూపురేఖలు లేకుండా మనకు దూర మయింది. కాని వారి ఆత్మ ఆశయములు దూరం కాలేదు. ఇందుకు సాక్షిగా శ్రీవైఖానస దివ్య వివర్ధినీ సభవారు తాతగారు నిర్మించిన ఆశ్రమమునకు అనతి దూరంలో శ్రీ విఖనస ట్రస్ట్‌వారి అండదండలతో ఎన్నో వ్యయ ప్రయాసలకులోనై చక్కటి మహదాశ్రమమును నిర్మించి శ్రీ భట్టాచార్యులు వారి ఆశయసిద్ధిని, ఆత్మశాంతిని కలుగజేసిరి. స్వశాఖీయులకు ఆశ్రయ వసతి కల్పించిరి. అందులకు శ్రీవైఖానస దివ్య సిద్ధాన్త వివర్ధినీ సభ అధ్యక్షులు శ్రీమాన్ అర్చకం రామస్వామి దీక్షితులుగార్కి కార్యదర్శి శ్రీమాన్ దీవి విఖనసాచార్యుల వారికి వారి కార్యవర్గ సభ్యులకు నా కృతజ్ఞతాపూర్వక నమస్కారములు సవినయముగా అందజేయుచున్నాను. ఇందొక నిగూఢమైన సత్యమొకటి కలదు. సభకు సెక్రటరీ పదవి నలంకరించినది మొదలు నేటివరకు శ్రీమాన్ విఖన సాచార్యులు గారి సేవా పరంపరలు వారి కార్యదక్షతకు అకుంఠిత దీక్షకు, శ్రీమాన్ తాతగారి ఆశయాలపై వారు చూపించిన శ్రద్ధ భక్తులకు స్వశాఖీయులకు సేవలందించుటలో వారు చూపిన సేవాతత్పరతకు వారికివే మా జేజేలు. సవినయ పూర్వక వందశతంబులు. వారు సల్పిన ఎన్నో సత్కార్యములలోన గ్రేసరమైనట్టిదీ యాశ్రమ నిర్మాణ కృషి. వారి కీర్తి ఆచంద్రతారార్కముగా విరాజిల్లుగాక.

వైఖాసనపత్రిక. ఈ పత్రిక కారణాంతరములచే మద్రాసునుండి పశ్చిమ గోదావరి జిల్లా అమలాపురము నకు మార్చబడినది. ఏ ఆశయ సిద్ధికై పత్రికా ప్రచురణ శ్రీవారు స్వీకరించినారో తదాశయ సిద్ధికై శ్రీవారి కృషి సాఫల్యమున అమలాపురం వైఖానస మండలివారు శ్రీమాన్ పెద్దింటి అప్పలాచార్యుల వారి ఆధ్వర్యమున శ్రీమాన్ చల్లపల్లి భాస్కర రామకృష్ణమాచార్యులుగారి సంపాదకత్వములో కొంతకాలముగా పత్రిక సాగినది. కాని దుర దృష్టవశాత్తు అదికూడా కుంటుపడినది. కొలది కాలము వెలుగులోనికి పత్రికను నడిపిన శ్రీమాన్ పెద్దింట అప్పలా చార్యులుగారు కుండలేశ్వరం, కొత్తలంక శ్రీమాన్ చల్లపల్లి భాస్కరరామకృష్ణమాచార్యులుగారు అభినందనీయులు. వారికి నా కృతజ్ఞతలు.

తదుపరి పత్రికను పునరుద్ధరించుటకు స్వశక్తి యుక్తులను ధారపోసి కృషి సల్పి, సఫలీకృతులయిన కొరుకొండ వాస్తవ్యులు శ్రీమాన్ డా- పెద్దింటి సీతారామ భార్గవగారు సదా అభినందనీయులు. వారి కృషి సర్వాంగ సుందర స్వరూపము సంతరించుకొని పరిపూర్ణమై పండెననుట కీరోజు వెలువడిన భట్టాచార్య శతజయంతి ప్రత్యేక సంచిక ఒక ప్రత్యక్ష సాక్ష్యము.

వారికి సహకరించిన పత్రిక కమిటీ సభ్యులు. శ్రీమాన్ డా॥ వేదాంతం రామకృష్ణమాచార్యులు, విజయవాడ, శ్రీమాన్ అగ్నిహోత్రం రంగాచార్యులుగారు వాజీపేన్, విజయవాడ, శ్రీమాన్ పండిత A. Y. నరసింహాచార్యులు గారు ఆంధ్రోపన్యాసకులు, శారదా కళాశాల విజయవాడ మరియు శ్రీమాన్ దీవి నరసింహదీక్షితులు గారు M.A.Ph.D. హిందూ కాలేజి గుంటూరు. వారి సహకారం అనిర్వచనీయం అందరికీ నిండుమనస్సుతో కృతజ్ఞతాభివందనాలు సమర్పించుచున్నాను.

I. పత్రికను పునరుద్ధరించి శ్రీవారి శతజయంతి సందర్భమున, నిండుగా, సర్వాంగ సుందరముగా సర్వ జన ఆకర్షణీయముగా ప్రత్యేక సంచికను వెలువరించినందులకు శ్రీవైఖానస దివ్యసిద్ధాంత వివర్ధినీ సభవార్కి అధ్యక్ష కార్యదర్శులకు కార్యవర్గ సభ్యులకు నా ధన్యవాదములు.

ఇట్టి తరుణమున శ్రీమాన్ పార్థసారధి చట్టాచార్యులు వారి ఆశయసాధనకు, వారి ఆత్మశాంతి చేకూర్చు టకై తిరుమల శ్రీవైఖానస ఆశ్రమ పురోభివృద్ధికి, వైఖానస పత్రిక మనుగడకు, సహకరించవలసినదిగా ఇక్కడకు విచ్చేసిన స్వశాఖీయులగు పెద్దలకు, పండితులకు విద్వత్ వైద్యవరేణ్యులకు, వైఖానస సోదరీమణులకు సవినయ ముగా మనవి చేయుచున్నాను.

"శుభం భూ యాత్"

మరువలేని మహామనీషి

విబుధలోక విశేష ఖ్యాతిజ్ఞుడు
విద్వత్ సంస్కృత భాషా నిష్ణాతుడు
ఆర్ష సంప్రదాయ దురంధరుడు
శ్రీ వైఖానస కులతిలకుడు.
సాంఘిక రంగాన సరస హృదయుల
సన్నుతుల నందినవాడు
సర్వశాస్త్రార్థ గంభీర సాగరమును
గ్రుక్కలో త్రాగి త్రేన్చిక కుంభ భవుడు.
పురుష భావంపు శారదామూర్తి యతడు.
జీవిత లక్ష్యసిద్ధికి చిరంతన తపమొనర్చి
శ్రీహరి చరణ స్మరణలో సుశిక్షితుడై
మనుగడ సాగించిన మహనీయుడతడు.
వైఖాన సాగమశాస్త్ర లబ్ధప్రతిష్టుడైన కర్మిష్ఠియతడు
ఆశయమును, ఆచరణకుఁదెచ్చిన మహామనీషి.
వైఖానస సూత్ర సర్వస్వమును యోగనిష్ఠతో
వశపర్చుకొన్న శాస్త్ర విజ్ఞాన పండిత ప్రవరుడతడు.
వేష భాషలలో ఆచార వ్యవహారములలో
మాటలో, మన్ననలో మనుగడ తీరులో
మమతలలో పరహితమతి యతడు.
కీ॥శే॥ రొంపిచర్ల పార్థసారధి భట్టాచార్యుండు
జాతీయ గౌరవ ప్రగతికిచ్చినది మన ప్రభుత.
ఆయనకు రాష్ట్రపతి అవార్డు.

అగ్నిహోత్రం శ్రీరామచక్రవర్తి
తెలుగు పండిట్, gr II
యం. పి. యు. పి. స్కూలు,
పెదపూడి.

మరో విఖనసుడు మన పార్థసారధి

వైఖానసాగమ శాస్త్రకోవిదుడు-తిరుపతి దేవస్థాన
ఆస్థాన విద్వాంసుడు-తిరుమలనాథుని దివ్యానుగ్రహపాత్రుడు.
వైఖానసాశ్రమ వ్యవస్థాపకుడు
వైఖానసాగమ వారిధిన్ మథియించి
సుధను సాధించిన మధురమూర్తి.
నిత్యకర్మిష్ఠియై నిత్యాగ్నిహోత్రియై
ఘన కీర్తి గాంచిన కర్మయోగి విద్వన్మణి.
కీ॥శే॥రొంపిచర్ల భట్టర్ పార్థసారధి భట్టాచార్యులవారు.
ముఖమున ఊర్ధ్వపుండ్రములు, ముక్తి, దయ.
దపు, రీతి తెల్పగా, శిఖయును
శీర్షపృష్ఠమున చిన్మయకాంతులు చిమ్ముచుండగా,
శిష్యులను శాస్త్రవిషయాల సుశిక్షితుల నొనర్చి.
తిరుమల నాథుని దివ్యానుగ్రహ పాత్రుడై నాడు
విఖనస మహర్షి సంప్రదాయ లక్ష్యభూత జీవుడు
ప్రభుత్వగ్రహీత బృహద్గౌరవమే
భారత ప్రభుత్వ రాష్ట్రపతి అవార్డు
పుట్టిపెరుగుట గిట్టుట, పుడమియందు
నిత్య మని వార్యమై నట్టి సత్యఘటన.
కాని వీరి వంటి పుట్టుక గల్గినట్టి,
ధన్యజీవులు కొందరే ధరణియందు.

ఆయుర్వేద వైద్యవిద్వాన్
డా॥ రొంపిచర్ల కృష్ణభార్గవ
పద్మాలయా క్లినిక్,
కొడాలి - కృష్ణాజిల్లా

తిరుపతి తాతగారు

వైద్యవిద్వాన్
గుడిపూడి కృష్ణమాచార్యులు
ఫార్మసిస్టు గ్రేడ్-I
ప్రభుత్వవైద్య కళాశాల, తిరుపతి.

అదొక కుగ్రామం. దానికి యీనాటికి సరైన ప్రయాణ సౌకర్యంలేదు. పండితులందరు దాన్ని సంస్కృతంలో "పత్రపురి" అని ముచ్చటగా పిలుస్తూ వుంటారు. కృష్ణాజిల్లా రాజధాని మచిలీపట్నానికి పదికిలోమీటర్ల దూరంలో వున్న "పెడన"కు కొద్ది పెడగా వుంటుంది. దానిపేరే "ఆకులమన్నాడు". అదే తిరుపతి తాతగారి స్వగ్రామం.

తిరుపతి తాతగారు అనగానే ఒక నిండైన విగ్రహం, తిన్నని ఊర్ధ్వపుండ్రం మధ్యలో శ్రీహరి చందనంతో కూడిన హరిద్రారేఖ మనకు కళ్ళముందు కన్పిస్తాయి. వారి మాటల్లో నిరంతరం ఆత్మీయత, ఆర్ద్రత పొంగి పొరలుతాయి. తిరుమలలోని శ్రీవైఖానసాశ్రమంలోని (విజయవాడ, శ్రీ వైఖానస మహామండలివారు గీయించిన) తైలవర్ణ చిత్రం శ్రీ తాతగారి సాకార రూపానికి ప్రతీక.

శ్రీ తాతగారిది భార్గవస గోత్రం. రొంపిచర్ల భట్టర్ వారి యింటి పేరు. పార్థసారథి కృష్ణమాచార్యులు అని తల్లిదండ్రులు పెట్టినపేరు. తమిళనాడు వారంతా శ్రీ తాతగారిని "అయ్యంగార్" అని పిలిచేవారు. తిరుపతిలోని మహాపండితులందరు వారిచే భట్టాచార్యులని అనేవారు. శ్రీ వైఖానస విద్యా నిలయాధికారులైన శ్రీమాన్ రొంపిచర్ల కోదండరామపాకయాజి, లక్ష్మమ్మగార్ల రెండవ కుమారుడే వీరు.

మన్మధనామ సంవత్సరంలో (1895-9-8) జన్మించిన ఆచార్యులవారు ఎనిమిదవ యేటి ఉపనీతులైరి. పిదప మహాపండితులైన బ్రహ్మశ్రీ శ్లిష్టా లక్ష్మీ నృసింహశాస్త్రి, కోరాడ రామచంద్రశాస్త్రి గార్లవద్ద సంస్కృత పంచకావ్యాలను తిరగవేశారు. 1910లో దివిసీమలోని అవనిగడ్డలో వసంతవాడ వాస్తవ్యులైన శ్రీమాన్ వీని లక్ష్మీ నారాయణాచార్యులు, తిరుమలమ్మగార్ల కుమార్తెయైన మంగమ్మగారిని అర్ధాంగిగా స్వీకరించారు. 1912 లో తండ్రి గారి అకాలమరణంవల్ల వీరి విద్యావ్యాసంగానికి అంతరాయం కల్గింది. కాని విద్యాతృష్ణతో గురుకులాన్ని వెదకుచు మేనమామగారి గ్రామమైన "నల్లజర్ల" చేరారు. శ్రీకొక్కొండ వేంకటరత్నం పంతులుగారి సూచనమేరకు గ్రాంధిక-వ్యావహారిక భాషా ఉద్యమాల సందడిలో పాల్గొన్నారు. చివరకు తిరుమల-తిరుపతి దేవస్థానం వారి పాఠశాలలో విద్యార్థిగ ప్రవేశించారు.

శ్రీ వైఖానస, పాంచరాత్ర, మాధ్వ, స్మార్తాగమాది విద్యార్థులలో ఒకరై ఆచార్యులవారు విశిష్ట విద్యార్థిగ వెలుగొందిరి. శ్రీమాన్ పళ్ళిపురం అర్చకం రఘునాథ భట్టాచార్యులు వారివద్ద సిద్ధాంత కౌముదిని, వైయాకరణ కేసరి శ్రీ ముష్ణం సుబ్బరాయాచార్యులు, మహా విద్వాన్ శ్రీమాన్ సేతుమాధవాచార్యులు వారివద్ద భాష్యాంతం

అధ్యయన మొనర్చిరి. 1919లో కళాశాల పండితులు సభనెరపి శ్రీ జియ్యరు స్వామివారి సమక్షమున ఆచార్యుల వారికి "వైయాకరణ పంచానన" బిరుదము నిచ్చిరి.

అలనాటి పిఠాపురం శ్రీ రాజగోపాల స్వామివార్ల అర్చకులు శ్రీ పాకయాజిగారి శిష్యులూనైన శ్రీమాన్ ఉత్తర తాళ్ళపాక చక్రవర్తుల శ్రీనివాస భట్టాచార్యులవారు ఆచార్యులవారిపై గల అవ్యాజాదరముచే శ్రీవారి ఆలయ మహా సంప్రోక్షణ చేయుటకు శ్రీ పార్థసారథిగారిని పిలిపించుకొనిరి. అచట వీరి పాండిత్య నైపుణ్యములకు ఆశ్చర్య పడిన ఆస్థాన విద్వాంసుల ప్రోత్సాహముచే 1922లో పండిత సన్మానము చేసి "విద్వత్సార్వభౌమ" బిరుదము నిచ్చిరి. మరియు ఉయ్యూరు సంస్థాన విద్వత్సభమిచ్చి గౌరవించిరి. శ్రీ ఆచార్యులవారు 1922 నుండి 1924 లోపుగ మదవతి, ఆర్తిస్తవము, మదనానంద బాణం అనెడి కావ్యములను రచించి పండిత ప్రశంసనందిరి.

ఉమ్మడి మదరాసు రాష్ట్ర రాజధానిలో ఆంధ్రుల దేవాదాయ చట్టపరమైన దావాలు జరుగుచున్న రోజులలో బైరాగి మఠం శ్రీమాన్ అర్చకం అనంత భట్టాచార్యుల వారింట విడిదిచేసి కోర్టు పనులు చూచుచు సంప్రదాయ ధర్మ మీమాంసా చర్చలు చేయుచు ద్రవిడ ప్రబంధ అధ్యయనము చేసి తమిళ భాషలోని ద్రవిడ గ్రంథములపై సాధికారమును సాధించిరి. ఈగావారి పాలెం వాస్తవ్యులతో చెలిమిచేసి "శ్రీవైఖానస పత్రిక"కు ప్రేరకులైరి. వ్యాస కర్తలైరి. అనేక ఆగమాంశములను అందు చర్చించి నిగ్గుతేల్చి సప్రమాణముగ గర్భ చక్రాంకనముపై తీర్పునొసంగి కులస్వాములకు మేలొనర్చి "కులపతి" యని ప్రశంసలందిరి.

తిరుమలలోని శ్రీనివాసుని నివాసమైన "ఆనంద నిలయం" బాగిరేకుపై బంగారుపూతకు అధికారులతో సంప్రదించి ఆనాటి కార్యనిర్వహణాధికారి శ్రీ చెలికాని అన్నారావుగారి సహకారంతో విమానమునకు బంగారు తాపడము, మహా సంప్రోక్షణ కార్యక్రమములను నిర్వర్తించినది శ్రీమాన్ అయ్యంగారే. శ్రీ భట్టాచార్యులవారు శ్రీవారి ఆలయసోపు సూత్రము నుద్ధరించుటకు, రజతరథ నిర్మాణం చేయించుటకు విశిష్టకృషి సల్పారు. అలాగే తిరుమలకు దగ్గరలోకల కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయాదులలో జరిగెడి కార్యక్రమాలకు రూపకల్పన చేసి క్రమబద్ధం చేశారు. తిరుమలలో శ్రీ వైఖానస దివ్యసిద్ధాంత నివర్తినీ సభకు కార్యస్థానం కల్పించటానికి ఆశ్రమ నిర్మాణం చేపట్టి ఎన్నెన్నో శ్రమలకోర్చి సంఘేతరులైన వదాన్యుల నుండి కూడ విరాళాలు సేకరించి వైఖానసాశ్రమానికి తుదిమెరుగులు దిద్దిన కీర్తి శ్రీ ఆచార్యులవారిది మైసూరు పరకాల స్వామివారితో ఆశ్రమ స్థలం విషయం చర్చించి మద్రాసు క్రౌను టాకీసు యజమానురాలు శ్రీమతి విమలమ్మగారి ద్రవ్య సహాయంతో పశ్చిమ మాడవీధిలోని స్థలమును సేకరించిరి.

1964 లో టి.టి.డి. వారు శ్రీ అయ్యంగారిని "ఆగమాచార్య" బిరుదంతో గౌరవించారు. అప్పుడే తాత గారు పదవీ నిర్వహణ సౌలభ్యానికై తమ నికాయను కొండమీదకు మార్చవలసి వచ్చింది. 9-12-64 న శ్రీ వైఖాన సాశ్రమం శంకుస్థాపనను శ్రీ స్వామివారి దయవల్ల తాతగారు చేసిరి. నాటి కార్యనిర్వహణాధికారి ఆశ్రమ నిర్మాణానికి రూ. 1000-00 లు విరాళం అందించారు. పిదప తాతగారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అర్చక పరీక్షల పర్యవేక్షణాధికారిగ నియమింపబడిరి. రాష్ట్రంలో అర్చక పరీక్ష కేంద్రాన్ని మొదటిగ విజయవాడలో ఏర్పాటుచేసి అన్ని ఆగమాల వారికి పరీక్షలు నిర్వహించిన ఘనత శ్రీవారిది. కులస్వాములైన పండితులకు పారితోషికముల నిప్పించి, వారిలోని విద్వత్తును సంఘమున కుపయోగించునట్లు చేసిరి.

4-9-1967 లో శ్రీ శ్రీ శ్రీ కంచికామకోటి పీఠాధీశ్వరులు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామివారిచే తాతగారు ఆహ్వానితులై మహా పండిత గోష్ఠిలో వేదములు, ఆగమములు, శ్రీ వైఖానసాగమ వైశిష్ట్యమును గూర్చి విపులీకరించి తన శాస్త్ర పాండిత్య ప్రకర్షను పదిమందికీ ప్రకటించిరి. శ్రీ స్వామివారు సైతం ఆశ్చర్యపడి తాతగారికి "సువర్ణ కంకణం" తొడిగి "శ్రీ వైఖానస రత్నాకర" బిరుదమునిచ్చి గౌరవించిరి. 15-8-1967 లోనే భారత ప్రభుత్వం శ్రీ భట్టాచార్యులవారికి "CERTIFICATE OF MERIT AWARD" ప్రకటించి తన గౌరవాన్ని నిలుపుకుంది. శ్రీ తాతగారిని అలనాటి రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్‌గారు సన్మానించి జాతీయ స్థాయిలో వారికి గుర్తింపు కల్గించిరి. శ్రీ తాతగారి ఆ మరణాంతము వార్షికముగ రూ. 3000/- పారితోషికమును ప్రభుత్వం మంజూరు చేసింది.

రాష్ట్రపతి బహుమతి గ్రహీతలైన శ్రీమాన్ ఆచార్యులవారిని తిరుపతి శ్రీ వైఖానస యువజనమండలివారు సన్మానించిరి. లోక్‌సభ మాజీ స్పీకరు, బీహారు మాజీ గవర్నర్ శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగారి అధ్యక్షతన శ్రీమాన్ డి. టి. తాతాచార్యులుగారు టి.టి.డి. మాజీ కార్యనిర్వహణాధికారి శ్రీ చెలికాని అన్నారావు, శ్రీ కె. ఉమాపతిగార్లు శ్రీ ఆచార్యులవారి గుణగణములను పొగిడిరి. తుదకు "ఆగమ చక్రవర్తి" బిరుద ప్రదానం చేసినారు. 31-12-1967 న శ్రీ తాతగారిపేర ఒక సంచికను కూడ ఆవిష్కరించిరి. 11-8-68 న బాపట్ల కులస్వాము లందరు కలసి శ్రీవారికి "కనకాభిషేకం చేసి సన్మానించారు. 11-11-68న తిరుమలకొండపై శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ జీయర్ స్వామి వారిచే జరుపబడిన శ్రీరామ సహస్ర హోమకుండ క్రతువును శ్రీ వైఖానస పాంచరాత్ర ఆగమానుసారము నిర్వర్తించుటకు శ్రీ తాతగారు పూర్తి బాధ్యతను స్వీకరించి కృతకృత్యులైరి. అందరి మన్ననలను అందుకొనుటతో పాటుగ మనవారైన వేద విద్యాదీపిక బిరుదాంకితులు శ్రీమాన్ వేదాంతం శ్రీనివాసాచార్యులు (పోరంకి) మహావిద్వాన్ పండిత జగన్నాధాచార్యులవారి సంపూర్ణ సహకారాన్ని పొందారు.

28-6-70 న తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి పదమధ్యమున గల జలమార్గమును మార్చుటకై ప్రాచీనులు చేసిన ఉష్ణబంధములోని లోపములను సవరించి, శాస్త్రసమ్మతముగ దానిని సీతల బంధముగ మార్చిన ఘనత తాతగారిది. మహా సంప్రోక్షణాది కార్యక్రమములను స్వామివారికి నిర్వహించుటలో శ్రీమాన్ భట్టాచార్యుల వారు మార్గదర్శకులైరి. 15-6-76 లో శ్రీవారి వరాహపుష్కరణి పరమ్మతులు చేయించుటలోను, నీరు తోడి పోయించుటలోను పాలక వర్గానికి సలహాలనందించుటయేగాక వారమునకొక మారు దేవేరులలో కలసి శ్రీ మలయప్ప స్వామివారికి తెప్పోత్సవము జరుపుటకు శ్రీ ఆచార్యులవారు ఆగమోక్తముగ నాంది పల్కిరి. అస్వస్థతకు లోనైన పది రోజులలో కూడ శ్రీ ఆచార్యులవారు శ్రీ గోవిందరాజస్వామి ఆలయ జీర్ణోద్ధరణకు శ్రీ కోదండరామ స్వామివార్ల విమాన జీర్ణోద్ధరణకు తగు సూచనలనందించారు. 1977 మార్చి 9, 10, 11 తేదీలలో వై స్వామివార్ల దేవాలయాల జీర్ణోద్ధరణ సంప్రోక్షణము చేయించి మిక్కిలి ఆనందపడినారు.

శ్రీమాన్ ఆచార్యులవారికి "శ్రీలక్ష్మీ విశిష్టాద్వైత భాష్యం" అంటే మహా ప్రాణం అంటూ వుండేవారు. ఆరోగ్యం క్షీణిస్తున్నా ఆగమపరంగా యింకెంతో చేయవలసి వుందని వారు నిరంతరం తపన చెందేవారు. వారి జీవితమంతా కులస్వాముల సేవతోపాటు శ్రీ వేంకటేశ్వర పద సమారాధనానికే వెచ్చించి ధన్యజీవి యైనారు. హోం అండ్‌కో వారి డైరీ వ్రాయటం వారి దినచర్యలో భాగం. వారి డైరీలే యీ రచనకు మూలం.

శ్రీరామాయణమః - శ్రీవిఖనస మహాగురవేనమః

భారత రాష్ట్రపతి పురస్కార గ్రహీతలు శ్రీమదిత్యాది శ్రీమాన్ రొంపిచర్ల పార్థసారధి భట్టాచార్య స్వామివారి శతజయంతి సందర్భమున వారి స్మృతి నిమిత్తం వారి శిష్య పరమాణువు "భక్త కవిశేఖర" నరహరి గోపాలాచార్యులు (తమ్మర వాస్తవ్యుడు) వ్రాసి పంపిన విజ్ఞాపన పత్రము.

శ్లో॥ వైయాకరణ పంచాస్య బిరుదేన విరాజితః ।
శ్రీ పార్థసారధీత్యేతి సుధీః సర్వకాలేషు విద్యతే ॥

శ్లో॥ మా దృశాకిఞ్చనత్రాణ బద్ధ కంకణ పాణయే ।
వేంకటాచల సంవాసం శ్రీనివాసార్య ధీమణిం ॥

ఇట్లు
నరహరి గోపాలాచార్యులు
తమ్మర, నల్లగొండ జిల్లా.

శ్రీమాన్ ఆర్. పార్థసారధి భట్టాచార్యులవారి శత జయంతి సందర్భంగా
శ్రీవారికి నివాళులర్పిస్తూ ! !

ఫోన్ : 2713

ఉషోదయ టైప్ ఇన్‌స్టిట్యూట్
అండ్
ఫొటోస్టాట్

షరీఫ్ వీధి, ఉయ్యూరు 521 165 (కృష్ణాజిల్లా)

ప్రొప్రయిటర్
శ్రీమతి వి. శోభారాణి

ప్రిన్సిపాల్
వి. వి. దివాకర్‌డి, బి. కాం.,

శ్రీయఃకాన్తుని సన్నిధిలో ఆచార్యులవారు

డా॥ ఎం. ఆర్. ప్రసాద్
ఎం. ఏ. (తెలుగు) ఎం. ఏ. (సంస్కృతం) పిహెచ్.డి.

"గీర్వాణాంగ్ల భారతీ రసవిదాం మేధావినా మగ్రణీః శ్రద్ధా శుద్ధమనాః వివేచన చణుః శ్రీమాన్ గుణె కాస్పదామ్ ధీరఃపండిత పార్థసారధీ సుధీః" అని కవి పండితుల చేత కొనియాడబడిన పాండితి వైభవము ఆచార్యుల వారిది.

"వైయాకరణ పంచానన", "వైఖానసాగమ రత్నాకర", "విద్వత్కవి సార్వభౌమ"," ఆగమవాచస్పతి" వంటి అనేక బిరుదులు ఆకులమన్నాడులో జన్మించిన ఒక సాధారణ వ్యక్తిని పరించాయంటే అది శ్రీనివాసుని కరుణా కటాక్షమే. శ్రియఃకాన్తుని చల్లని చూపులు పార్థసారధికి వెలుగు దివ్వెలై నిలిచాయి. విదేశాలలో సైతం వైఖానసాగమాన్ని విన్యసింప జేయగల సామర్థ్యాన్ని ఆచార్యుల వారికి అందించాయి.

1913 లో నోబుల్ హైస్కూల్లో విద్యాభ్యాసానికి భరతవాక్యం పల్కిన పార్థసారధిని తిరుమలగిరి వాసుడు తన చెంతకు పిలిపించుకొన్నాడు. ఆయన జీవితంలో అది గొప్ప మలుపు. ఆనాడు శ్రీ వేంకటేశ్వర వేద సంస్కృత మహాపాఠశాలకు ప్రధానాధ్యక్షులుగా మహా మహోపాధ్యాయ శ్రీమాన్ కపిస్థలం దేశికాచార్యుల వారు వ్యవహరిస్తుండేవారు. వైఖానసాగమాన్ని శ్రీమాన్ వళ్ళిపురం రఘునాథ భట్టాచార్యులవారు, శ్రీ ముష్ణం సేతుమాధవాచార్యులవారు, పురిణి కృష్ణమాచార్య స్వామివారు శాస్త్రాలను, శ్రీమాన్ సమ్మయ్యస్వామి, శ్రీమాన్ విజయరాఘవ ఘనాపాఠిగారు వేదాన్ని బోధిస్తుండేవారు, శ్రీ నరకంఠీరవ శాస్త్రి తర్క, వ్యాకరణ శాస్త్ర పర్య వేక్షకులుగా నున్న ఆ మహా విద్యాలయంలో పార్థసారధి విద్యార్థిగా చేరడం వైఖానసుల అదృష్ట విశేషం. వైఖానసాగమానికి పట్టబోయే మహర్జాతకానికి ఇది తొలి సూచన మాత్రమే.

సిద్ధాన్త కౌముదితో తన అధ్యయనానికి తిరుపతిలో శ్రీకారం చుట్టారు ఆచార్యులవారు. వ్యాకరణ పాఠములను మాత్రమే పాఠశాలకు వెళ్ళి నేర్చుకొనుచు, ఇతర సమయములలో చక్రవర్తి భట్టాచార్యుల వారి ఇంటి వద్దనో, సేతు మాధవాచార్యుల వారి ఇంటివద్దనో వ్యాకరణశాస్త్ర పరిశ్రమ యొనర్చుచుండుట అలవాటుగా చేసు కొన్నారు పార్థసారది. "వైయాకరణ కేసరి" బిరుదాంకితులైన శ్రీ ముష్ణం సుబ్బరామాచార్యులవారు వయో వృద్ధులై కూడ జిజ్ఞాసువులైన విద్యార్థులకు ఇంటివద్ద వ్యాకరణం బోధించెడివారు. వీరు సేతు మాధవాచార్యుల వారి తండ్రిగారు. ఆ మహనీయునివద్ద వ్యాకరణ శాస్త్రాన్ని ఔపోశన పట్టారు ఆచార్యులవారు. ఇదే సమయంలో పాశ్చాత్య విద్యావగాహనకోసం ఆంగ్ల గ్రంథాలను, పత్రికలను చదవడం అలవాటు చేసుకొన్నారు. వైఖానస భగవచ్ఛాస్త్ర అంశాలపై చిరుత ప్రాయంలోనే విశేష కృషి ప్రారంభించారు.

1919 నాటికి తిరుపతిలో పాఠశాల విద్య పూర్తయ్యింది. ఆనాడు పరవస్తు పీఠంలో విద్వత్సభ జరి గింది. మహా మహోపాధ్యాయ శ్రీమాన్ సేతుమాధవాచార్యులవారు ఆ సభకు అధ్యక్షత వహించారు. ఆ సభలో శ్రీమాన్ పార్థసారధి భట్టాచార్యులవార్కి "వైయాకరణ పంచానన" అనే బిరుదు ఆశీః పూర్వకంగా పండిత సమక్షంలో ఇవ్వబడింది. అనంతరము నూజివీడు మహారాజా శ్రీశ్రీశ్రీ "వేంకటాద్రి అప్పారావు బహద్దరు"వారు ఆచార్యుల వారిని "విద్వత్కవి సార్వభౌమ" బిరుదుతో గౌరవించి ఉయ్యూరు సంస్థాన విద్వత్పీఠాన్ని అందించారు

పండిత పరిషత్తులలో పాల్గొనుచు, వైఖానస సంస్థీయుల అభ్యుదయం కోసం, వికానస సూత్ర వ్యాప్తి కోసం విశేష కృషి చేయుచు సంచరించుచున్న ఆచార్యుల వారిని 1943లో మరల శ్రీనివాసుడు తిరుమలకు ఆహ్వా నించాడు. తన చెంతకు పిలిపించుకొని, వేంకటేశ్వర ప్రాచ్య కళాశాలలో 'వైఖానసాశాస్త్రాచార్య' పదవిని

కట్టబెట్టాడు. అది శ్రీనివాసునిలీల. మాతృవిద్యా పీఠమంచే అధ్యాపక వృత్తిని స్వీకరించి, వైఖానస శాస్త్రధర్మ మర్మములను విద్యార్థులకు బోధించుచునే, వైఖానస భగవచ్ఛాస్త్ర సంహితను 'భృగు'ప్రోక్తమైన 'క్రియాధికారము' 'కశ్యప' ప్రణీత 'జ్ఞానకాండ'ను పరిష్కరించి, దేవస్థానం ద్వారా ప్రకటింప జేశారు. అలాగే అత్రిప్రోక్త 'సమూర్తార్చనాధికరణ' మరీచి 'విమానార్చనా కల్పము'లను పళ్ళీపురం రఘునాథ భట్టాచార్యుల వారు, శ్రీమానవల్లి వారు పరిష్కరించి ప్రచురింపజేయు సందర్భమున ఆచార్యులవారి సహకారము కొనియాడదగినది.

తిరుమలస్వామివారి కోవెలలో పూజా విధానమున కత్యంతావశ్యకములైన నిత్యహోమ విధి, కొలువుసేవ, పవిత్రోత్సవ పద్ధతి, సోమసూత్రద్వార పునరుద్ధరణ విషయములలో శ్రీమాన్ భట్టాచార్యులవారు శాస్త్ర విధానముల నెరింగించి, తన ఆశయములను ఫలింపజేసుకొనివారు. 1957లో శ్రీవారి మకరతోరణ, సంప్రోక్షణ, బాలాలయ సంప్రోక్షణ, ఆనందనిలయ మహా సంప్రోక్షణ కార్యక్రమములను అహర్నిశలు శ్రమించి, శాస్త్రబద్ధముగ నిర్వహించినారు. శ్రీమాన్ వేదాన్తం జగన్నాధాచార్యులవారితో సంప్రదింపులు అన్ని వేళలా కొనసాగుచుండెడివి. పరిపక్వ తార్కిక శక్తి, పరిపూర్ణ సారస్వత ప్రజ్ఞ, వ్యాకరణ పరిజ్ఞాన ప్రాభవము భట్టా చార్యులవారి పలుకుకు పదునుతెచ్చి, మాటకు వన్నె కూర్చినవి. అధ్యాపకులుగా ఆ ప్రతిభ మరింత రాణించినది. తన భావాలను స్పష్టంగా ఎదుటివారి కందించడం లోను, వారిని తన మార్గం వైపు త్రిప్పుకొనడంలోను ఇవి చక్కగా ఉపయోగపడినవి.

తిరుమలలో వైఖానసాశ్రమ నిర్మాణం ఆచార్యుల వారి కృషిలో మేలుబంతి. అది పేరుగా ప్రస్తావించ వలసినంత విషయం. అధ్యాపకునిగా పదవీ విరమణచేసి, ఒక సంవత్సర కాలము O.R.I.లో పరిశోధకునిగా నున్న ఆచార్యులవారిని తిరిగి 1964లో 'ఆగమాచార్య' పదవి వరించినది. ఇది దేవాలయాధికారులు ఆచార్యుల వారి కోసం ప్రత్యేకంగా నెలకొల్పినదని చెప్పవచ్చు. అదే సంవత్సరం 'రాష్ట్రపతి అవార్డు' ప్రకటించి భారత ప్రభుత్వం ఆచార్యులవారిని గౌరవించింది. విదేశాల్లో వైఖానసాగమాన్ని విస్తరింపజేయడంలో ఆచార్యులవారి కృషి ప్రశంసింప దగినది. ఎట్లనగా-యుట్రిచ్ విశ్వవిద్యాలయానికి చెందిన డా॥ డబ్ల్యు. కెలాండ్ వైఖానస భగవచ్ఛాస్త్రాన్ని గూర్చి సాధికార గ్రంథాన్ని ప్రకటించారు. ఆచార్యుల వారి సంపూర్ణ సహకారం ఈ ప్రయత్నం వెనుక ఎంతోవుంది. అదే విశ్వవిద్యాలయానికి చెందిన T. గొడ్రియన్ కాశ్యపజ్ఞానకాండను ఆచార్యుల వారి సూచనలతో ముద్రించారు. ఆచార్యులవారి సహకారంతో రాంచెష్టర్ విశ్వ విద్యాలయానికి చెందిన రిచర్డ్ గ్రైవెల్‌బాన్ మరీచి 'విమానార్చనా కల్పాన్ని' ఆంగ్లభాషలోనికి అనువదించగా, యుట్రిచ్ విశ్వవిద్యాలయ ఆచార్యులు వాన్‌డెన్‌బర్గ్ గొడ్రియన్‌తోకలసి వైఖానసాగమముపై విశేష కృషి సలిపి వైఖానసాగమసూత్ర గ్రంథాన్ని తయారుచేశారు. దీనిలో భట్టాచార్యుల వారి కృషి, ప్రోత్సాహ సహకారాలు కొనియాడబడినాయి. భట్టాచార్యుల వారి శుశ్రూషచేసి "సైరాక్యన్ విశ్వవిద్యాలయ' ఆచార్యులు డేనియల్‌స్మిత్ పాంచరాత్రాగమం మీద గ్రంథాన్ని ప్రచురించారు. శ్రీమతి 'సంయుక్తా గుప్త (యుట్రిచ్ విశ్వవిద్యాలయం) 'లక్ష్మీతంత్ర'మనే గ్రంథాన్ని అనువదించి, ఆచార్యులవారిచే పరిష్కరింపజేసుకొని హాలెండు వెళ్ళి ముద్రించినది. ఇదే విధంగా పశ్చిమ జర్మనీ విదాంసుడైన కె. ఎమ్. వర్మకు రాంచెష్టర్ విశ్వవిద్యాలయ విద్వాంసుడైన 'ప్రొఫెసర్ స్మిత్'కు ఆచార్యులవారు ఉత్తరముల ద్వారా ఎన్నో సందేహాలను నివృత్తిచేశారు.

ఈ విధంగా వైఖానసాగమ శాస్త్ర విజ్ఞాన సరస్వతీ వైభవాలను ఖండాంతరాలకు వ్యాపింపజేసిన విజ్ఞాన ఖని శ్రీమాన్ రోంపిచర్ల పార్థసారథి భట్టాచార్య అయ్యంగారు. వీరు 'మా వాదని' ప్రతి వైఖానసుడు గుండెమీద చేయవేసి చెప్పుకోగల కీర్తి చంద్రుడు అట్టి మహనీయుని శతజయంత్యుత్సవాలు చేసుకోవడం మన కర్తవ్యంగా భావించాం.

మహామనీషి, మహోన్నతవ్యక్తి

అజరామరకీర్తికాంతులు

వైయాకరణ పంచాననులైన

శ్రీమాన్ రొంపిచర్ల పార్థసారథి భట్టాచార్యులవారి

శతజయంతి

సందర్భంగా శ్రీవారికి నివాళులర్పిస్తూ

నవ్యసాహితీసమితి

హైదరాబాద్ - విజయవాడ

వివాహాది శుభకార్యములకు

కంచి, ఆరణి, ధర్మవరం, బెనారస్ పట్టుచీరలు

వెంకటగిరి జరీచీరలు

పాలిస్టర్ కాటన్ సూటింగ్, షర్టింగ్స్

అన్నిరకములు హోల్‌సేల్ ధరలకే లభ్యమగుచోటు

భాస్కర్ టెక్స్‌టైల్స్

179 - ఎ, వస్త్రలత

విజయవాడ - 520001

ఫోన్స్ : 425773, 413670

BHASKARA TEXTILES

179 - A, Vastralatha, VIJAYAWADA - 1.

శు భా కాం క్ష ల తో....

శ్రీ వెంకటేశ్వర ఉన్మాద వైద్యాలయం

(స్థాపితం - 1730)

ఆలమూరు మండలం, జొన్నాడ

తూ॥ గో॥ జిల్లా

గమనిక : ఆర్యా : ఉన్మాదము అనగా (పిచ్చివ్యాధి) చాలా కఠినమైనది. ఈ వ్యాధి చాలా భయంకరమైన దియు, ప్రమాదకరమైన చేష్టలతో ఉండు రోగులను ఈ సంస్థవారు కంటికి రెప్పలాగున 24 గంటలు వారిని చూచి, వారికి వ్యాధిని పోగొట్టి వారికి మరల పునర్జన్మను ప్రసాదించుచున్నారు.

ఇట్టి వ్యాధిని గ్యారంటీగా **20** రోజులలోనే బాగుచేయుదుము. ఎవరికి సాధ్యముగాని వ్యాధులను సునాయాసముగా కుదిర్చి ఆరోగ్యవంతులుగా చేయుటలో ఈ వైద్యాలయం వారికే వంశపారంపర్యపు అనుభవము వున్నది. ప్రకృతిసిద్ధమైన వనమూలికలతో ఆయుర్వేద వైద్యవిధానంతో 265 సంవత్సరాలకు పైబడి అనుభవం గడించి ప్రముఖ వైద్యులు, మూలికా వైద్యాన్ని క్షుణ్ణంగా ఆకళించుకున్న అపార అనుభవం కలిగిన ఏకైక ప్రకృతి వైద్య సంస్థ.

ఇట్లు,

డాక్టరు : పి. వి. నరశింహాచార్యులు,
విలేజ్ వైద్య, మెడికల్ ప్రాక్టీషనరు

డాక్టరు : పి. వి. వి. సత్యనారాయణమూర్తి,
వైద్య విద్వాన్.

వైద్యాలయమునకు మార్గము : రాజమండ్రి to రావులపాలెం పోవు బస్సు మార్గములో జొన్నాడ సెంటరులో దిగాలి.

కాకినాడ to రావులపాలెం వెళ్ళు బస్సులు జొన్నాడ సెంటరులో దిగవలెను.

శుభాకాంక్షలతో....

స్క్రీన్ ప్రింటింగ్ & లామినేషన్ వర్క్స్

సన్‌ఫ్లో స్క్రీన్స్

M. S. V. ప్రసాద్

డోర్ నెం. 26-11-12, హిందీ స్ట్రీట్

గాంధీనగరం

విజయవాడ - 520 003

ఫోన్ నెం. 77657

స్క్రీన్ ప్రింటింగ్, ఫోటో కెమికల్ లామినేషన్ వర్క్స్

ప్లైనింగ్ యివ్వబడును.

మెమెంటోలు తయారుచేయబడును.

"శంఖారావం"

ానస సోదరా ! ..... కదలిరా ! నైమిశం పిలుస్తోంది ..... తరలిరా !

ుువజనులారా ! చైతన్య రదసారథులై పరుగున రండి ! ధర్మ రక్షణదీక్షా దక్షులారా ! మహాప్రతిష్ఠకు కదలిరండి !

వైఖానస భగవత్ప్రేమలారా !

మన జన్మక్షేత్రమైన నైమిశారణ్యము. శ్రీ వైఖానస సమాజము, విజయవాడ వారిచే వైఖానసులంతా ిర్వించతగిన లీతిలో భగవద్యాజ్ఞము జరుపబడుచున్నది. కీ॥శే॥ పండిత పరాశరం వెంకట రామాచార్యులవారి దివ్య ప్రేషములుగా శ్రీ భూసమేత వేంకటేశ్వరస్వామి వార్ల ఆలయములు, శిష్య సహితులైన శ్రీ విఖినసాచార్యులవారి ుందిరములు నిర్మాణములు పూర్తి చేసుకొని ప్రతిష్ఠా మహోత్సవానికి శరవేగంతో పరుగులు తీస్తున్నది.

శ్రీమత్ ధాతృనామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి చిత్తానక్షత్రయుక్త వృషభలగ్నమందు ఉదయం. 10.26 ॥లకు ప్రతిష్ఠా మహోత్సవ శుభముహూర్తము భగవదాజ్ఞగా దైవజ్ఞులచే నిర్ణయింపబడినది.

ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ మొదలగు రాష్ట్రాల నుండి అఖిల భారత స్థాయిలో ఖానసులందరూ పాల్గొనే ఈ అపూర్వ ప్రతిష్ఠా మహోత్సవానికి విచ్చేయండి, పవిత్ర హృదయ పుష్పాల నర్పించండి. ం కై చేయు యజ్ఞానికొక సమిధా సహాయమునందించండి.

ఆస్తిక హృదయులు స్వహస్త పరహస్తములతో, ధనరూపేణ, వస్తు రూపేణ తగు సహాయములను అందించి ... తరించ ప్రార్థన.

భగవత్సేవాభిలాషి

పరాశరం పట్టాభి రామాచార్యులు

సూచన : 1. ఋత్విక్‌గా పాల్గొనువారు సలక్షణులై ఆహూరాంతహోమాదులు తెలిసినవారై యుండవలెను.

2. ఋత్విక్కులు, దర్శించగోరువారు 31-3-96 వ తేదిలోగా పాస్‌పోర్టు ఫోటోలు 2, పూర్తి చిరునామాలు పంపవలసినది.

రిన్ని వివరాలకు సంప్రదించవలసిన చిరునామాలు

అగ్నిహోత్రంరంగాచార్యులు
వాణీప్రెస్, శేషాద్రి శాస్త్రి వీధి,
గవర్నరుపేట, విజయవాడ - 520 002.

అగ్నిహోత్రం యోగానంద నరసింహాచార్యులు
24-28/6-15, ఈడ్వగంటి లక్ష్మణరావు వీధి,
దుర్గాపురం, విజయవాడ - 520 003.

దీవి రామమూర్తి
ఆంధ్ర టైపు మార్టు,
బ్రాడీపేట, 4వ లైను,
గుంటూరు.

డా॥ పి. సీతారామ భార్గవ
కోరుకొండ, తూ. గో. జిల్లా.

నల్లూరి వెంకట మోహనరంగాచార్యులు
వెంకటేశ్వర స్వామి దేవస్థానం,
H.M.T. నగర్, నాచారం, హైదరాబాద్

శ్రీ లక్ష్మీ ఆయుర్వేద ఫార్మశీ (రిజిష్టర్డ్)

వణుకూరు 521 155 పెనమలూరు మండలము, కృష్ణాజిల్లా.

ప్రధాన వైద్యులు : డాక్టర్ దీవి లక్ష్మణాచార్యులు, వైద్యవిద్వాన్

డాక్టర్. దీవి గోపాలాచార్యులు

విజన్సీలు

1. శ్రీ శీతారాఘవ ఆయుర్వేద మెడికల్ స్టోర్స్, వుయ్యూరు.
   ప్రొ. డాక్టర్ ఎన్. వి. పి. ఎల్. ఎన్. ఆచార్యులు
2. ఉమామహేశ్వర ఆయుర్వేదిక్ ఏజెన్సీస్, మచిలీపట్నము.
3. నేషనల్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్, మచిలీపట్నము.
4. శ్రీనివాస మెడికల్ స్టోర్స్, బ్రాడీపేట, గుంటూరు.
5. శ్రీనివాస మెడికల్ అండ్ ఆప్టికల్స్, జిన్నా టవర్ సెంటర్, గుంటూరు.
6. డాక్టర్ ఎన్. ఎమ్. వి. హనుమాచార్యులు, తెనాలి.
7. డాక్టర్. దీవి హనుమంతాచార్యులు, పెదపులిపర్రు.
8. శ్రీ రామమోహన ఆయుర్వేదిక్ ఏజన్సీస్, తెనాలి.
9. డాక్టర్. యమ్. సిహెచ్. రామలింగాచార్యులు, చిట్యాల
10. శ్రీ మధుసూదన ఆయుర్వేద మందుల షాపు, నూజివీడు.
11. డాక్టర్ సుదర్శనం పార్థసారధి ఆచార్యులు, ఆకివీడు.
12. శ్రీ లక్ష్మీ మెడికల్స్, కాచిగూడ, హైదరాబాద్,
13. శ్రీలక్ష్మీ మెడికల్స్, శ్రీకాకుళం
14. శ్రీ సనాతన ఆయుర్వేద వైద్యశాల, పటమట, విజయవాడ.
15. శ్రీ సప్తగిరి మెడికల్స్, లబ్బీపేట, విజయవాడ.
    డాక్టర్ దీవి శ్రీనివాసకృష్ణ, వైద్యవిద్వాన్